
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 14 వెల: 6.50





ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహాకుంభ్ కోసం సాధువులు వస్తున్న దృశ్యం

# కొత్త యేడాది అంకితం

>> యోజన పథకాన్ని 69,515 కోట్లకు పెంచామని వివరించారు. ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ.800 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంటబీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ సమగ్రంగా వివరించారు. కొత్తేడాది ప్రారంభం అయిన తొలిరోజే బీజేపీ అయిన కేంద్రకేబినెట్‌లో రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనకింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది రైతులు లబ్ధిపొందుతున్నారని మంత్రి ఈసందర్భంగా గుర్తుచేశారు. అలాగే 50 కిలోల బస్తా డిఏపిని రూ.1350కే రైతులకు ప్రభుత్వం అందజేయనున్నదని అన్నారు. ఈ డిఏపి ఎరువులపై అదనపు భారం కేంద్రమే భరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిఏపి ఎరువుల సబ్సిడీకి అదనంగా 3850 కోట్లు కేటాయించామన్నారు. ఇక పిఎం ఫసల్‌బీమాలో భారీ స్థాయిలో టెక్నాలజీ వినియోగానికి కూడా నిధుల కేటాయింపు జరిగిందన్నారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ వివరాలకోసం కొత్త ఫండ్‌ను ఏర్పాటుచేసింది. ఫండ్‌ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ (ఫియాట్)పేరిట రూ.824.77 కోట్లు కేటాయించింది. ఎస్‌టెక్, విండ్స్ పేరిట పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు, టెక్నాలజీ వినియోగంపైనా ఈనిధులు వెచ్చిస్తారు. ప్రస్తుతం ఎపి, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్; ఎంపి, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఈ యెస్‌టెక్ వ్యవస్థను అమయలుచేస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు కూడా ఈ టెక్నాలజీ వ్యవస్థనే అనుకరిస్తున్నాయి. యెస్‌టెక్, క్రాప్ కటింగ్‌ప్రయోగాలు సంబంధిత అంశాలను ఇపుడు క్రమేపీ తొలగిపోతాయి. యెస్‌టెక్ క్లెయిమ్ అంచనా, సెటిల్‌మెంట్‌లు 2023-24కు కూడా జరిగినట్లు కేంద్రం ప్రకటించింది. మధ్యప్రదేశ్ అయితే నూరుశాతం టెక్నాలజీ ఆధారిత దిగుబడులను రాబట్టింది.

# ఇక పిఎం కిసాన్ నిధి
# ఒక్కోరైతుకు రూ.10వేలు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌యోజనకు కొత్తసంవత్సరంలో మోడీ మరికొన్ని జవసత్వాలు చేకూరుస్తున్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధికింద అన్నదాతలకు ఇప్పటివరకూ ఆరువేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. రూ.2వేల చొప్పునమూడు విడతల్లో అందుతున్న ఈసాయం ఇకపై పదివేల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోనే జమచేయనున్నట్లు ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా 'ఎక్స్'ఖాతాలో వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నిధిని పెంచామన్నారు. దీనివల్ల దేశంలో పదికోట్లమందికిపైగా సన్న, చిన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. కొత్తసంవత్సరం ప్రారంభంలోప్రధాని స్వయంగా ఈ నిర్ణయాన్నిప్రకటించడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. రైతులకు పంటసాయం కింద విశిష్ట ప్రయోజనం అందిస్తున్న ఈపథకం కింద ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18 వాయిదాలు చెల్లించింది. కొత్త సంవత్సరం ఫిబ్రవరిలో 19వ వాయిదా జమచేయాలని కూడా కేంద్రం కసరత్తులు ముమ్మరం చేసింది. అయితే ఈమొత్తం జమచేసేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లోప్రకటించాల్సిన అవసరం ఉంది. ఈదిశగా బడ్జెట్‌లోకూడా ఈ పిఎం కిసాన్‌కు నిధులు కేటాయించేవిధంగా మోడీ సర్కారు ప్రయత్నాలుచేస్తున్నట్లు సమాచారం.

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

>> ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా పనితీరు మార్చుకుని ముందుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. జగన్ నవరత్నాల అంటూ ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, రూ.3వేల ఫించన్ అమలు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదని కానీ తాము 1వ తేదీనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తూనే జగన్ విధ్వంసాన్ని సరిచేస్తూ, ఆర్థిక కష్టాలు అధిగమిస్తున్నామన్నారు. కీలక పదవులు కూడా జగన్ ఒకే సామాజికవర్గానికి ఇచ్చారని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి ఉన్న కేంద్రమంత్రి ఒబిసి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బిసి, సిఎస్, డిజిపి, టిటిడి ఇఒ ఇలా అన్ని కీలక పదవుల్లో బిసిలున్నారని వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు వచ్చినా బిసిలకే అగ్రతాంబూలం ఉంటోందని స్పష్టం చేశారు.

# ఆరు నెలల్లో ఏంచేసానంటే..

>> శ్రేగా పిఠాపురం సమగ్రాభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అలాగే పిఠాపురం నియోజకవర్గ ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. అందుకు అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాల కోసం రూ. 39.75 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండేలా, శ్రీపాద శ్రీవల్లభ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 2 కోట్ల రూపాయలతో టిటిడి కళ్యాణ మండపం మంజూరు చేసినట్లు తెలిపారు. గొల్లప్రోలులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్, మోటార్ల మరమ్మత్తుల కోసం రూ. 72 లక్షల విలువైన పనులు చేపట్టామని.. విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడలలో ఆసక్తి పెంచేందుకు నియోజకవర్గంలోని 32 పాఠశాలలకు క్రీడా సామాగ్రి కిట్లను సిఎస్ఆర్ నిధులతో అందించామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోసం సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక జనరల్ డ్యూటీ అటెండర్‌ను నియమించినట్లు వెల్లడించారు. అలాగే నూతన ఎక్స్‌రే యూనిట్ ఏర్పాటుచేశామని.. పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ఇక ఎన్నో ఏళ్లుగా పెద్ద సమస్యగా మారిన గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా చర్యలు మొదలు పెట్టామని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. గొల్లప్రోలు ప్రాథమికోన్నత పాఠశాల కోసం రూ. 4 లక్షల సిఎస్ఆర్ నిధులతో పైప్ లైన్ ద్వారా నూతన ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గొల్లప్రోలు ఎంపిపి పాఠశాలలో 1.75 లక్షల సిఎస్ఆర్ నిధులతో పెండింగ్ పనులు పూర్తిచేశామని.. చెబ్రోలు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 2 లక్షల దిలీళి నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా గత ఆరున్నర నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశానన్న డిప్యూటీ సిఎం.. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

# మావోయిస్టు కీలక నేత తారక్క లొంగుబాటు

**గడ్చిరోలి(మహారాష్ట్ర), జనవరి 1:** మావోయిస్టు పార్టీకేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ భార్య విమలచంద్ర సిదాం అలియాస్ తారక్క మహారాష్ట్ర సిఎం ఎదుట బుధవారం లొంగిపోయింది. ప్రస్తుతం ఆమె మావోయిస్టుపార్టీ స్పెషల్‌జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. పెదపల్లి జిల్లాకేంద్రానికి చెందిన మల్లోజుల కోటేశ్వరరావు,మల్లోజుల వేణుగోపాల్ అన్నదమ్ములు కాగా కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీ మావోయిస్టుపార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు వదిలాడు. ప్రస్తుతం వేణుగోపాల్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. తారక్క అలియాస్ విమల 1983లో పీపుల్స్‌వార్‌లోచేరారు. ప్రస్తుతం ఆమెపై నాలుగు రాష్ట్రాల్లో 170కి పైగా కేసులు నమోదయినట్లు పోలీసులు చెపుతున్నారు. రూ.కోటి వరకూ ఆమెపై రివార్డు కూడా ఉంది.

గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో తారక్క మరో 11 మంది మావోలతోకలిసి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట లొంగిపోయారు. రూ.1.03 కోట్ల రివార్డును సిఎం వారికి పంపిణీచేసారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సి60 కమాండోలు అధికారులను కూడా సత్కరించారు. మావోయిస్టుల లొంగుబాటునేపథ్యంలో త్వరలోనే మహారాష్ట్ర నక్సల్స్‌నుంచి విముక్తిపొందుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు.

గడ్చిరోలిజిల్లాలో మావోయిస్టుకార్యకలాపాలను పోలీసులు దాదాపుగా నిర్మూలించారన్నారు. ఉత్తర గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాలను పోలీసులు మొత్తం కట్టడిచేసారని గడ్చిరోలి ప్రస్తుతం మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగాఉందన్నారు. త్వరలోనే దక్షిణ గడ్చిరోలి నక్సల్స్‌నుంచి విముక్తి పొందుతుందన్నారు. రాజ్యాంగ సంస్థలద్వారానే తమకు న్యాయం జరుగుతుందని మావోయిస్టులు ఇపుడు విశ్వసిస్తున్నారని సీఎం ఫడ్నవిస్ అన్నారు.



బుధవారం వెంకటేశ్వరస్వామివారి చిత్రపటాన్ని సిఎం చంద్రబాబుకు వేదపండితులు అందిస్తున్న దృశ్యం

## నూతన సంవత్సరం సందర్భంగా సిఎం చంద్రబాబుకు
# టిటిడి వేదపండితులు ఆశీస్సులు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం సందర్భంగా టిటిడి అర్చకుల ఆశీర్వాదం పొందారు సీఎం చంద్రబాబు. సిఎం చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసగృహానికి వెళ్లి టిటిడి వేదపండితులు వేదఆశీర్వచనం అందజేశారు.ఆయురారోగ్యాలతో సిఎం చంద్రబాబు కలకాలం ప్రజా సేవలో ముందుకు సాగాలని వేదపండితులు ఆయనకు ఆశీస్సులు అందించారు. రాష్ట్రం చంద్రబాబు పాలనలో సుభిక్షంగా ఉండాలని వారు ఆయనకు తమ ఆశీస్సుల సందర్భంలో ఆకాంక్షను వ్యక్తం చేసారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేసారు.తిరుమల పవిత్రను కాపాడే రీతిలో ప్రభుత్వం టిటిడికి ప్రభుత్వానికి సహకరిస్తుందని చంద్రబాబు తెలిపారు.స్వామి దర్శనానికి,సేవకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల కోసం మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ శ్యామలారావు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబుకు టిటిడి క్యాలెండర్, డైరీ, శ్రీవారి చిత్రపటాన్ని టిటిడి ఇఒ అందజేశారు.

# నేటినుంచే 'ఫార్ములా' విచారణ
## తొలుత బిఎల్ఎన్ రెడ్డి, రేపు అర్వింద్ కుమార్ హాజరు, 7న ఇడి ఎదుటకు కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) గురువారం నుంచి విచారణ ప్రారంభించనుంది. మొదటి రోజు విచారణకు హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డి హాజరుకానుండగా మూడవ తేదీ నాడు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హాజరు కానున్నారు. ఈ నెల ఏడవ తేదీన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ హాజరవాల్సి వుంది. ఫార్ములా ఈ కార్ రేసులో 55 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు ప్రైవేటు సంస్థకు బదిలీ అవడం, ఇందులో 45 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో వెళ్లడంతో దీనిపై ఎసిబి మొదట కేసు నమోదు చేయగా అనంతరం రంగంలో దిగిన ఈడీ అధికారులు ఇందులో మనీలాండరింగ్, ఫెమా సెక్షన్ల కింద నేరుగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే ఇడి దర్యాప్తు గురువారం నుంచి ప్రారంభం అవ నుండడంతో ఈ అంశం కొత్త మలుపులు తిరిగే వీలుంది. మొదట దీనిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇందులో నిందితులుగా కెటిఆర్, అర్వి ంద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి చేర్చింది. వీరిపై అవి నీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ఇక ఈ కేసులో ఈ కేసులో నాటి మంత్రి కెటిఆర్‌పై ఎసిబి తీవ్రమైన అభియోగాలు మోపింది. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా 55 కోట్ల రూపాయలను చెల్లించడం. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఎసిబి అభియోగాలు మోపింది. దీనివల్ల హెచ్ఎండిఎకు మరో ఎనిమిది కోట్ల రూపాయలు నష్టంవాటిల్లిందని ఎసిబి వెల్లడించింది. ఈ కేసులో హెచ్ఎండిఎ నాటి బా స్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఈఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిలు రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలా న్ని నమోదు చేయడంతో పాటు దీనిపై అప్పట్లో జరిగిన లావాదేవీల రికార్డులను జప్తు చేశారు. ఓవైపు ఎసిబివిచారణ సాగుతుండగానే గత నెల 28వ తేదీన ఇడి రంగంలో దిగి కెటిఆర్. అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరడం సంచలనం రేపింది. దీనిపై విచారణకు దిగిన ఈడీ అధికారులు ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించిన కేసులో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్‌లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 45 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ బదిలీ అడ్డగోలుగా జరిగిందని తేల్చారు. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఈడీ ని ర్ధారించి దీనిపై కెటిఆర్, అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చింది. ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన విదేశీ కరెన్సీ చెల్లింపులు కచ్చితంగా పిఎంఎల్ఎ ఫెమా ఉల్లంఘన కిందకు వస్తుందని ఇడి భావిస్తోంది.

### THE GOVERNMENT OF BODOLAND
Results of 01/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 902921
2nd Prize Rs.7000/- 05593
3rd Prize Rs.3500/-
11493 37262 42560 46308 55828
57853 69235 76566 85809 97112
4th Prize Rs.200/-
0689 1451 4591 5114 6546
6782 7256 7278 7455 8021
5th Prize Rs.100/-
0057 0440 3241 5212 6806
6922 7317 7530 8406 8676
6th Prize Rs.50/-
0044 1291 3130 4975 6434 8378
0065 1443 3215 5156 6721 8498
0395 1549 3396 5292 6793 8716
0419 1834 3410 5322 6930 8916
0439 1889 3464 5443 6942 8936
0569 2107 3551 5686 7189 8956
0605 2166 3863 5711 7672 8991
0613 2199 3870 5734 7698 9131
0616 2483 4009 5839 7783 9184
0784 2508 4077 5984 7813 9278
0786 2550 4294 6014 7842 9441
0820 2567 4316 6054 7935 9557
0952 2596 4354 6146 8134 9634
1085 2790 4400 6170 8277 9777
1095 2866 4430 6174 8322 9940
1111 2925 4557 6212 8353
1266 2994 4571 6296 8363

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 454665
2nd Prize Rs.7000/- 11011
3rd Prize Rs.3500/-
20976 30701 33517 37293 43950
44116 49946 57404 81256 96741
4th Prize Rs.200/-
0466 2637 2897 3810 4203
4447 5188 5684 7942 9638
5th Prize Rs.100/-
0024 0419 0744 0900 1391
2407 4898 7770 8918 9229
6th Prize Rs.50/-
0179 1810 3180 5575 7163 8945
0269 1842 3189 5806 7175 8965
0414 1865 3394 5834 7253 8979
0503 1875 3398 6024 7365 9014
0521 2073 3512 6072 7394 9228
0545 2256 3918 6316 7407 9504
0884 2280 4057 6335 7425 9536
0968 2386 4072 6503 7705 9557
0974 2470 4298 6504 7796 9564
1268 2528 4800 6716 7806 9607
1350 2556 4810 6746 7952 9625
1360 2590 5015 6753 8022 9643
1601 2669 5107 6893 8053 9647
1695 2747 5314 6927 8054 9848
1707 2843 5345 6940 8388 9960
1741 2928 5518 7084 8750
1751 2988 5525 7090 8794

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 847224
2nd Prize Rs.7000/- 10192
3rd Prize Rs.3500/-
11068 11204 22326 24001 39365
47903 59421 72049 80443 86741
4th Prize Rs.200/-
0287 0678 2679 3693 5161
5703 7047 8563 8753 9025
5th Prize Rs.100/-
0227 0677 1964 2574 3665
6187 6767 7990 8413 9391
6th Prize Rs.50/-
0075 1654 3111 4511 6459 8263
0100 1720 3177 4541 6514 8485
0375 1823 3196 4850 6795 8516
0475 1874 3225 4932 6824 8681
0505 1894 3226 4995 6846 8833
0788 1916 3258 5015 7003 8857
0872 2051 3452 5035 7090 8879
0889 2098 3469 5093 7181 9046
0951 2206 3550 5129 7314 9068
0954 2303 3659 5350 7475 9095
0987 2309 3806 5381 7524 9105
1027 2353 3839 5401 7633 9336
1086 2417 3860 5708 7673 9727
1463 2423 3894 5719 7863 9744
1493 2585 3958 5876 7920 9924
1555 2974 4338 6026 7933
1575 2978 4386 6183 8257

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 433660
2nd Prize Rs.7000/- 15379
3rd Prize Rs.3500/-
31225 45483 46059 52682 54886
59265 76041 88654 97580 98438
4th Prize Rs.200/-
3784 5024 5214 5639 5928
6691 7431 7903 9264 9488
5th Prize Rs.100/-
0131 0205 1057 1571 4456
5941 6044 7595 8779 8886
6th Prize Rs.50/-
0055 2487 4052 5529 7193 8850
0160 2491 4053 5560 7247 8967
0495 2561 4130 5819 7425 9101
0611 2641 4194 5947 7606 9157
0663 2765 4436 5948 7743 9159
1111 2838 4455 6075 7806 9216
1161 2878 4643 6169 7892 9226
1267 2945 4677 6216 7900 9451
1302 2961 4720 6526 7981 9625
1311 3034 4741 6603 7995 9649
1747 3053 4799 6725 8109 9794
2124 3068 5124 6766 8114 9865
2129 3088 5281 6778 8266 9879
2244 3125 5318 6790 8614 9892
2295 3186 5397 6794 8721 9994
2406 3413 5455 6917 8818
2460 3719 5466 6994 8836

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 572487
2nd Prize Rs.7000/- 87334
3rd Prize Rs.3500/-
19153 19233 36972 53511 58679
60101 82744 87071 93040 97094
4th Prize Rs.200/-
0598 3371 4451 5190 5736
6377 6483 8092 8287 8551
5th Prize Rs.100/-
0791 1419 3198 4867 5362
6723 7936 8177 9263 9806
6th Prize Rs.50/-
0181 1874 3697 6254 7978 9105
0343 1917 3731 6525 8006 9150
0368 2005 3865 6607 8007 9220
0405 2113 4242 6627 8107 9374
0559 2176 4601 6705 8128 9450
0584 2284 4606 6830 8164 9521
0617 2369 4618 6895 8282 9571
0743 2445 4745 6919 8302 9578
0757 2526 4749 6964 8324 9592
0899 2617 4808 7073 8389 9614
1113 2661 5037 7180 8454 9761
1164 2683 5414 7490 8456 9798
1210 2737 5511 7505 8702 9874
1238 2791 5538 7734 8745 9962
1258 2916 5881 7735 8808 9970
1432 3455 5910 7752 9008
1807 3472 6104 7967 9058

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 828922
2nd Prize Rs.7000/- 60163
3rd Prize Rs.3500/-
00695 01262 02936 29564 31586
57615 63642 66350 74414 95437
4th Prize Rs.200/-
0598 2107 3684 3824 3877
4775 5226 5595 7127 7998
5th Prize Rs.100/-
1678 1831 2223 2242 3767
3860 4053 5944 8541 9054
6th Prize Rs.50/-
0039 1317 2920 5301 7399 8836
0089 1334 2944 5311 7557 8837
0198 1411 2960 5362 7613 8867
0333 1433 3038 5554 7722 9002
0378 1484 3275 5669 7724 9106
0415 1807 3285 5684 7848 9136
0463 1834 3294 5860 8029 9164
0508 1890 3675 6006 8098 9340
0658 2250 4153 6209 8166 9401
0772 2284 4315 6586 8168 9524
0867 2288 4385 6588 8188 9568
0895 2334 4401 6672 8220 9603
0975 2347 4691 7062 8348 9807
1075 2594 4714 7084 8387 9919
1101 2638 4773 7274 8535 9975
1238 2793 4959 7312 8585
1316 2851 4983 7394 8800

### THE GOVERNMENT OF BODOLAND
Results of 01/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 967383
2nd Prize Rs.7000/- 18357
3rd Prize Rs.3500/-
02487 25823 30917 50398 50787
61689 67729 75250 83187 98248
4th Prize Rs.200/-
0103 0728 0879 1060 1367
1683 2114 5186 6651 9677
5th Prize Rs.100/-
0174 0336 1700 2807 5037
6820 7405 7906 8156 9590
6th Prize Rs.50/-
0064 2353 3950 5875 6632 8866
0083 2554 4231 5952 6636 8914
0197 2696 4364 5997 6728 9044
0232 2698 4390 6018 7037 9052
0450 2732 4581 6024 7229 9082
0664 2854 4631 6055 7496 9097
0786 2959 4740 6083 7557 9106
0788 3080 5009 6170 7651 9317
0817 3240 5053 6354 7669 9384
0883 3332 5509 6384 7768 9481
1300 3362 5548 6388 7892 9674
1531 3427 5566 6430 8176 9703
1609 3437 5600 6505 8288 9720
1811 3554 5646 6533 8510 9741
1924 3566 5815 6546 8678 9913
2154 3583 5826 6562 8728
2182 3871 5841 6569 8736

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 124307
2nd Prize Rs.7000/- 49676
3rd Prize Rs.3500/-
01922 12911 15168 34227 39732
43781 44279 84624 87456 98858
4th Prize Rs.200/-
0689 1541 1933 3305 5002
6442 6581 6800 7985 8521
5th Prize Rs.100/-
0969 1548 2485 3589 4062
5737 7193 8871 9064 9629
6th Prize Rs.50/-
0098 1763 3300 5416 6630 8059
0139 1961 3323 5468 6646 8163
0189 1971 3386 5541 6735 8203
0195 1982 3398 5575 6773 8405
0260 2052 3494 5686 6916 8417
0406 2087 3570 5746 7126 8444
0550 2273 3637 5789 7144 8575
0620 2347 3744 5891 7245 8745
0761 2418 3751 5896 7448 8760
0879 2481 3870 5912 7502 8772
0958 2672 3953 6035 7661 8864
1002 2750 3997 6101 7682 9078
1019 2826 4022 6199 7827 9294
1047 2866 4398 6240 7829 9474
1642 2935 4614 6355 7871 9479
1710 3176 4618 6381 7952
1743 3269 5174 6557 7976

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 624682
2nd Prize Rs.7000/- 44966
3rd Prize Rs.3500/-
05892 10961 26134 39735 46023
48184 57950 66027 70503 93859
4th Prize Rs.200/-
0331 0529 1246 1550 1551
1938 2413 3133 5045 5487
5th Prize Rs.100/-
1009 1984 2701 2865 3910
5072 6182 7491 8422 8881
6th Prize Rs.50/-
0037 2122 3727 4570 6581 8735
0098 2134 3780 4764 6792 8820
0109 2350 3790 4782 6805 8846
0163 2423 3802 4814 6930 8857
0405 2447 3808 4878 7180 9037
0440 2607 3844 4896 7278 9092
0521 2800 3862 4934 7307 9190
0613 2955 3868 5183 7587 9296
0734 2977 3967 5292 7634 9335
0790 2986 4013 5416 7759 9485
1108 2998 4086 5519 7771 9548
1120 3022 4148 5590 7866 9573
1430 3334 4209 5603 7926 9657
1514 3347 4236 5921 8349 9878
1526 3362 4295 5947 8426 9921
1693 3376 4342 6322 8539
1731 3669 4398 6532 8714

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 236378
2nd Prize Rs.7000/- 62308
3rd Prize Rs.3500/-
05900 22898 35267 52984 66302
68295 71879 81973 87675 90642
4th Prize Rs.200/-
0187 0705 2316 2351 4854
6250 6930 7681 9069 9249
5th Prize Rs.100/-
1308 3621 4347 4827 5256
5504 6569 9034 9315 9614
6th Prize Rs.50/-
0053 1300 2273 4584 6850 8257
0238 1346 2514 4967 6973 8380
0364 1395 2534 5035 6978 8502
0601 1466 2730 5071 7164 8523
0607 1519 3442 5097 7250 8627
0638 1665 3471 5175 7251 8893
0745 1666 3719 5467 7288 8951
0749 2017 3778 5522 7323 8952
0768 2060 3920 5578 7685 8965
0780 2068 4087 5677 7693 9044
0941 2093 4153 5771 7708 9346
1022 2110 4239 5839 7939 9589
1063 2118 4298 5948 7983 9740
1087 2137 4418 6366 8080 9770
1097 2138 4492 6632 8193 9927
1215 2182 4537 6636 8236
1273 2195 4571 6693 8239

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 859206
2nd Prize Rs.7000/- 94110
3rd Prize Rs.3500/-
15705 26478 37573 48814 59770
61385 61722 72998 83159 83794
4th Prize Rs.200/-
0187 0343 0390 1199 4277
4583 5488 6285 6430 6558
5th Prize Rs.100/-
0049 0165 1486 2147 2654
3828 4989 5727 7642 8692
6th Prize Rs.50/-
0007 2392 4173 5714 7551 9175
0189 2447 4288 5828 7587 9304
0656 2487 4289 5897 7626 9312
0672 2515 4328 6068 7656 9331
0803 2604 4342 6118 7832 9417
0809 3237 4424 6231 7883 9459
0856 3402 4545 6266 8017 9474
1026 3409 4622 6270 8027 9484
1113 3604 4858 6305 8115 9514
1210 3647 4898 6628 8186 9540
1222 3688 5014 6651 8295 9690
1497 3747 5054 7052 8553 9745
1514 3787 5357 7071 8656 9757
1719 3795 5495 7113 8721 9780
1746 4022 5588 7166 8915 9914
2113 4044 5621 7174 9012
2314 4172 5700 7376 9023

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 836264
2nd Prize Rs.7000/- 69486
3rd Prize Rs.3500/-
14436 25520 36738 47400 58702
69854 71401 71975 82832 93551
4th Prize Rs.200/-
0234 1161 1903 3518 4241
4769 6214 8250 8880 9940
5th Prize Rs.100/-
0376 0659 1717 3556 5476
5994 6523 8057 9864 9891
6th Prize Rs.50/-
0073 2011 4585 6484 7459 8805
0198 2208 5093 6526 7463 8883
0219 2427 5242 6564 7622 8983
0224 2499 5382 6614 7669 9024
0326 2664 5669 6629 7789 9038
0353 2736 5677 6660 7854 9124
0791 2838 5746 6933 7886 9175
0846 2877 5864 6989 7934 9208
1030 3227 6197 7062 8122 9277
1289 3301 6243 7086 8148 9297
1318 3415 6365 7188 8220 9308
1418 3599 6369 7200 8301 9550
1423 3690 6427 7233 8361 9562
1676 3918 6431 7408 8385 9683
1687 4272 6460 7417 8387 9926
1795 4331 6465 7438 8605
1976 4335 6475 7445 8715

## రాజధానికి గుర్తింపు

>> ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ప్రస్తుతం రూ.30,000 కోట్లకు పైగా విలువైన పనుల కోసం టెండర్లు పిలిచే దిశగా చర్యలు తీసుకుంటోంది. రాజధాని నిర్మాణంలో అంతర్జాతీ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచుతామని చంద్రబాబు స్పష్టం చేసారు. ఇక సాధారణ అంశాలపై ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 2024 చరిత్ర తిరుగరాసిన సంవత్సరమన్నారు.

## సిఎం చంద్రబాబు భేటీ

>> రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాన్ని వారు చర్చించినట్లు చెబుతున్నారు.పోలవరం ప్రాజెక్టు అంశంకూడా ఇరువురిమధ్య ప్రస్తావనకు వచ్చిందంటున్నారు.ప్రాజెక్టునిర్మాణానికి విడుదలైన నిధులు, అంచనా అంశాలు సిఎం వివరించారు.

# సామాన్యునికే పెద్దపీట!

>>మదిలో ఉంది. ప్రతి భక్తుడు గోవిందుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషంగా వెళ్లాలనే ఆకాంక్షతో అధికారులు కసరత్తు చేపట్టారు. రానున్న కొంతకాలంలో సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ రెండుగంటల్లోపే చేయించాలని బలమైన నిర్ణయంతో ఉన్నారు. ఆలయంలోపల గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు ఉంది.

**రెండుగంటల్లోపే స్వామి దర్శనమ్!:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపయింది.రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో దాదాపు 30వేలమందివరకు సాధారణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకొంటున్నారు.ఈ నేపధ్యంలో రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేలమందిభక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, ఆరుబయటే నిరీక్షణ తప్పడం లేదు. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో ఆ దేవుని దర్శనమ్ చేయించాలనే మంచి ఆలోచనతో ఏఐ పనితీరు అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత వరకు 2-3గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడటం ఇప్పుడు అధికారుల ముందున్న పెద్ద సవాల్. ఈనెలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు పూర్తయిన తరువాత ఏఐ పనితీరుపై వేగవంతం చేసి అమలుచేసేందుకు సంసిద్ధులవుతున్నారు.

# పేర్ని జయసుధ విచారణ

>> ట్టారు. ఆ క్రమంలో దస్త్రాల్లో ఉన్న బియ్యం బస్తాల నిల్వలకు.. గోడౌన్లలో ఉన్న సరకుకు భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. దాదాపు వేలాది బియ్యం బస్తాల తేడా ఉండడంతో... పేర్ని నాని సతీమణికి నోటీసులు జారీ చేశారు. వే బ్రిడ్జ్‌లో సమస్యలు ఉన్నాయని.. అందువల్ల ఈ తేడా అంటూ పేర్ని నాని పౌర సరఫరాల శాఖ అధికారులకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మళ్లీ అంతలోనే రేషన్ బియ్యం ఎంత మాయం అయిందో అంతకు నగదు చెల్లించేందుకు పేర్ని నాని సతీమణి జయసుధ సుముఖత వ్యక్తం చేశారు. దీంతో రూ.1.70 కోట్ల నగదు డీడీని ప్రభుత్వానికి చెల్లించారు. ఇంకోవైపు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ రంగంలోకి దిగి... తనిఖీలు చేపట్టారు. దాంతో మరిన్ని బస్తాలు మాయమైనట్లు గుర్తించి... ఆ నగదు కూడా చెల్లించాలంటూ పేర్ని జయసుధకు నోటీసులు జారీ చేశారు.

ఇంతలో ఈ వ్యవహారంలో పేర్ని జయసుధ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దాంతో ఆమె జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందీ కోర్టు. అయితే పోలీస్ విచారణకు సహకరించాలంటూ కోర్టు ఆమెకు సూచించింది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణకు తన న్యాయవాదులతో కలిసి పేర్ని జయసుధ పోలీస్ విచారణకు హాజరయ్యారు. బియ్యం మాయం కేసులో పలువురిని పోలీసులు విచారించారు.ప్రస్తుతానికి జమసుధ విచారణ పూర్తయిందని,ఆమెను మరో పర్యాయం విచారణకు పిలిపించే అవకాశ ఉందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 02-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
తదియ రా.1.09
శ్రవణం రా.11.10
వర్జ్యం : రా.3.02-4.34
దు.ఉ.10.28-11.22, 2) మ.2.54-3.38
శుభసమయం : ఉ.8.30-9.15,
సా.2.50-3.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అందరిలోనూ గుర్తింపు లభిస్తుంది.

**వృషభం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. భూములు కొనుగోలు.

**మిథునం:** కార్యాలయంలో చికాకులు కొంతవరకు తొలగిపోతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** ప్రయాణ సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి.

**కన్య :** వృత్తి, వ్యాపార కార్యాలయాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకున్నా సర్దుబాటు చేసుకొంటాయి.

**తుల :** కట్టుదిట్టమైన ప్రణాళికలు ఉన్నప్పటికీ సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** అవసరాలకు తగినంత ధనమును కలిగి ఉంటారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది.

**ధనుస్సు:** కలిసి ఉంటే కలదు సుఖం అని భావిస్తారు. అందరిని కలుపుకుంటారు.

**మకరం:** సొదరీ సోదరీమణులకు మీ ఇంటిలో ఆతిథ్యమిచ్చి గౌరవిస్తారు. వస్తుసేకరణ.

**కుంభం:** స్త్రీ సంబంధమైన తగాదాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాహన యోగం.

**మీనం :** పిల్లల విషయంలో మీరు ఆశించిన శుభఫలితాలు కనబడతాయి.సన్నిహితుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 14 వెల: 6.50

అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా

సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సప్

4లో



## రైతు సంక్షేమానికే కొత్త యేడాది అంకితం

### ఫసల్ బీమా యోజనకు కేటాయింపులు పెంపు

### విండ్స్, ఎస్‌టెక్ వ్యవస్థల్లో ఈశాన్యానికి ప్రాధాన్యం

### కేంద్ర కేబినెట్ నిర్ణయాలు


**న్యూఢిల్లీ, జనవరి 1:** కొత్తఏడాది ప్రారంభంనుంచే రైతుల సంక్షేమం కోసంఎన్డీయే సర్కారు కొత్త నిర్ణయాలు ప్రకటించింది. ఓపక్క ఢిల్లీ-పంజాబ్ సరిహద్దుల్లో రైతు జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధిక దీక్ష చేస్తున్న సమయంలో కేంద్ర కేబినెట్ నిర్ణయాలు రైతాంగానికి ఊరటనిచ్చేవిగానే ఉన్నాయని నాయకులు పేర్కొంటున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. దేశవ్యాప్తంగా రైతులకోసం చేపట్టిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానించింది. ప్రధాని ఫసల్‌బీమా >>2

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

### గత 6 నెలల్లో 4 లక్షల కోట్ల పెట్టుబడులురాక

### పోలవరంతో పాటు మరిన్ని భారీ ప్రాజెక్టులు

### 6 హామీల అమలులో సక్సెస్‌ఫుల్: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఫిల్మ్‌హబ్‌గా మారుతుందని,ఇందుకు అడుగులు ముందుకు పడుతున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు వివిధ అంశాలపై మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన అవకాశాల వల్లే సినిమాలకు ఇప్పుడు హైదరాబాద్ హబ్‌గా మారిందని ఇప్పుడు సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని అన్నారు. అమరావతి నిర్మాణం పూర్తైతే సినిమాలన్నీ ఇక ఎపిలోనేనని అన్నారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వెల్లడించారు. అమరావతి నగరం భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే నగరమని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తే వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజలకు జవాబుదారీలా ఉండేలా కంట్రోల్ చేస్తున్నానని సిఎం వెల్లడించారు.

సామాజిక మాధ్యమాల్లో ఎవ్వరూ తప్పుడు పోస్టులు పెట్టకుండా చాలావరకూ నియంత్రించగలిగామని చెప్పారు. ఇంకా సమీక్షించుకుని ప్రజలకు ఏది మేలో అదే చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో శ్రేణుల అభిప్రాయాలు, తన అభిప్రాయాలకు తేడా ఉంటోందని అన్నారు. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదని తేల్చిచెప్పారు. సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి: అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సిఎం వెల్లడించారు. జగన్ ఉండి ఉంటే పారిశ్రామిక వేత్తలు మళ్లీ రాష్ట్రం వైపు చూసేవారా అని ప్రశ్నించారు. జగన్ అసలు నైజం గ్రహించి ఆ పార్టీ నేతలు వైఎస్సార్సీపీని వీడుతున్నారని అన్నారు. నేతల చేరికల విషయంలో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయన్న ఆయన నేతలు చేరికలపై కూటమి పార్టీలు మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ త్వరలోనే కోటి సభ్యత్వాలను నమోదు చేసుకుంటుందని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆలోచనలు, అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుకనుగుణంగా పరిపాలనా విధానాలను మార్చుకుంటున్నామని తెలిపారు. అధికారులు కూడా >>2

## అంతర్జాతీయ స్థాయిలో రాజధానికి గుర్తింపు

**విజయవాడ,జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఈ ఏడాది జనవరిని ప్రామాణికంగా తీసుకుని రాజధాని అభివృద్ధి చర్యలు చేపట్టిందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాజధాని నిర్మాణం విషయంలో ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళికా వ్యయానికి అనుగుణంగా నిర్మాణాలు సాగుతాయన్నారు. ఒక రికార్డు సమయంలో చరిత్రలో చిరస్థాయిగా నిలిచే రాజధాని నిర్మాణం ఉంటుందని ఆయన మీడియాతో స్పష్టం చేసారు. కొత్త ఏడాది ఆరంభం రోజున రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసే దిశలో చర్యలు చేపట్టామన్నారు.అమరావతిని కేవలం రాష్ట్ర రాజధానిగా కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు వివరించారు.

నూతన సంవత్సర రిజల్యూషన్‌గా భావిస్తూ ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధుల సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. సిఆర్‌డిఎ ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. హ్యాపీ నెస్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే సిఆర్‌డిఎ రూ.818 కోట్ల అంచనా వ్యయంతో గత ఏడాది డిసెంబరు నెలలో టెండర్లు పిలిచింది. సీఆర్డీఏ చేపట్టనున్న ఈ గృహనిర్మాణ ప్రాజెక్టులో జీ+18 విధానంలో 12 టవర్లు నిర్మిస్తారు.

> **హ్యాపీనెస్ట్ నిర్మాణం కోసం రూ. 818 కోట్లు**
>
> **అమరావతికి రూ. 60 వేల కోట్లు వ్యయం**
>
> **చరిత్ర తిరగరాసిన సంవత్సరం 2024: సిఎం చంద్రబాబు**

మొత్తం 1,200 ఫ్లాట్లు ఉంటాయి. మొత్తం నిర్మాణ ప్రాంతం 20,89,260 స్క్వేర్ ఫీట్. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని నేలపాడు 2018లో ప్రారంభించాలని ప్రకటించగా, చాలా మంది ఆ ఫ్లాట్ల కోసం బుకింగ్ కూడా చేసుకున్నారు. ఇంకా పలు ఫ్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నట్టు తాజాగా ప్రకటించింది. రీసెంట్‌గా ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు.. ప్రధాని మోదీతో చర్చించిన మేజర్ టాపిక్స్‌లో అమరావతి కూడా ఒకటి. తాజాగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు మొత్తం రూ.1,206 కోట్లు వ్యయంతో ప్రధాన మోలిక సదుపాయాల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు.

జోన్ 5బీ పరిధిలో రూ. 603 కోట్లతో రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, సీవరేజీ వ్యవస్థ, డక్ట్స్, ప్లాంటేషన్ పనులు చేపడతారు. వరదనీటి నిర్వహణ కోసం రూ. 1,585.96 కోట్లు కేటాయించగా వీటికి రెండు మూడు రోజుల్లో టెండర్లను పిలవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ట్రంక్ ఇంఫ్రాస్ట్రక్చర్ పనులకు ఈ టెండర్లను ఇప్పటికే సిఆర్‌డిఎ తాజాగా ఆహ్వానించింది. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండర్ల సమర్పణకు గడువుగా విధించింది. అలాగే జనవరి చివరి వరకు మరిన్ని టెండర్లు పిలిచే అవకాశం ఉంది. 2027 డిసెంబర్ నాటికి >>2

## నేడు కేబినెట్ భేటీ

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి 2వ తేదీన సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. అమరావతిలోని సచివాలయంలో మంత్రివర్గం భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు విషయాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ప్రాధామ్యాలైన పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంతోపాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఎపిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు ఎపి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఎపి రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోంమంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఈ మంత్రివర్గఉప సంఘం.. ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తున్న రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నారు.

## గత ఆరు నెలల్లో ఏంచేసానంటే..

### జాబితా విడుదల చేసిన డి.సిఎం పవన్

### ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నాం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆరున్నర నెలలు గడిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఆరున్నర నెలల కాలంలో తాను ఏం చేశాననే వివరాలను ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా ఈ ఆరున్నర నెలల్లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నూతన సంవత్సరం సందర్భంగా పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పంచుకున్నారు. భవిష్యత్తులోనూ మీ ప్రేమ, అభిమానాలను ఇలాగే అందించాలని కోరారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024 పేరుతో పవన్ కల్యాణ్ ఈ నివేదిక విడుదల చేశారు.

నూతన సంవత్సరం సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గ అభివృద్ధికి ఏమేం చేశాననే వివరాలను పవన్ కల్యాణ్ వెల్లడించారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024



పేరుతో.. ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పవన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మె >>2



బుధవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌లో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

## గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### కొత్త సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టే అంశాలపై చర్చించిన సిఎం


**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు మర్యాదపూర్వంకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, గవర్నర్ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త ఏడాది ప్రభుత్వ లక్ష్యాలపై సిఎం చంద్రబాబు, గవర్నర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. విజయవాడ కనక దుర్గమ్మ దర్శనం అనంతరం చంద్రబాబు రాజ్ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు గవర్నర్ కార్యాలయంలో సాదర స్వాగతం లభించింది.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను చంద్రబాబు ఘనంగా సత్కరించారు.వీరిద్దరి నడుమ ఈ ఏడాది ప్రభుత్వం చేపట్టనున్న పలు అంశాలు చర్చకు వచ్చాయంటున్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్,పీ-4పథకాలు,వివిధ పాలసీలు, అమరావతిలో ఆరంభం అవుతున్న భవన నిర్మాణ పనులు, ఇతర అంశాలపై వారి నడుమ ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు. >>2

## కొండపై సామాన్యునికే పెద్దపీట!

### కొత్త సంవత్సరం తొలి రోజున తేలికగా దర్శనం లభించేలా ఏర్పాట్లు

### ఇక రెండు గంటల్లోనే స్వామి దర్శనం జరిగేలా చర్యలు తీసుకొంటామన్న ఇఒ

**తిరుమల, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంలోనే (జనవరి1) తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలు సామాన్యభక్తులకే అధిక సమయం కేటాయించడం విశేషం. ఎక్కడా ఎలాంటి హడావిడి లేకుండా....ప్రముఖులు వచ్చినా సాధారణ రోజుల్లాగే విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించడం నూతన ఆంగ్ల సంవత్సరం టిటిడి అధికారులు సామాన్యభక్తుడికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి ఏడాది డిసెంబరు 31 అర్ధరాత్రి దాటిన తరువాత జనవరి 1వతేదీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాజ్యాంగపరిధిలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి ప్రముఖులు తిరుమలకు క్యూకడతారు. వీరికి దర్శన ఏర్పాట్లు,వసతి సౌకర్యం కల్పించడం తలకు మించిన భారంగా మారేది. అలాంటిది ఈ ఏడాది నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంరోజే సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యత కల్పించడం జరిగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బుధవారం ఉదయం తిరుమలలో భక్తుల దర్శనాలను స్వయంగా పర్యవేక్షించారు. ఎక్కడా ఇబ్బందులు కలగ కుండా చూశారు. ఇప్పటికే తిరుమలకు చేరుకున్న భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించకుండా ఉండేందుకు రెండు గంటల్లోనే శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. ఇందుకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ఉపయోగాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 80వేలమందికి మాత్రమే మహాలఘులో దేవుని దర్శనం చేయించగలుగుతున్నారు. ఈ సంఖ్యను నూతన సంవత్సరంలో రోజుకు లక్షమంది వరకు శ్రీవారి దర్శనం చేయించాలనే లక్ష్యంతో టిటిడి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భారీగా భక్తులు కొండకు చేరుకున్నా వెలుపల క్యూలైన్లలోనేగాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని బాగా కుదించేపనిలో ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పట్టుసాధించారు. ఇప్పటికే తిరుమలలో ఏఐ పనితీరుపై పలు సంస్థలు ప్రయోగాత్మక వివరణ ఇచ్చారు. వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌కంపార్టుమెంట్లను, క్యూలైన్లను పలు దఫాలుగా అదనపు ఇఒ చౌదరి స్వయంగా తనిఖీ చేశారు.



60 వేల మంది భక్తులుదాటితే క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపించడం, సర్వదర్శనానికి రద్దీరోజుల్లో 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. వీటన్నిటినీ అధిగమించేందుకు ఏఐ పనితీరు ఉపయోగించుకోవాలనేది ఆలోచనతో ఉన్నారు. ఏడుకొండలస్వామి క్షణకాల దర్శనమ్ సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన పాలకమండలి ఛైర్మన్‌తో బాటు టిటిడి ఇఒ,అదనపు ఇఒల >>2

## మావోయిస్టు నేత తారక్క లొంగుబాటు

2లో



పేర్ని నాని సతీమణి జయసుధను పోలీసులు విచారిస్తున్న దృశ్యం

## పేర్ని నాని భార్య జయసుధ విచారణ

### రేషన్ బియ్యం మాయం కేసు

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధను పోలీసులు విచారించారు. ఈ విచారణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం బందరు తాలుకా పోలీస్ స్టేషన్‌కు పేర్ని జయసుధ వచ్చారు. తన న్యాయవాదులతో కలిసి విచారణకు వచ్చిన పేర్ని జయసుధను రాబర్ట్‌సన్ పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు విచారించారు. రేషన్ బియ్యం మాయం అంశంపై పేర్ని జయసుధ నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. రేషన్ బియ్యం మాయం కేసులో ఏ1గా పేర్ని జయసుధ ఉన్న సంగతి అందరికి తెలిసిందే. బందరు మండలం పొట్లపాలెంలో పేర్ని నాని తనభార్య పేరిట గోడౌన్లనిర్మించారు. అందులో రేషన్ బియ్యం బఫర్ నిల్వలను ఉంచారు. అయితే ఇటీవల వార్షిక తనిఖీల్లో భాగంగా సదరు గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారి కోటిరెడ్డి సోదాలు చేప >>2

2-1Pg7.qxd:2-1Pg7.qxd 1/1/02 7:10 AM Page 1




# అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా



**బీజింగ్, జనవరి 1:** చైనా విద్యుత్ అవసరాలను అధిగమించడం, విద్యుత్ కొనుగోళ్లను తగ్గించుకుని ఆర్థిక వృద్ధికి దోహదపడేవిదంగా చైనా భారీ సోలార్ వాల్‌నునిర్మిస్తోంది. ఇన్నర్ మంగోలియాలోని కబుకీ ఎడారిలో ఈ సోలార్ వాల్‌నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి.

గతంలో నిర్మానుష్య ఎడారి ప్రాంతాన్ని సీ ఆఫ్ డెత్‌గా వర్ణించే చైనా ఇటీవలి కాలంలో ఈప్రాంతంలో ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెళ్ల కారణంగా ఫోటోవాల్టాయిక్ సముద్రంగా ఈప్రాంతం మారిపోయిందని ప్రకటించింది. ఈ సోలార్ వాల్ 400 కిలోమీటర్ల పొడవు. ఐదు కిలోమీటర్ల వెడల్పుతో నిర్మాణంచేపట్టనున్నారు. ఇక్కడినుంచి సుమారు 100 గిగావాట్లవిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనితో బీజింగ్ విద్యుత్ అవసరాలను తీర్చనున్నారు. ఇప్పటి వరకూ సుమారు 5.4 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేయగల సోలార్ ప్యానెల్స్‌ను అమర్చినట్లు చైనా ప్రకటించింది. కాగాక బుకి ఎడారిలో వేడి వాతావరణం చదునైన భూమి పారిశ్రామిక ప్రాంతాలు దగ్గరగా ఉండటం వంటి అంశాలు సోలార్‌ప్రాజెక్టుకు దానిని అనువుగాచేస్తాయన్నారు. నాసాకు చెందిన ల్యాండ్ శాట్ 8,9 ఉపగ్రహాలు ఇక్కడిపరిస్థితిని చిత్రీకరించాయి. వీటిలో 2017-2024 మధ్య డిసెంబరులో వాటిని పోల్చి చూస్తే స్పష్టమైన మార్పు కనిపించిందని చెపుతున్నారు. పరుగెడుతున్న గుర్రం ఆకారంలో జున్మా సోలార్ పవర్‌స్టేషన్‌ను ఇక్కడ నిర్మించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్యానల్స్ ఇమేజ్‌గా రికార్డు సాధించింది. ఏటా 200 కోట్ల కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని, నాలుగు లక్షలమంది ప్రజల అవసరాలను తీరుస్తుందని అన్నారు. ప్రస్తుతం చైనాలో సోలార్ విద్యుత్‌సంస్థలు మొత్తంగా 3,86,875 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతోఉన్నాయి. ఇదిప్రపంచం మొత్తం సామర్థ్యంలో సగానికి సమానం. ఆ తర్వాత స్థానంలో అమెరికా 79,364 మెగావాట్లను ఉత్పత్తి చేస్తుంది.



# జనంపైకి దూసుకొచ్చిన కారు

## జనసమూహాంపై డ్రైవర్ కాల్పులు

## పది మంది మృతి, 30మందికిపైగా గాయాలు

**న్యూ అర్లీన్స్(యుఎస్ఎ),జనవరి 1:** కొత్తసంవత్సరం వేళ అమెరికాలో తీవ్ర విషాద సంఘటన చోటుచేసుకుంది. జనంపైకి ఒక వాహనం దూసుకెళ్లిన ఘటనలో పదిమంది మృతి చెందారు. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. వేగంగా ఒక వాహనం దూసుకొచ్చింది. అనంతరం డ్రైవర్ బయటకు వచ్చి జనాలపై కాల్పులుజరిపినట్లు స్థానికులు చెపుతున్నారు. లూసియానాలోని న్యూ అర్లీన్స్‌లో ఈ ప్రమాదంజరిగింది. ఆప్రాంతంలో ఉన్న కెనాల్ అండ్ బోర్బన్‌స్ట్రీట్‌కూడలిలో కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. దీనితో అక్కడ భారీ సంఖ్యలో జనం గుమికూడారు.అదే సమయంలో వేగంగా ఒక వాహనం అక్కడున్న వారిపైకి దూసుకొచ్చింది. అందులో నుంచి బయటకు వచ్చిన డ్రైవర్ సమూహాంపై కాల్పులు జరిపాడు. అప్పటికే పలువురు మృతిచెందగా సుమారు 30 మందికిపైగా గాయపడ్డారు. స్పందించిన పోలీసులు డ్రైవర్‌పై కాల్పులు జరిపారు. ఇదే తరహాలో జర్మనీలోక్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న ప్రజలపైకి ఇదే తరహాలో కారు దూసుకెళ్లింది. జర్మనీలోని మాగ్డెన్‌బర్గ్2లో ఈసంఘటన జరిగింది. ఐదుగురు చనిపోయారు. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. సౌదీ అరేబియాకు చెందిన ఒక వ్యక్తి ఈ ఘాతుకానికి తెగబడినట్లు అప్పట్లో జర్మనీ పోలీసులు నిర్ధారించి పట్టుకున్నారు.



# బీహార్‌మంత్రిని ఢీకొట్టిన టెంపో

## మంత్రిసహా ముగ్గురికి గాయాలు

**పాట్నా,జనవరి 1:** బీహార్ ఎక్సైజ్‌శాఖ మంత్రి రత్నేశ్‌సదా రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయనను టెంపో ఢీకొట్టింది. అధికారుల వివరాలప్రకారం రత్నేశ్‌సదా కొత్తసంవత్సర వేడుకలకోసం తన గ్రామానికి వెళ్లారు. తెల్లవారుజామున మంత్రి ఆయన సోదరుడు భద్రతా సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్‌కువెళ్లారు. ఆ సమయంలో వారిని ఓ టెంపో ఢీకొట్టింది. దీనితో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే వారిని సదర్ ఆసుపత్రికి తరలించగా వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. చికిత్స అనంతరం మంత్రి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు ముందు ఆ టెంపో మరో ఇద్దరిని ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు. అయితే నిందితుడు మాత్రం పరారీలో ఉన్నాడని గాలింపుజరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# డ్రగ్స్ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది పాకిస్థానీయులకు 20 యేళ్ల జైలు శిక్ష!



**ముంబయి, జనవరి 1:** డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్తాన్ పౌరులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7 కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్టంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు. 2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్‌ను తరలిస్తున్న బోటును భారత కోస్ట్‌గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణం పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పౌచ్‌లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా హెరాయిన్ అని తేలింది. ఎనిమిది మంది పాకిస్తాన్ జాతీయులతో పాటు మూడు శాటిలైట్ ఫోన్‌లు, జిపిఎస్ నావిగేషన్ చార్ట్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు.

అనంతరం నిందితులను దక్షిణ ముంబయి పోలీసులకు అప్పగించారు. అయితే ఈ కేసులో నిందితులకు గరిష్టంగా శిక్ష విధించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుమేశ్ పుంజ్వానీ కోర్టును అభ్యర్థించారు. ఇరు పక్షల వాదనలు విన్న జడ్జి ఈ కేసులో దోషులకు శిక్షలు ఖరారు చేశారు.

# ఓటింగ్ సమయంలో ప్రజలు మమ్మల్ని విస్మరిస్తున్నారు

## మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే ఆవేదన



**ముంబయి, జనవరి 1:** మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్య పరిష్కారానికి తమ పార్టీ ఎంఎన్ఎస్‌ను ఆశ్రయించేందుకు మొగ్గు చేసిన ప్రజలు ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలనుకున్నప్పుడు ప్రజలు మా పార్టీ గురించి ఆలోచిస్తారు. కానీ, ఎన్నికల రోజు మాత్రం పట్టించుకోవడంలేదు. అయితే ఎన్నికల ఫలితాలను పట్టించుకోకుండా ముందుకు సాగాలి అని రాజ్‌ఠాక్రే పోస్టు చేశారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ శ్రేణులకు నూతన సంవత్సరం సందర్భంగా తెలిపారు. కాగా మహారాష్ట్రలో 200 అసెంబ్లీ స్థానాలుండగా 230 సీట్లను గెలుచుకుని మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే 125 స్థానాల్లో ఎంఎన్ఎస్ పోటీ చేసింది. కానీ ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. ముంబయిలోని మాహిం స్థానం నుంచి బరిలోకి దిగిన రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే సైతం ఓటమి చవి చూశారు.

# సంస్కరణల సంవత్సరంగా 2025

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత రక్షణ దళాల్లో సమీకృత థియేటర్ కమాండ్ల ఏర్పాటు దిశగా ఈ యేడాది మరిన్ని అడుగులు పడే అవకాశం ఉంది. తాజాగా నూతన సంవత్సరం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. 2025 నుంచి సంస్కరణల సంవత్సరంగా ప్రకటించారు. కీలక ప్రాజెక్టులు, సంస్కరణలు, ఇతర అంశాల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. సమష్టిగా వివిధ రకాల ఆపరేషన్లు నిర్వహించగల సామర్థ్యమున్న టెక్ ఫోర్స్‌గా మార్చే దిశగా పని చేయనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను గుర్తించారు. సైబర్, స్పేస్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, హైపర్ సోనిక్ రోబోటిక్స్ రంగాలపై సంస్కరణలు దృష్టిసారించాలని ఈ భేటీలో రక్షణశాఖ నిర్ణయించింది. ఆపరేషన్ల అవసరాలకు తగినట్లు దళాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకొన్నారు. అవసరాలకు తగినట్లు వెంటనే సమకూర్చుకోవడం, అభివృద్ధి చేయడానికి వీలుగా కీలకమైన ఆయుధ కొనుగోళ్ల ప్రొసీజర్స్ సరళీకరించాలని నిర్ణయించారు. సాయుధ దళాల ఆధునీకరణ ప్రయాణంలో సంస్కరణల సంవత్సరం కీలకమైన ముందడుగని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ సన్నద్ధతలో ఈ చర్యలు ఊహించని ముందడుగుకు పునాదిగా మారతాయి అని ఆయన వ్యాఖ్యానించారు.



# పలు రైలు వేళల్లో మార్పులు

## ఒకటి నుంచే అమలులోకి

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.

దాదాపు 94 రైళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్‌లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్‌లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.

**రైళ్లు నెంబర్లు మార్పు**

దక్షిణ మధ్య రైల్వేలో సుమారు 88 రైళ్ల నెంబర్లను సైతం మార్పులు చేశారు. మరికొన్ని రైళ్లకు ఆగే స్టేషన్ల పెంచారు. వీటిని ప్రయోగాత్మకంగా కొన్ని స్టేషన్లను సెలక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు 14 ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు, 21 ప్యాసింజర్ రైళ్ల వేగాన్ని పెంచుతున్నట్లు ప్రకటనలో తెలిపారు. విజయవాడ మీదుగా కొన్ని కొత్త రైళ్లను సైతం ప్రవేశపెట్టారు.

**ఎంఎంటీఎస్ రైళ్ల సమయాల్లోనూ మార్పులు**

జనవరి 1వ తేదీ నుంచి ఎంఎంటీఎస్ రైళ్ల ప్రయాణ వేళల్లోనూ దక్షిణ మధ్య రైల్వే మార్పులు చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం, కొత్తగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్), ఐఆర్ సిటిసి వెబ్ సైట్‌లో మారిన ప్రయాణ వేళలు చూసుకోవచ్చని తెలిపింది.

# పదోనెలలో కూడా పెరిగిన జిఎస్టీ వసూళ్లు

## డిసెంబరులో రూ.1.77 లక్షలకోట్ల రాబడి



**న్యూఢిల్లీ, జనవరి 1:** జీఎస్టీ వసూళ్లు వరుసగా పదోనెలలో కూడా 1.7లక్షల కోట్లను దాటేసాయి. డిసెంబరు నెలలో జీఎస్టీ రూపేణా మొత్తం 1.77 లక్షలకోట్ల రూపాయలు వసూలయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరునెలలో వసూళ్లు 7.3శాతం వృద్ధిని నమోదుచేసాయి. గతఅంతకుముందు ఏడాది అంటే 2023 డిసెంబరునెలలో 1.65 లక్షల కోట్లు మాత్రమే వసూలుకాగా నాటి డిసెంబరు గత ఏడాది డిసెంబరుమధ్య 7.3శాతం వృద్ధి కనిపించింది. అయితే 2024 ఏప్రిల్‌లో నమోదయిన 2.1 లక్షలకోట్ల గరిష్ట వసూళ్లకంటే తక్కువగానే ఉన్నాయి. అలాగే గత ఏడాది నవంబరునెలలో కూడా 1.82 లక్షలకోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అయితే 1.70 లక్షలకోట్లు దాటిన నెల మాత్రం వరుసగా పదోనెలగా డిసెంబరును నమోదుచేసారు. సిజిఎస్టీ వసూళ్లు 32,836 కోట్లుకాగా ఎస్జీఎస్టీ వసూళ్లు, ఐజిఎస్టీ వసూళ్లు వరుసగా 40,499 కోట్లు, రూ.47,783 కోట్లుగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే సెస్‌లు సుంకాలపేరిట 11,471 కోట్లరూపాయలు వసూలయినట్లు తేలింది. దేశీయ లావాదేవీలపరంగా చూస్తే డిసెంబరునెలలో 1.32 లక్షలకోట్లుగా ఉన్నాయి. 8.4శాతం పెరిగాయి. ఇక దిగుమతులద్వారా జీఎస్టీకూడా నాలుగుశాతం వార్షికవృద్ధిని సాధించి 44268 కోట్లు వసూలుచేసారు. ఇక డిసెంబరునెలకు సంబంధించి రీఫండ్‌లు 22,490 కోట్లు చేసినట్లు తేలింది. 2023 డిసెంబరుతోపోలిస్తే 31శాతంపెరిగాయి. ఇక రీఫండ్ల సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 3.3శాతం వార్షికవృద్ధితో 1.54 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. నవంబరునెలలో జీఎస్టీ వసూళ్లు పటిష్టమైన రాబడుల వృద్ధితో పెరిగాయి. దేశీయ లావాదేవీల్లోనే 9.4శాతం వృద్ధిని నమోదుచేసి 1.40 లక్షలకోట్లు రూపాయలు వసూళ్లు జరిగాయి. ఇక దిగుమతుల సంబంధిత విభాగంలో జీఎస్టీ రాబడులు ఆరుశాతంపెరిగి 42,591 కోట్లవరకూ వసూళ్లు ఉన్నట్లు కేంద్ర పరోక్షపన్నులశాఖ ప్రకటించింది. కేంద్ర జీఎస్టీ 34,141 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ., ఐజిఎస్టీలు 43,047 కోట్లు,రూ.91,828 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సుంకాలతో కూడా రాబడులు 13,253కోట్లవరకూ ఉన్నాయి. నవంబరులో రీఫండ్స్‌కూడా 19,259 కోట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది రీఫండ్‌లతోపోలిస్తే 8.9శాతం తగ్గినట్లు తేలింది. జిఎస్టీ రాబడులు ఆర్థికవృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి.

# వేడుకల సందర్భంగా ముంబయిలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు..

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకునే విషయం తెలిసిందే. అయితే అదే సమయంలో వారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త యేడాది సంబరాల వేళ పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనాదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు తెల్లవారుఝాము వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సాప్

## కేంద్ర హోం శాఖ నివేదిక

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాలకు వాట్సప్ గ్రూపులు అడ్డాగా మారాయని కేంద్ర హోం శాఖ పేర్కొంది. ముఖ్యంగా మేసేజింగ్ యాప్ వాట్సప్ లోనే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయా రాష్ట్రాలలో జరిగిన నేరాలపై విచారించిన హోం శాఖ ఈ మేరకు ఒక నివేదికను తయారు చేయడంతో పాటు దీనిపై అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించింది. సైబర్ నేరాలు పెరగడానికి ఇంటర్నెట్ వినియోగం కూడా ఒక కారణమని తేల్చిన హోం శాఖ దీనిని అరికట్టడం లేదా తక్కువగా వాడడం జరిగేది కాదని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్‌లోని లొసుగులను ఆధారంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో రెచ్చిపోతున్నారని, ఒక కోణంలో జరిగే నేరాలపై విచారణ కొలిక్కి వచ్చేలోగా మరో కోణంలో నేరాలు సాగుతున్నాయని హోం శాఖ అంతర్గత విచారణ తేల్చింది. ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్టు ఈ తరహాలోనే పుట్టుకొచ్చాయని హోంశాఖ తన నివేదికలో తెలిపింది. ఇటీవలకాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో దేశ వ్యాప్తంగా వందలాది మందిని భయపెట్టి వందల కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్ల దోచుకున్న విషయాన్ని ఈ సంద ర్భంగా హోం శాఖ ఉదహరించింది. ఈ తరహా మోసాలకు సైబర్ నేరగాళ్ల ఎక్కువగా మెసెజింగ్ ప్లాట్‌ఫాట్ వాట్సప్‌ను వాడుతున్నారని సైబర్ నిపుణులు తేల్చినట్లు హోం శాఖ వెల్లడించింది. వాట్సప్ వేదికగా నేరగాళ్లు ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, దీని తరువాత ఈ జాబితాలో టెలిగ్రాం, ఇన్‌స్టాగ్రాం వున్నట్లు హోం శాఖ వెల్లడించింది. 2023..2024 ఏడాదిలో సైబర్ నేరాల జాబితాను హోం శాఖ తాజాగా వెల్లడించింది. 2024 మొదటి మూడు నెలల కాలంలో వాట్సప్ వేదికగా జరిగిన మోసాలకు సంబంధించి 43,797 ఫిర్యాదులు అందాయని ఆ నివేదికలోవుంది. టెలిగ్రాం మోసాలకు సంబంధించి 22,680, ఇన్‌స్టాగ్రాం వేదికగా జరిగే నేరాలకు సంబంధించి 19,800 ఫిర్యాదులు అందాయని హోంశాఖ వెల్లడించింది. కాగా ఈ నేరాలకోసం గూగుల్ సర్వీసెస్ ప్లాట్‌ఫాంలను మోస గాళ్లు ఉపయోగిసున్నట్లు హోం శాఖ తెలిపింది. కొంతమందిని లక్ష్యం చేసుకుని ప్రకటనలు ఇచ్చేందుకు గూగుల్ అడ్వర్టైజ్‌మెంట్ ప్లాట్‌ఫాంను వినియోగిస్తున్నట్లు హోంశాఖ విచారణలో తేలింది. ఈతరహామోసాలు, నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. డిజిటల్ లెండింగ్ యాప్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఆయా సామాజిక మాద్యమాలతో కలిసి పనిచేస్తున్నట్లు హోం శాఖ పేర్కొంది.




# ఎయిరిండియా విమానాల్లో వైఫై సేవలు!

**న్యూఢిల్లీ, జనవరి 1:** టాటాసన్స్ ధీనంలోని ఎయిర్ ఇండియా కీలకమైన నిర్ణయాన్ని కొత్త ఏడాది ప్రకటించింది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వైఫై ఇంటర్నెట్ కెనెక్టివిటీ సర్వీసులు అందించనున్నట్లు బుధవారం వెల్లడించింది. ఎయిర్‌బస్ ఎ 350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఎ 321 నియో విమానాల్లో వైఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు వివరించింది. దేశీయంగా విమానాల్లో ఇన్‌ఫ్లైట్, వైఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్‌చేస్తున్న తొలి సంస్థగా టాటాసన్స్ ఎయిర్ ఇండియా నిలిచింది. గత ఏడాదిజులైలో అంతర్జాతీయ రూట్లలోనడిచే విమానాల్లో వైఫై సర్వీస్ ఆఫర్‌చేసింది విస్తారా ఎయిర్‌లైన్స్. అయితే నవంబరులో ఎయిర్ ఇండియాలో విలీనం అయింది. విమానప్రయాణీకులకు మొబైల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లవంటి పరికరాల్లో వైఫైద్వారా ఇంటర్నెట్ సేవలు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికాం గత నవంబరునెలలోనే ప్రకటించింది. పదివేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానాల్లో ఈ వైఫై సేవలు అందుబాటులోకి తీసుకురావాలని వెల్లడించింది. ఈక్రమంలోనే దేశీయ రూట్లలోని విమానసర్వీసుల్లో వైఫై కనెక్టివిటీ తెస్తామని ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్‌వంటి అంతర్జాతీయ రూట్లలోనడిచే ఎయిర్‌బస్, ఎ350, సెలెక్ట్ ఎయిర్‌బస్ ఎ 321 నియో, బోయింగ్ బి 787-9విమానాల్లో ఎయిర్ ఇండియా వైఫై సేవలుంటాయని తెలిపింది. పరిచయ కాలంలోభాగంగా దేశీయ సర్వీసుల్లో వైఫై సేవలు కాంప్లిమెంటరీ సేవలుగా అందిస్తారు. ప్రయాణీకులు విమానంలో ఉంటే ఒకటికంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్‌తో కనెక్ట్ కావచ్చు. నెట్‌బ్రౌజింగ్; సోషల్‌మీడియా చాటింగ్ చేయవచ్చు. బంధు మిత్రులకు టెక్స్ట్ మెసేజ్‌లు పంపించవచ్చని ఎయిర్‌ఇండియా వెల్లడించింది.

# భారత్-పాకిస్థాన్ మధ్య ఖైదీల అప్పగింతకు సంప్రదింపులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్థాన్‌లు రెండుదేశాలు కూడా ఖైదీలుగా చిక్కిన అమాయక పౌరులను విడిపించి పరస్పరం మార్చుకునేందుకు సంప్రదింపులు ప్రారంభించాయి. భారత్ మొత్తం 381 మంది పాక్‌లో ఖైదీలుగా ఉన్నారని, వారిలో 81 మంది మత్స్యకారులున్నట్లు తెలిపింది. అదే క్రమంలో పాకిస్థాన్‌కూడా 49 మంది ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్ జైళ్లలో ఉన్నట్లు వెల్లడించింది. తమ ఖైదీలు, మత్స్యకారులను సత్వరమే విడుదలకు సహకరించాలని భారత్ పాకిస్థాన్‌ను కోరింది. 2014నుంచి మొత్తం 2639 మంది మత్స్యకారులు, 71 మంది ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది. ద్వైవార్షిక పద్ధతిలో ఇలా పరస్పరం ఖైదీలను అప్పగించుకునే ప్రక్రియకు ఒప్పందం ఉంది. ఇప్పటికే భారత్ తమజాబితాను పాక్ విదేశాంగశాఖకు అందచేసింది. అలాగేపాకిస్థాన్‌కూడా 49 మంది పౌర ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్‌లో ఉన్నారని జాబితాను భారత్‌కు అంద చేసింది. మత్స్యకారులతోపాటు వారి పడవలు, ఆచూకీ గల్లంతయినట్లు చెపుతున్న రక్షణ సిబ్బంది వివరాలను కూడా అందించాలనికోరింది. ఇప్పటికే 183 మంది భారతజాతీయులు వారి శిక్షలను పూర్తిచేసుకున్నారని, అదనంగా భారత్ మరో 18 మంది భారత జాతీయులకు కాన్సులర్ కార్యాలయంతో సంప్రదించేందుకు వారిని అనుమతించాలని విజ్ఞప్తిచేసింది. వీరంతా ఇప్పటికీ పాక్ అధీనం లోనే ఉన్నారు. పాకిస్థాన్‌కూడా తమ ఖైదీల సంక్షేమం భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరింది. భారత్ ఇప్పటికే వీరి పౌరసత్వ వివరాలను పరిశీలనచేస్తోంది. 76 మంది పాకిస్థానీలు ఖైదీలుగా ఉంటే మరికొందరు మత్స్యకారులు కూడా ఉన్నట్లు తెలిపింది. వారి జాతీయత ధృవీకరణ జరిగిన వెంటనే అప్పగింత కార్యక్రమం ప్రారంభం అవుతుంది. 2014 నుంచి 2639 మంది మత్స్యకారులు, 71 మంది పౌరులు కూడా పాకిస్థాన్‌నుంచి భారత్‌కు వచ్చేసారు. ప్రభుత్వం సంప్రదింపులు ఇతర చర్యల ద్వారానే వీరంతా రాగలిగారు. అలాగే 2023 సంవత్సరంలోనే 478 మంది మత్స్యకారులు, 13 మంది పౌర ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది.

02-01Pg5exHMNWJQEKL.qxd:02-01Pg5exHMNWJQEKL.qxd 1/1/02 7:08 AM Page 1



# రూ. 24 కోట్ల సిఎంఆర్ఎఫ్ నిధులు విడుదల

## 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం



రూ. 24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల ఫైల్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ,జనవరి1.ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ది చేకూర్చేలా సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. సీఎంవో పరిధి కార్యాలయం ప్రత్యేక ఉన్నతాధికారి తీసుకుని ఫైల్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించిన తరువాత సంతకం చేసారు.దీంతో సీఎం చంద్రబాబు సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ది కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సీఎం ఆర్ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది.

# సంక్రాంతి తరువాతే ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవులు

## - ఆశలు రేపుతున్న తుడా, మార్కెట్ కమిటీలు




**తిరుపతి,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అదిగో ఇదిగో అంటూ తెలుగుతమ్ముళ్ళను ఊరిస్తూ వచ్చిన మలివిడత నామినేటెడ్ పదవులు సంక్రాంతిపండుగ తరువాతేననే ప్రకటనతో ఆశలు నీరుగారిపోతున్నాయి. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవితోబాటు డైరెక్టర్ పదవులకు పలువురు టిడిపి సీనియర్ నేతలు తమతమ స్థాయిలో అధినేత,సిఎం చంద్రబాబును కలసి మనసులో మాట వ్యక్తం చేసేశారు. పార్టీ కష్టకాలంలో ప్రాణాలకు తృజించి కలసి పనిచేశామని, ఇప్పుడు అదికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఇవ్వకుంటే ఎలా అని తమ మాటగా అదినేతకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికే పలువురు నేతలకు పలు కీలక పదవులను కట్టబెట్టిన ముఖ్యమంత్రి మలివిడతలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవికోసం టిడిపిలోనే పలువురు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. ఈ పదవిలో ఉన్న నాయకునికి టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యత్వం దక్కుతుంది. అదేతాక తుడ పరిధి విస్తరించడంతో ఇప్పుడు ఇక్కడ ప్రాధాన్యత ఉంది. ఇక తిరుపతి మార్కెటింగ్ కమిటీ,పాకాల మార్కెటింగ్, చంద్రగిరి ,పుత్తూరు ,దామలచెరువు వంటి ప్రధాన మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్ల పదవులను పలువురు కూటమి నేతలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జిల్లాలో బిజెపి నాయకత్వం బలంగా లేకపోవడం, పట్టు కూడా నామమాత్రమే కావడంతో టిడిపి, జనసేన పార్టీల నేతల మధ్యే పోటీ నెలకొంది. 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ, బిజెపితో కలసి టిడిపి కూటమిపార్టీగా పోటీ చేశాయి. అయితే తిరుపతి నియోజకవర్గంలో తప్ప మిగిలిన చోట్ల టిడిపి ఎంఎల్ఏలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తిరుపతి ఎమ్మెల్యే పార్టీలో కేవలం త్రిమూర్తులకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి, పెత్తనం చలాయించేలా చూస్తుడంటంతో టిడిపి నేతలు కస్సుమంటున్నారు. తిరుపతి ప్రజలు కూడా ఎమ్మెల్యే తీరుపై అసహనం చెందుతున్నారు. మలివిడత నామినేటెడ్ పదవులు వస్తాయని తిరుపతికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పలువురు సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, పుష్పావతియాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పులుగోరు మురళి, కంకణాల రజినీకాంత్ నాయుడు పలువురు వేచిచూస్తున్నారు. నామినేటెడ్‌లో పలు కీలక పదవులు ఉన్నా టిడిపిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ఇక సంక్రాంతి పండుగ తరువాతేనని తేలిపోయింది. తిరుపతి,శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి, చిత్తూరు నియోజకవర్గాల నుండి కూటమి పార్టీల్లో టిడిపికే అధికసంఖ్యలో కేడర్ బలంఉంది. ప్రాధాన్యత ఉన్న నాయకులు ఉన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడిన వారికే ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తున్నారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్



పూజల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మంగళ వారం రాత్రి ఆయన నిద్ర చేసి ఉదయం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందచేసి ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలతో సంతోషంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

## - ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఇందిరాగాంధీ మైదానం వేదికగా 35వ పుస్తక మహోత్సవం ఈ నెల రెండవ తేది సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభం కానుంది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు వ్యవస్థాపకులు దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. నేటి తరానికి పఠనంపై ఆసక్తి పెంచేందుకు ఏటా నగరంలో నిర్వహించే పుస్తక ప్రియుల పాదయాత్రను జనవరి 6న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి ఆరంభించి.. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పాదయాత్ర చేరుకుంటుంది. సాహితీ ప్రముఖులు, పుస్తక ప్రియులు ఇందులో పాల్గొంటారు. . ఈ పుస్తక మహోత్సవం మూడున్నర దశాబ్దాల మైలురాయిని ఘనంగా దాటనుంది. ఏటా సంక్రాంతికి ముందు జరిగే అతిపెద్ద పండగ పుస్తక మహోత్సవమే. ఈ ఏడాది 35వ పుస్తక మహోత్సవానికి పెద్దఎత్తున సన్నాహాలు చేశారు. దీనికి నగరం మధ్యలో ఉన్న ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వేదిక కావడంతో నిర్వాహకులు, పుస్తక ప్రియుల్లోనూ నూతనోత్సాహం సంతరించుకుంది. ఇప్పటికే 234కు పైగా ప్రచురణ సంస్థలు స్టాళ్ల ఏర్పాటుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పుస్తక ప్రపంచంలో ప్రత్యేకంగా 153 స్టాల్ శ్రీశ్రీ పుస్తకాల కేటాయించారు.శ్రీశ్రీ సాహిత్యనిధి ఆధ్వర్యంలో శ్రీశ్రీ అభిమాని సింగపల్లి అశోక్‌కుమార్ ఈ స్టాల్ నిర్వహిస్తునాంనరు.ఆధునీక తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి గెలుపు తెచ్చిన శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవం సందర్భంగా శ్రీశ్రీ అనువదించిన ఆంగ్ల మహాప్రస్థానం ఈ పర్యాయం స్టాల్‌లో ప్రత్యేకం ఉంటుంది. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు. పుస్తక మహోత్సవం నిబంధన ప్రకారం ప్రతి పుస్తకంపైనా రాయితీ ఉంటుంది. ప్రదర్శనకు వచ్చే వారందరికీ ప్రవేశం ఉచితం. ఎలాంటి రుసుము ఉండదు.

# రైల్వేలో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## - సర్వమానవాళి హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు



గుంతకల్లు ఆర్‌సిఎం చర్చిలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న ప్యారిష్ ప్రతాపరెడ్డి

**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో 2025 నూతన సంవత్సరం వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. గుంతకల్లు రైల్వేలో ఆనందోత్స వాలతో ఆడంబరంగా ఘనంగా జరిగే నూతన సంవత్సరం వేడుకలు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలు పాటించాలని కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలతో నూతన సంవత్సరాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు. రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అత్యంత పురాతనమైన ఆర్‌సిఎం క్యాథలిక్ చర్చి ప్యారిష్ ప్రతాప్‌రెడ్డి,రవి సూరిపోగుల,సిఎస్ఐ,సెయింట్ ఆండ్రూస్, ఎస్‌పిజి,గోస్పెల్,క్రిస్టియన్ అసెంబ్లీ హాల్,గుడ్ షెప్పర్డ్,బిషీబా తదితర చర్చిలలో మంగళవారం రాత్రి 11గంటల నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా పాస్టర్లు సర్వమానవాళికి,యావత్ ప్రపంచ ప్రజలు ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో, శాంతిసౌభాగ్యాలతో సాటి మానవుల పట్ల దయార్ధ హృదయాలతో జాలీ,కరుణ కలిగి ఉండాలని కాంక్షించారు. కుల,మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఒకరికొకరు పరస్పరం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన, కోటికిపైగా సభ్యత్వ నమోదు లక్ష్యం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో దీనిని నిర్వహిస్తుంది. కోటికి పైగా సభ్యత్వ నమోదు లక్ష్యంతో టీడీపీ కార్యచరణ చేపట్టింది. ఈ క్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నేతలు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలోనే సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు పాతవారు రెన్యువల్ చేసుకుంటుండగా కొత్తవారిని చేర్చుకుంటున్నారు. . ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. డిసెంబర్ 31వ తేదీతో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కు వినతులు అందాయి. తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్ఠానం నిర్ణయించింది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేని విధంగా గత అయిదేళ్లలో కార్యకర్తల సంక్షేమం కోసం 138 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని నేతలు తెలిపారు. సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డులు తిరగరాస్తోంది. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. నెల్లూరు సిటీ లక్ష 46 వేల 966, పాలకొల్లు లక్ష 44 వేల 992, ఆత్మకూరు లక్ష 34 వేల 584, రాజంపేట లక్ష 2 వేల 783, కుప్పం లక్ష 28 వేల 496, ఉండి లక్ష 14 వేల 443, గురజాల లక్ష 8 వేల 839, వినుకొండ లక్ష 5 వేల 158, మంగళగిరి లక్ష 4 వేల 122 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి. యువత నుంచి భారీగా స్పందన వస్తోందని, గత మూడు రోజుల్లోనే 5 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# కొత్త సంవత్సరంలో భక్తి శ్రద్ధలతో దర్శనం

## సంప్రదాయాలకు పెద్దపీట

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త** మారుతున్న కాలం. గత ఐదేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృతికి వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుంటున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఆంగ్ల సంవత్సరాది రోజు మధ్యాహ్నం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామిలా మారింది. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్లసంవత్సరాది సంవ్సతరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ టి.బాపిరెడ్డి సూచనలతో ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు.. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ భక్తుల మనోభావాలను గుర్తించారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు లేఖ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసీబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు. విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో, రఘురామకృష్ణంరాజు నేడు ఎస్పీ దామోదర్‌కు లేఖ రాశారు. విచారణ సమయంలో తులసిబాబును గుర్తించేందుకు తాను హాజరవుతానని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో,రఘురామను రాజద్రోహం నేరం క్రింద అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టడం సంచలనం సృష్టించింది. సీఐడి కార్యాలయంలో ముసుగు వేసుకొని వచ్చిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు.రఘురామ గుండెలపై కూర్చున్నది బయటి వ్యక్తి అని,అతడిని తులసీబాబు అనే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు అతడికి నోటీసులు పంపారు. తులసిబాబుది గుడివాడని తెలుస్తోంది.అరెస్ట్ చేసే నాటికి రఘురామ గెండకు స్టెంట్ వేసి ఉన్నారు.దాంతో తన గుండెలపై ఓ వ్యక్తి కూర్చోవడంతో బాధతో విలవిల్లాడిపోయానని రఘురామ పలు సందర్భాలలో చెప్పారు. తులసిబాబు...ఈ కేసులో నిందితునిగా ఉన్న రిటైర్డ్ సిఐడీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సన్నిహితుడిగా భావిస్తున్నారు. ఇటీవల పోలీసులు విజయ్‌పాల్‌ను అరెస్ట్ చేసి విచారించారు. విచారణ సమయంలో విజయపాల్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే తులసిబాబుకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన

## - దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 1, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా మా పాలన సాగుతుందని ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన దుర్గమ్మను దరి ్శంచుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్య నారాయణ, ఇఓ కె రామచంద్ర మోహన్ లు అందించారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు. ముఖ్యమంత్రితో పాటు హోమ్‌మంత్రి అనిత దుర్గమ్మను దర్శించుకున్నారు.

**- అలరించిన నృత్యనీరా జనం :** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు రాయన శ్రీనివాస్ నేతృత్వంలో 30 మంది శిష్యబృందం కుంభహారతి అలరింపు, మూషిక వాహన, వినాయకకౌతం, సంధ్యాసమయం, చేరి వినవే, ముద్దుగారే యశోద, జై జగజ్జనని, దశావ తార ములు, కుంతిమాధవ తిలనా, వేణు గానారవంబు, కన్నయ్య జన్మించే, సూరతి తిల్లాన, గణపతి స్తోత్రంలను నివ్య, లక్ష్మిచైత్ర, అపర్ణ, జయశ్రీవర్ష, తనుశ్రీ, తిలోత్తమ, హర్షప్రియ, రేణుక, జస్విత, హేమశ్రీ, విజయలక్ష్మి, హేమ హారిక, నాగ దుర్గా, పీయూష, జొస్న, అక్షయ, గీతశ్రీ, మనస్విని, రితిక, చతుర్య, హాస్విక, హాసత్యశ్రీ, మధూరి మా, ప్రసన్న, కీర్తన, దుహిత, తేజ్ అనూస్, రిశీత, శ్రావణి, మీనాక్షిలు అద్భుత ప్రదర్శనలిచ్చారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న వివిపిలు:** దుర్గమ్మవారిని బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభదినాన ఏపి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ టిసిడి శేఖర్, జస్టిస్ బి కృష్ణమోహన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, దర్శించుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణ దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# చేనేతల కల.. నెరవేరిన వేళ

## పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధుల మంజూరు

**కోవూరు, (నెల్లూరు) జనవరి 1 ప్రభాతవార్త :** ఎంపీ వేమిరెడ్డి గారి కృషితో చేనేతలకు లబ్ధి నూతన సంవత్సరం రోజు పాటూరు చేనేతలకు తీపి కబురు అందింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి గారి కృషితో కోవూరు నియోజకవర్గం పాటూరు గుమళ్లదిబ్బలో చేనేత క్లస్లర్ ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి రూ. 76.32 లక్షల నిధులను మం జూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో స్థానికంగా ఉన్న 175 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూర నుంది. తొలి విడతగా దాదాపు 28 లక్షలు మంజూ రు చేసింది.కోవూరు నియోజకవర్గంలో ఉన్న పా టూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రావ్ (శీదిదీశ)లో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వే మిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఇటీవల నవంబర్ 26న ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించారు. పాటూరులో క్లస్టర్ ఏర్పాటు చేయా ల్సిన ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (విబీదీశ) కింద ఐదు కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను (శీదిదీశ) చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పిం చారని, అందులో పాటూరు కూడా ఒకటని తెలియ జేశారు.పాటూరులో గ్రామంలో అనేక కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (శీదిదీశ) అంచనా వ్యయం రూ.76.32 లక్షలని నాడు ఎంపీ వేమి రెడ్డి.. కేంద్రమంత్రికి వివరించారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సిడిపి) ప్రతిపా దనలు అంగీకరించి నిధుల మంజూరుకు సహక రించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి.. పాటూరు గుమళ్లదిబ్బ మినీ క్లస్టర్ ఏర్పాటును నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇ చ్చారు. దాంతో పాటూరు గుమళ్లదిబ్బ గ్రామాలకు చెందిన చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. ఎన్నో ఏళ్లుగా దీని కోసం ప్రయత్ని సు _న్నామని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో పా టూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధులు మం జూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయ నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.క్లస్టర్ ఏర్పా టుతో స్థానికంగా ఉండే చేనేతలకు ఎంతో మేలు జరుగుతుంది. క్లస్టర్ పరిధిలో ఉన్న



చేనేతలకు మగ్గం సామాగ్రి అందించడంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అలాగే మగ్గం వర్క్‌లో అధునాతన విధానాలు సమకూరుస్తారు. మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న డిజైన్లపై తగిన శిక్షణ అం దించి వారికి నేర్పిస్తారు. ఎవరైనా చేనేత వ్యక్తిగతం గా సొంత స్థలం ఉండి రూమ్ ఏర్పాటు చేయాలని భావిస్తే అందుకు తగ్గనిధులు సమకూరుస్తారు. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి విలువ ఉండేలా కృషి చేస్తారు. చేనేతలను అన్నివిధాలా ఆదుకునేం దుకు,వారికిఅండగా తగిన ప్రోత్సా హం అందిస్తారు.

# సమష్టి కృషితో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

## - సీమ రైల్వే డిఆర్ఎంగా బాధ్యతలు స్వీకరించిన సిఎస్ గుప్తా




**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** రైల్వేలోని వివిధ విభాగాలతో పాటు,వివిధ వర్గాల సలహాలు,సూచనలను పరిగణనలోకి తీసుకుని సమీక్షించి సమన్వయంతో కలిసి సమిష్టి కృషితో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని డిఆర్ఎం సిఎస్ చంద్రశేఖర్ గుప్తా అన్నారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు 35వ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌గుప్తా బుధవారం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్(ఐఆర్‌యస్ఇఇ) క్యాడర్‌కు చెందిన గుప్తాను రైల్వే బోర్డు గుంతకల్లు డిఆర్ఎంగా నియమించింది. గోరఖ్‌పూర్‌లోని మదన్మోహన్ మాలవియ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ లో బిఇ(హాన్స్)ను ఆగస్టు 1988-జూన్ 1992 పూర్తి చేసి 1994లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ క్యాడర్‌లో శిక్షణ అనంతరం విజయవాడ డివిజన్‌లో 1997జూలై నుండి 2000జూన్ వరకు ట్రాక్షన్ రోలింగ్ స్టాక్ సహాయ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 2000సెప్టెంబరు వరకు టిఆర్‌డి ఎఇఇగా పనిచేస్తూ,సీనియర్ స్కేల్ హోదాలో టిఆర్‌డి,లోకో నిర్వహణ డిఇఇగా 2004డిసెంబరు వరకు పనిచేశారు. అనంతరం డిసెంబరు 2000నుండి మే 2003వరకు హుబ్లీ వర్క్‌షాప్ డిఇఇగా,ఏప్రిల్ 2003నుంచి మార్చి 2004వరకు నైరుతి రైల్వే జోన్‌లో డిప్యూటీ సిఇఇగాను,2004ఏప్రిల్ నుంచి మార్చి 2007వరకు మైసూరు డివిజన్‌లో సీనియర్ డిఇఇగా,బెంగళూరు డివిజన్‌లో సీనియర్ డిఇఇగా ఏప్రిల్ 2007నుంచి అక్టోబరు 2010వరకు బెంగళూరు,మైసూరు,హుబ్లీ డివిజన్లలో విద్యుదీకరణ ప్రాజెక్టు డిప్యూటీ సిఇఇగా,బెంగళూరు డిప్యూటీ సిఇఇగా అక్టోబరు 2010-ఏప్రిల్ 2013వరకు నైరుతి రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్(జనరల్)గా ఏప్రిల్ 2013నుంచి 2015మార్చి వరకు సీనియర్ డిఇఇ జనరల్ సర్వీసెస్ క్యాడర్‌లో ఏప్రిల్ 2015నుంచి నవంబరు 2017వరకు పనిచేశారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వలంటీర్ల నిరసన

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వాలంటీర్లు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరుతూ నిరసన చేపట్టనున్నట్లు స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.ఈశ ంవరయ్య ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో బాగంగా జనవరి 2వ తేదీన గ్రామ,


వార్డు సచివాలయం అడ్మిన్‌లకు వాలంటీర్లు వినతిపత్రాలనను అందచేయనున్నారు. 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో మోకాళ్ళ మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ 4వ తేదీన బ్యాక్ టు వ్యాక్ పేరుతో వాలంటీర్లు వెనకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈశ్వరయ్య తెలిపారు.

## సిఎస్ విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు వివిధ శాఖాధిపతులు సచివాలయం, ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానంగా డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, కాంతిలాల్ దండే, జయలక్ష్మి, సునీత, శశిభూషణ్ కుమార్, కార్యదర్శులు కలక్టర్లు జెసిలు, వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగులు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ ఎపి ఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## ముగ్గురు ఐఎఎస్‌ల పదవీ విరమణ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాక కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు పదవీ విరమణ చేశారు. గత ఏడాది వీరు తమ బాధ్యతలనుంచి విరామం తీసుకున్నారు.వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్ పదవీ విరమణ చేశారు బీసీ సంక్షేమ శాఖతో పాటు ప్రస్తుత భాస్కర చూస్తున్న పోస్టులను పూర్తి అదనపు బాధ్యతగా ఎ.సూర్యకుమారికి అప్పగించారు. రాజశేఖర్ స్థానంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పోస్టులో ఎవరినీ నియమించలేదు. ఆయనకే కొనసాగింపు ఇస్తారని అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతి లభించింది. పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ కేంద్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా ఉన్న సాల్మన్ ఆరోఖ్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా పదోన్నతి లభించింది. ముఖ్యమంత్రికి అదనపు కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రా, సెర్ప్ సీఈఓ జి.వీరపాండ్యన్ వైఎస్సార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీదర్‌లకు కార్యదర్శులుగా పదోన్నతి లభించింది. ఈ అధికారులంతా పదోన్నతి తర్వాత కూడా ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న పోస్టుల్లోనే కొనసాగనున్నారు.



## సిఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను పలువురు ఐఎఎస్,ఐపీఎస్ అధికారులు తెలిపారు.ఆయన నేతృత్వంలో సముచిత ప్రజాసేవలను, ఆదర్శవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో అంకిత భావంతో పనిచేస్తామన్నారు.పభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు,సమాచార పౌకసం బంధాల శాఖ సంచాలకులు హిమన్స్ శుక్లా, ఆయన సతీమణి ఐఏఎస్ అధికారిణి కృతికా శుక్లా,ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబును కలుసుకుని,శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్య సేవల్లో లోపాలను తొలగించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్యులు, వైద్య సిబ్బందిని ఉద్దేశించి బుధవారం నాడు బహిరంగ లేఖ రాసి వైద్య సేవల్లో ఎదురవుతున్న లోపాల్ని తక్షణమే తొలగించాల్సిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. తన రెండు పేజీల బహిరంగ లేఖలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రజల మనసుల్లో నెలకొన్న ఆలోచనలు, ఆందోళలను వివరించి వాటిని పరిష్కారం చేయాలని సూచించారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వైద్య సేవల నాణ్యతను పెంచి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్2047 విజన్ డాక్యుమెంట్ మేరకు ఆరోగ్య, సంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు వైద్యులు, ఇతర సిబ్బంది పునరంకితం కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న అభిప్రాయలు, ఆందోళనలను వివరిస్తూ....రోగుల పట్ల వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సహా ఇతర వైద్య సిబ్బంది వైఖరి, సకాలంలో రోగుల్ని పరిశీలించడం, నిర్దేశిత పనివేళల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండడం, స్పెషలిస్టు మరియు సీనియర్ వైద్యులు నిర్దేశించిన విధంగా ఓపీ, ఐపీ సేవల్ని అందించడం, రోగ నిర్ధారణ పరికరాల పనితీరు, ప్రైవేట్ పరీక్షా కేంద్రాలకు రోగుల్ని పంపడం, పరిశుభ్రత వంటి విషయాల్లో లోపాలున్నాయని మంత్రి వివరించారు. అయినా.. .ప్రభుత్వాసుపత్రుల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఓపీ, ఐపీ రిజిస్ట్రేషన్లు వాటి పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.మంత్రిగా బాధ్యతల్ని స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రుల్లో సమస్యల్ని పలు మార్లు సమీక్షించి వాటి పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలిచ్చామని మంత్రి తెలిపారు.

గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వ్యవస్థీకృతం చేసిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ, క్రమానుగత సమీక్షలతో ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత మెరుగుపడటం పట్ల మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి...ఖర్చుతో కూడిన వైద్యం, రోగ నిర్ధారణ కోసం అనవసరమైన పరీక్షలు చేయించడం, రోగులతో వైద్యులు అతి తక్కువ సమయాన్ని గడపడం, నర్సింగ్ మరియు ఇతర సాంకేతిక సిబ్బందికి తక్కువ వేతనాల చెల్లింపు వంటి అంశాలు ప్రైవేట్ వైద్య రంగంలో నెలకొన్న వ్యాపార దృక్పథానికి అద్దం పడుతున్నాయని, ఈ అంశాలకు సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సదవగాహన, ఆర్ద్రత, నిబద్ధతలతో వ్యవహరిస్తూ, వైద్యో నారాయణో హరి అన్న సూక్తికి అనుగుణంగా నడుచుకుంటూ సేవల నాణ్యతను పెంపొందించాల్సిన ఆవశ్యకతను ఆయన తన లేఖలో ఉద్ఘాటించారు.

## ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జివో, ఉపాధ్యాయ సంఘాల నేతలు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జీజీవో నూతన నాయకత్వంలో ఏపీ ఎన్‌జీజీవో నేతలు బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు అందజేశారు. నూతన సంవత్సరంలో విజన్ ఉన్న సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అన్నివిధాలుగా సహకరించేందుకు ముందుంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని కోరారు. 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్లు,.ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు..ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలన్నారు., ఆంధ్రప్రదేశ్ గురుకులాస్ (సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్స్) ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగస్తులందరినీ పాత పెన్షన్ విధానమునకు తీసుకురావాలని,

ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ సిబ్బందిని తిరిగి విధులలోకి చేర్చుకోవాలని, జీపీఎస్ గెజిట్ నిలుపుదల వంటి అంశాలపై నాయకులు ముఖ్యమంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఏపీజెఏసి చైర్మన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఏస్ఎస్ ప్రసాద్, విబిబిపి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తి. విద్యా సాగర్.యుటీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు సీహెచ్ మంజుల, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఏపీ పీటీడీ (ఎన్ఎంయు) అధ్యక్షులు రమణారెడ్డి, ఏపీఎన్జీజీవో సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సీహెచ్



ముఖ్యమంత్రికి సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎన్‌జీజివో, ఉపాధ్యాయ సంఘాలనేతలు

పురుషోత్తం నాయుడు, రాష్ట్ర సహాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీవీ రమణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు,

పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చౌడగిరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, కడప జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు, పశ్చిమ కృష్ణ కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, ఆర్ఎస్.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరులో తెగ తాగేసారు..

**హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 31 వరకు రూ.3,615 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 31 వరకు అమ్మకాలు రోజురోజుకూ పెరిగాయి.ఈ కొద్ది సమయంలోనే రూ. 1,700 కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న అయితే ఏకంగా సగటున రోజువారీ సేల్స్ కంటే రెండింతల ఎక్కువ సేల్స్ జరిగాయి. 23వ తేదీ నుంచి 31 వరకు భారీగా అమ్మకాలు జరిగాయి. సాధారణ రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతుండగా, వారంతంలో రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకూ చేరుకున్నాయి. ఇక డిసెంబర్ నెల చివరి వారంలో మాత్రం మద్యం అమ్మకాలు రెట్టింపు అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్ ఉన్నాయి. 51 కంపెనీల ద్వారా 1,000 రకాల మద్యం ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. ఆయా ప్రాంతాలకు 19 డిపోల నుంచి బేవరెజ్ సంస్థ మద్యం సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 40 లక్షల నుంచి 45 లక్షల కేసుల బీర్లు, 30 లక్షల నుంచి 35 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయి. అయితే కొత్త సంవత్సరం చివరి రోజున భారీగా అమ్మకాలు జరగాయి. నూతన సంవత్సరం వేళ 2024 డిసెంబర్ 30వ తేదీన రూ.402 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా, 31న రూ.282కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30, 31వ తేదీ రెండు రోజుల్లో రూ.1000 కోట్ల మద్యం అమ్మకాలే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టగా రూ.684కోట్ల రూపాయలు అమ్మకాలు జరిగాయి. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 2022 డిసెంబర్‌లో రూ.3,100 కోట్లు, 2023లో 4,292 కోట్లు, 2024 డిసెంబర్ 31వ తేదీ వరకు రూ.3,615 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. వీటిలో 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగినట్లు ఆధికారులు తెలిపారు. డిసెంబర్ 23న రూ.193 కోట్లు, డిసెంబర్ 24న రూ.197 కోట్లు, డిసెంబర్ 24న రూ197 కోట్లు, డిసెంబర్ 26న రూ.192 కోట్లు, డిసెంబర్ 27న రూ.187 కోట్లు, డిసెంబరు 28న రూ.51కోట్లు, డిసెం బర్ 28న రూ.191 కోట్లు, డిసెంబర్



30న రూ.402 కోట్లు, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మ కాలు జరిగాయి. మద్యం అమ్మకాలపై ప్రొబిషన్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇతర రాష్ట్రాల మద్యం అమ్మకాలు జరగకుండా, కల్తీ మద్యం అమ్మకాలు చేపట్టకుండా విట్రో యాప్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంచారు. దీని ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్ ఏ రాష్ట్రానికి చెందినది, ఎక్కడ తయారు చేశారు ? వంటి వివరాలు తెలుస్తా యని అధికారులు తెలిపారు. దీంతో పాటు 42 ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, టిజిపిఏ, టిజి, నాబ్, నార్కొటిక్స్, టాస్క్‌ఫోర్స్ ఆధ్వ ర్యంలో 70 బృందాల ద్వారా తనిఖీలు చేపట్టారు.

## 152 కేసులు, 223 మంది అరెస్టు: రూ.82.78లక్షల లంచం సొమ్ము జప్తు

### లంచాలు అడిగేవారి గురించి ధైర్యంగా 1064కు ఫిర్యాదు చేయండి: ఎసిబి డిజి విజయ్ కుమార్ వెల్లడి

ఎసిబి 2024 రౌండప్



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అవినీతి నిరో ధకశాఖ చాలా కాలం తరువాత వార్షిక నివేదికను విడు దల చేసింది. 2024 యేడాదికి సంబంధించి ఎసిబి నమోదు చేసిన కేసులు, అరెస్టు చేసిన వ్యక్తులు, జప్తు చేసిన లంచం తాలూకు సొమ్ము తదితర వివరాలను ఆ విభాగం డిజి విజయ్‌కుమార్ మీడియాకు వెల్లడిం చారు. 2024లో మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా 152 ఎసిబి కేసులు నమోదవగా ఇందులో 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్‌లు కాగా 11 ఆదాయానికి మించి ఆస్తులు కలి గిన కేసులు, మరో 12 ఇతర కేసులున్నాయని ఆయన తెలి పారు. 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసుల్లో 200 మంది నిందితులు అరెస్టయ్యారని, వీరిలో 159 మంది ప్రభు త్వ ఉద్యోగులని, మిగతా వారు ఇతరులని ఆయన వెల్ల డించారు. 2024 ఏడాదిలో 11 అక్రమాస్తుల కేసుల రెగ్యులర్ విచారణ జరిగిందని, 29 చోట్ల ప్రభుత్వ విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేబట్టామని దీనిపై సర్కా రుకు నివేదిక ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో 105 కేసులకు సంబంధించి విచా రణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని, ఈ కేసుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. 2024లో 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని, శిక్షల శాతం 64 శాతంగా వుందని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో 26 పాత కేసుల విచారణ పూర్తి చేశామని, ఇందులో 2018కు సంబంధిం చి ఒక కేసు, 2019కు సంబంధించి మూడు కేసులు, 2020, 2021లకు సంబంధించి ఐదు కేసులు 2022కు సంబంధించి 12 కేసులున్నాయని ఎసిబి డిజి తెలిపా రు. ఇక 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసులకు సంబంధించి 82 లక్షల 78 వేల రూపాయల లంచం సొమ్మును జప్తు చేశామని, ఇదే సమంయలో బాధితులకు చెందిన 64 లక్షల 80 వేల రూపాయలను వారికి అందజేశామని ఆయన తెలిపారు.

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులు, అక్రమాస్తుల కేసుల్లో 97 కోట్ల 42 లఠక్షల 67 వేల రూపాయల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. డిసెంబర్ నెల మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవ ం నిర్వహించి ప్రభుత్వ విభాగాల్లో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేశామని, ప్రజలతో పాటు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహించామని ఆయ న పేర్కొన్నారు.

కాగా సర్కారీ విభాగాల్లో ఎవరు లంచం అడిగినా అది తీవ్రమైన నేర మని ఆయన తెలిపారు. దీనిపై బాధితులు 1064 టోల్ ఫ్రీనంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో నీరు లీక్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లేకవుతోంది. ప్రధానంగా 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుండి ఈ లీకేజీ జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో అధి కారులు అప్రమత్తమయ్యారు. అక్కడ సిసి కెమెరాల ద్వారా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నీరు లీకవుతున్న ప్రాంతాన్ని హైదరాబాద్ విద్యుత్ సౌధ నుండి జర్నల్ హైడెల్ అధికారులు పరిశీలించారు. తక్షణమే ఈ సంఘటనపై నివేదిక ఇవ్వాలని శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇంజనీర్లను అదేశించారు. కాగా గత ఏడాది సెప్టెంబరు 18వ తేదీన మొదటి సారిగా సన్నటి నీటి చుక్కలు లీకేజీ కావడం ప్రారంభమైనా, నెల రోజుల నుండి నిరంతరాయంగా అధికారులు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకాకుండా ఇదే సమయంలో విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంపు మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యాంలోకి నీటి మళ్లింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## భక్తుల నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన కొండ



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతి నిధి:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి(2025) స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత సామాన్య భక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అన్నప్రసాదభవనంలో మరో కియోస్కయంత్రం



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు భారీగానే విరాళాలిస్తున్నారు. సామాన్య భక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్కయంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్) ఏర్పాటవుతున్నాయి .బుధవారం ఉదయం భవనంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేసిన కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటుచేసి దాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సిన భక్తుల కోసం ఇది దోహదపడుతుందని అదనపు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఐటి డిజిఎం వెంకటేశ్వరనాయుడు, యుబిఐ తిరుపతి ప్రాంతీయ అధికారి జి.రాంప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : కేంద్రమంత్రి షెకావత్



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్స రంలో కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని కోరుకున్నట్లు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభంతో బుధఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## శాంతి భద్రతల్లో తెలంగాణ సర్కార్ ఫెయిల్



బుధవారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అందించడంలో రాష్ట్ర ప్రభు త్వం విఫలమైందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.వ్యవసాయ మంత్రి,ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారని విమర్శించారు.రైతు భరోసా కోసం రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమానపరచడం కాదా అని ప్రశ్నించారు.వానకాలం, వేసంగి కి కలిపి ఎకరానికి 15000 చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పత్తి సాగు చేసే రైతులకు పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఒకేసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామనడం రైతులను మోసం చేయ డమేనని అన్నారు.వ్యవసాయ కూలీలకు 28వ తారీఖు నాడే 12,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు.వ్యవసాయ కూలీలకు కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు.ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ కార్డు ద్వారా పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రైమ్ రేట్ లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్లకు వెళ్ళిందిని,ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. పోలీసులను రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకుంటు న్నాడని హరీష్ రావు ఆరోపించారు.తెలంగాణ పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు.పోలీసులోగోలను మార్చుడు కాదు పోలీసులకు అవసరమైన సాంకేతికతను నిధులను అందించాలని డిమాండ్ చేశారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరు అని అడిగారని, ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు.



ఎమ్మెల్యే వెలగపూడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ గోపాల్

వివరాలు 8లో..



కె. వి. ఆర్ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది



వివరాలు 8లో..

## ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

### ఏడాది మొదటి రోజు భక్తిశ్రద్ధలతో భగవంతునికి భక్తులు దర్శించుకున్నారు
### ఆలయాలు వద్ద బారుల తీరిన భక్తులు






**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకల్లో సందర్భంగా ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. ఏడాది మొదటి రోజు కావడంతో ఈ ఏడాది అంతా కూడా శుభం జరగాలని స్వామివారిని వేడుకుంటూ ముక్కులు చెల్లించుకున్నారు. ఈస్ట్ పాయింట్ కాలనీలో గల ఈస్ట్ సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక అలంకరణలు చేశారు. అనేక రకాల ప్రసాదాలు స్వామివారిని నివేదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆశీల్ మెట్‌లో వెయిట్ చేసి ఉన్న

- వార్త 8లో..

# ఉత్సాహంగా.. ఉల్లాసంగా నూతన సంవత్సర వేడుకలు

### ఆలయాల వద్ద క్యూ కట్టిన భక్తులు - కళకళలాడిన షాపింగ్ మాల్స్

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నగరంలో పెద్ద ఎత్తున జరిగాయి. నగర ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సంబరాలు చేసుకున్నారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభారంభం సందర్భంగా జనం పెద్ద ఎత్తున వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. నగరంలోని సంపత్ వినాయగర్, కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయాలతో పాటు, సింహాచల నరసింహ స్వామి ఆలయం, నగరంలో ఉన్న పలు

- వార్త 8లో..






## గండి బాబ్జికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు



**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జిని జిల్లా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి సాలువాలు కప్పి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లకి భరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు


## అనకాపల్లి అభివృద్ధికి
# ఎంపి సిఎం రమేష్ విశేష కృషి..
### వెన్నా శ్రీరామమూర్తి అభినందన...



**అనకాపల్లి, జనవరి, 01, ప్రభాతవార్త**

2025 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ ను బుధవారం ఎపి రాష్ట్ర బిజెపి మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి విశాఖ విమానాశ్రయం లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సిఎం రమేష్ తన ఎన్నికల హామీలకు అనుగుణంగా అనకాపల్లిలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో అనకాపల్లి తో బాటుగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు ఎంపి సిఎం రమేష్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని శ్రీరామమూర్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ హనుమంతురావు,మల్లికార్జునరావు,విజ్జపురెడ్డి భార్గవ విశ్వనాథ్,స్వరూప్ తదితరులు పాల్గొన్నారు .

## నూతన సంవత్స సందర్భంగా వెంకటేశునికి ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని స్థానిక పైడా కాలేజీ ఆవరణలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి 12 గంటల నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి విశేషాలంకరణ చేశారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని అర్చకులు పాశురాలతో స్వామివారి మేల్కొల్పి, పూజాదికాలు అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు.



బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన అయ్యన్నపాత్రుడు


మిగిలింది 8లో..



ఆ 30 మంది విద్యార్థులు
## ఒకే తేదీన పుట్టారు...!

మిగతా 8 లో..

## విశాఖ వైసీపీ కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



వివరాలు 8లో..

## జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..




- వార్త 8లో..



## విశాఖపట్నం పోర్టులో నూతన సంవత్సర వేడుకలు

- వార్త 8లో..

# ఎమ్మెల్యే వెలగపూడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ గోపాల్

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం పురస్కరించుకొని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ పలువురు నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ బాబుని కలిసి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రినీ అందజేశారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులకు వీటిని పంపిణీ చేయాల్సిందిగా వెలగపూడిని ప్రణవ్గోపాల్ కోరారు.

## కె. వి. ఆర్ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

మేరీ టైం బోర్డు మాజీ చైర్మన్ కాయ వెంకటరెడ్డి, అతని సోదరుడు సూరారెడ్డికి సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చాలు సెలవులతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమం కె. వి. ఆర్ ఎస్టేట్స్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్రి మురళీ కృష్ణా రెడ్డి, మల్లిడి వెంకట రెడ్డి, నల్లమిల్లి వెంకట రెడ్డి, పడాల వెంకట రెడ్డి, నల్లమిల్లి తారక రామరెడ్డి, కర్రి గంగాధర రెడ్డి, పులగం సూర్యనారాయణరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఓగిరెడ్డి వెంకటరెడ్డి, తాడి శివారెడ్డి , తేతల శ్రీనివాసరెడ్డి బుజ్జి, ఎన్. వెంకటనరేష్ రెడ్డి, ఎం. శివశ్రీనివాసరెడ్డి తాడి శ్రీనివాసరెడ్డి, సతీషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వైసీపీ కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ 2025 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు. ఈ వేడుకల్లో నగర మేయర్ గొలగని హరి వెంకట్ కుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్ , కట్టుమూరి సతీష్ , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొద్దేటి ప్రసాద్ , పార్టీ నాయకులు జహీర్ అహ్మద్, గండి రవి, మొల్లి అప్పారావు , నడింపల్లి కృష్ణంరాజు, దొడ్డి కిరణ్ , పెడాడ రమణి కుమారి, కార్పొరేటర్లు బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..

**ఎలమంచిలి, జనవరి, 01, ప్రభాతవార్త**

నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ను పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పరవాడ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎలమంచిలి సిఐ ధనుంజయ్ రావు, రాంబిల్లి సీఐ నర్సింగరావు, అచ్చుతాపురం సిఐ గణేష్ , ఎస్సైలు ట్రాఫిక్ ఎస్ఐ,జీవీఎంసీ అదనప కమిషనర్లు, ప్రధాని ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డిసిఆర్, ప్రాజెక్ట్ డైరెక్టర్లు యు సి డి, కార్యనిర్వాహక ఇంజనీర్లు, జీవీఎంసీ సెక్రెటరీ, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసారు.

## విశాఖపట్నం పోర్టులో నూతన సంవత్సర వేడుకలు

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్టు అథారిటీలో నూతన సంవత్సర వేడుకలను ఉద్యోగుల మధ్య సాంబమూర్తి ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు, పోర్ట్ క్యాలండర్ 2025, ప్రత్యేకంగా రూపకల్పన చేసిన బ్రెయిలీ లిపి క్యాలెండర్, టేబుల్-టాప్ క్యాలెండర్, రిటైర్డ్ ఆఫీసర్స్ డైరీ-2025 లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు, వాటాదారులు, ఉద్యోగ సంఘాలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యక్తిగత క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే గుణం, నిజాయితీతో పని చేయడం ద్వారా సంస్థ లక్ష్యాలను సాధించవచ్చని, కొత్త లక్ష్యాలను అందుకోవచ్చని పేర్కొన్నారు. పోర్టు సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమమే పోర్ట్ మొదటి ప్రాధాన్యత అని చైర్ పర్సన్ స్పష్టం చేశారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

శ్రీ సంపత్ వినాయక ఆలయంలో అర్ధరాత్రి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు నూతన సంవత్సర సందర్భంగా స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సంవత్సరం మొదటి క్షణాల్లోనే స్వామివారిని చూసి భక్తులు తరించారు. ఈ ఏడాది అంత శుభం జరగాలని స్వామివారిని భక్తులు కోరుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల నుండి సంపత్ వినాయక రోడ్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో పోలీసులు కూడా శక్తివంతన లేకుండా శ్రమించి బుధవారం రాత్రి వరకు కూడా ట్రాఫిక్ నియంత్రించారు. ఎక్కడ కూడా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అటు ప్రభుత్వాధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం జనవరి, 01, ప్రభాతవార్త**

నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని 14 మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు కృషి చేశారు. నాతవరం మండలం నాతవరం గ్రామానికి చెందిన కొమ్మన శ్రీనివాస్‌కు ?1,80,000, గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన బేబీ ఘనేశ్వరికు ?1,53,000 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధి మూలస్థంభం. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆశాజ్యోతి కావాలి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఈ నిధి దోహదపడుతోంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి రమణ, కాశీ, కొత్త ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ 30మంది విద్యార్థులు ఒకే తేదీన పుట్టారు...!

### సామూహిక జన్మదినోత్సవం జరిపిన పాఠశాల యాజమాన్యం

**కొయ్యూరు, జనవరి, 01, ప్రభాతవార్త**

ఆ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 30 మంది విద్యార్థుల పుట్టిన తేదీ జనవరి ఒకటి కావడంతో, పాఠశాల యాజమాన్యం సామూహిక జన్మదినోత్సవం నిర్వహించిన అరుదైన సంఘటన ఇది. మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 30 మంది విద్యార్థులకు వారి ధ్రువపత్రాలలో జనవరి 1 పుట్టిన తేదీగా ఉంది. దీనితో ఇది గుర్తించిన పాఠశాల ఉపాధ్యాయుడు బెనర్జీ, విషయాన్ని పాఠశాల యాజమాన్యం దృష్టిలో పెట్టి బుధవారం ఆ 30 మంది విద్యార్థులకు ఘనంగా జన్మదినోత్సవం నిర్వహించారు. కాగా తమకు వినూత్నంగా సామూహిక జన్మదినోత్సవం నిర్వహించడం ఎంతోసంతోషంగా వుందని విద్యార్ధులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులచే కేక్ కట్ చేయించి,విద్యార్థులు అందరికీ చాకెట్లు పంచారు.దీంతో పాఠశాలలో నూతన సంవత్సరం రోజున పండగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు.

## ఉత్సాహంగా.. ఉల్లాసంగా నూతన సంవత్సర వేడుకలు

వెంకటేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నూతన సంవత్సరం శుభ సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఇక ఉద్యోగులు తమ ఉన్నతాధికారులను, యువకులు తమ మిత్రులను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇదిలా ఉండగా నగరంలోని షాపింగ్ మాల్స్ జనంతో కిటకిటలాడే. సిఎంఆర్ సెంట్రల్ తో పాటు నగరంలోని మరిన్ని మాల్స్ జనంతో కిక్కిరిసిపోయాయి. అలాగే విశాఖ సముద్ర తీరం అంతా సందడిగా మారింది. ఆర్కే బీచ్ కు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

## సవేర హోటల్‌లో దొంగలు నుంచి రూ.33 వేలు రికవరి

### - క్రైమ్ ఏ డీ సి పి మోహన రావు



**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

ద్వారక పోలీసు స్టేషన్ పరిధి సవేరా హొటల్ లో ఒక వ్యక్తి నుంచి దొంగిలించిన నిందుతుడు నుంచి రూ.33 వేలు రికవరి చేశామని క్రైమ్ ఏ డీ సి పి ఎం. మోహన్ రావు, తెలిపారు. ఆయన ఎం వి పీ క్రైమ్ పోలీసు స్టేషన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ జగదాంబ జంక్షన్ కి చెందిన ఒక వ్యక్తి ద్వారకా నగర్ సవెర హొటల్ లో డిసెంబర్ 27 న దిగారని తెలిపారు. టి. విశ్వత్ సూర్య, ఎన్.బాల రాజు, ఎస్.వంశీ, పీ. బాల రాజు, డి గణేష్, ఎస్.మణికంఠ, ఫిర్యాదు మీద దాడి చేసి ఫోన్లు బలవంతంగా లాక్కుని గూగుల్ పే ద్వారా , ఏ టి ఏం కార్డు ద్వారా రూ .33 వెలు కాజేసారు అన్నారు. ద్వారక క్రైమ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించారు అన్నారు. క్రైమ్ ఏ సి పి ఎ.వెంకట రావు, రామ్ నగర్ కి చెందిన నిందితుల్లో సూర్య ప్రధాన నిందితుడు అన్నారు. మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి విజయ నగరం చేరుకున్నారు అని తెలిపారు. పోలీసులు ఎం వి పీ కాలనీ లో నిందితులను అరెస్టు చేశాము అన్నారు. ఎం వీ పి, ఆరి లోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు అన్నారు. మణికంఠ మీద ఆరు కేసులు వున్నాయి అని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో ఎం వీ పి క్రైమ్ సీ ఐ చక్రధర్, ఎం వి పీ క్రైమ్ ఎస్ ఐ ఎం.అప్పల రాజు పాల్గొన్నారు.

## డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పీ జగదీశ్వర రావు ఆవిష్కరించారు విశాఖ జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను ఈ నూతన సంవత్సరం లో అయినా పరిష్కరించేలా కృషి చేయమని డీ ఎం హెచ్ వో ని యూనియన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో టీ బీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణేంద్ర బాబు, నేషనల్ హెల్త్ మిషన్ గౌరవ అధ్యక్షులు శశి భూషణ్, అధ్యక్షులు ఆర్ సురేష్, ఉపాధ్యక్షులు మోహన్, సెక్రటరీ వీరబ్రహ్మం, ట్రెజరర్ గోపీనాథ్, డీ పీ సి శ్రీనివాస్ ఇంకా ఉద్యోగులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వంశీకి శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల అధికారులు, అభిమానులు

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**





శివాజీ పాలెంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం ఉదయం నుంచి జనసందోహం మొదలైంది. వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. జిల్లా నలుమూలల నుంచి జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు తమ అభిమాన నాయకుడు వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి బారులు తీరారు. నియోజకవర్గం అభివృద్ధికోసం అనుక్షణం తపిస్తున్న వంశి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పాలనీ దక్షణ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అన్నివిభాగాల ప్రభుత్వ అధికారులు, అభిమానులు వంశి ని కలవాలి, కరచాలనం చేయాలి, సెల్ఫీలు దిగాలనీ గుండెలు నిండిన ఆనందంతో చూస్తున్నా తరుణంలో వంశి రానేవచ్చారు. అంతే అందరిలో ఉత్సాహం, ఉల్లాసం అభిమానం హద్దులు దాటింది..జై వంశీ నినాదాలతో వంశీ నివాసం వద్ద హొరెత్తించారు. న్యూ ఇయర్ శుభాకాంక్షలు కార్యక్రమం ప్రారంభించిన కొద్ది సేపటికే వంశీ నివాసం అభిమానుల కోలాహలంతో కిక్కిరిసి పోయింది. మధ్యాహ్నం 3 గంటలవరకు క్షణంతీరిక లేకుండా వార్డులు, సుదూర ప్రాంతాలనుండి అభిమానులు వస్తూనే ఉన్నారు. ఫలహారాలు, పుష్పాలు, బొకేలతో వేలాదిమంది వచ్చి వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారులు, జీవీఎంసీ అధికారులు, ఇతర శాఖ అధికారులు పూల మొక్కలు , బొకెలతో వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కార్యకర్తలు





**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

శివాజీ పాలెంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. జిల్లా నలుమూలల నుంచి జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి బారులు తీరారు.

## నేటి నుంచి సూపర్ వేల్యూ డేస్ అమ్మకాలు ప్రారంభం

**ఆరిలోవ, జనవరి, 01, ప్రభాతవాం**

కొత్త సంవత్సరం ప్రారంభమవుతూ, కొత్త సంబరాల భావనను తెస్తుంది, పండగల సమూహాలు మరియు ప్రశాంతమైన శీతాకాలం రోజుల కోసం అవసరమైనవి నిల్వ చేయడానికి ఇది పరిపూర్ణమైన సమయం గా అమేజాన్ ఫ్రెష్ వారి సూపర్ వేల్యూ డేస్ తో ముందుకు వస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. జనవరి ఒకటో తేదీ నుండి 7 వరకు, స్నాక్స్, బెవరేజెస్, పర్సనల్ కేర్, బేబీ కేర్, ప్యాంట్రీ నిత్యావసరాల విస్తృత శ్రేణి పై 50 శాతం వరకు తగ్గింపు వర్తిస్తుందన్నారు. డవ్, ఆశీర్వాద్, ఫార్చ్యూన్, హిమాలయ, నెస్లే వంటి నమ్మకమైన బ్రాండ్స్ పై రాయితీలు ఉన్నాయన్నారు. రాబోయే సీజన్ కోసం భారీ ఆదాలు నిర్ధారించవచ్చు. ప్రైమ్ కస్టమర్లు ఉచిత డెలివరీతో వారాంతాలలో పండ్లు మ కూరగాయల పై ఫ్లాట్ రూ. 400 క్యాష్ బాక్ ప్లస్ అదనంగా రూ. 50 క్యాష్ బాక్ ను ఆనందించవచ్చు అన్నారు. కొత్త కస్టమర్లు అందరూ మాంసం, సముద్ర ఆహారం, గ్రుడ్లపై ఫ్లాట్ రూ. 400 క్యాష్ బాక్ అదనంగా రూ. 60 క్యాష్ బాక్ తో 45 శాతం వరకు తగ్గింపు ప్రయోజనం ఆనందించవచ్చు అని తెలిపారు.

## పద్మనాభం మండలంలో నూతనుత్సాహంతో నూతన సంవత్సర వేడుకలు.





**పద్మనాభం, జనవరి, 01, ప్రభాతవార్త**

మండలంలో పలు గ్రామాలలో బుదవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, అధికారులు, పలు పార్టల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.రాంబాబు, ఎంపీడీఓ విజయకుమార్, కేకును కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులు,ఎంపీటీసీలు,వైసీపీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులు ,ఉపాధ్యాయులు ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.దీంతో మండల కాంప్లెక్స్ సందడిగా మారింది. అలాగే పాండ్రంగి గ్రామంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజు నివాసంలో టీడీపీ నాయకులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భీమిలి నియోజకవర్గ నాయకులు అప్పలనర్సింహరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2025 వ సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని కోరారు.

## క్రైస్తవ్యం పరలోక రాజ్యానికి మార్గం

**జగదాంబ, జనవరి, 01, ప్రభాతవార్త**



పి జె స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ పీజే స్టీఫెన్ పాల్, సిస్టర్ శైలాపాల్ 2025 జనవరి 1వ తేదీ పెందుర్తిలో గండిగుండం లో ఉన్న గ్లోబల్ ప్రేయర్ స్టేడియంలో నూతన సంవత్సర ఆరాధన ఏర్పాటు చేసారు. భక్తులు శ్రీకాకుళం ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి ఆనందపురం పెందుర్తి రాజమండ్రి కాకినాడ తదితర ప్రాంతాల నుంచి విశ్వాసులు వేలాదిగా తరలివచ్చారు . డాక్టర్ పీజే స్టీఫెన్ పాల్ తన వాక్య సందేశంలో మానవాళి నిమిత్తమై ప్రభువైన ఏసుక్రీస్తు తన రక్తాన్ని చిందించి మన ప్రతి పాపము నుండి ఆయన మనలను విడిపింప చేశారనన్నారు. క్రైస్తవ్యము అనేది ఒక మతము కాదని అది పరలోక రాజ్యమునకు మార్గమని అందరూ ఆ మార్గంలో నడవాలని తన సందేశంలో పేర్కొన్నారు . ప్రతి ఒక్కరూ ఫలభరితమైన జీవితాలు జీవించాలని అన్ని విషయాలలో మీరు వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు అంతేకాకుండా చిన్నారులందరూ దైవికమైన కొరియోగ్రఫీ వేసి ప్రజలందరినీ అలరించారు. పాల్గొన్న ప్రజలందరూ ఎంతో సంతోషానందములతో దైవ ఆశీర్వాదములు పొందారు.ఈ నెల 16 17 18 19 తేదీలలో పోర్టు కళా స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉపవాస ప్రార్థనలకు అందరికీ ప్రత్యేకమైన ఆహ్వానాన్ని తెలియజేశారు.

## మురళీ నగర్ రామాలయాన్ని దర్శించిన విశాఖ సీపీ



**మాధవదార, జనవరి, 01, ప్రభాతవార్త**

మురళీ నగర్ సీతా రామాలయంను నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు టి నారాయణ రెడ్డి,ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్,కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అయాలూరి రామశాస్త్రి అయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం సాయి బాబా శివాలయం రామాలయం లలితా దేవాలయం ను దర్శించుకున్నారు. ఆలయ పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయంలో నూతన సంవత్సర సాయిబాబా క్యాలెండరు ఆవిష్కరించారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెల్లగాలన్నారు.కుటుంబంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటే దేవుని అస్సిసులు అవసరమన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ రోజుకి ఏదో ఒక మంచి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఎస్ఎంకే మోహన్ ఆనంద్ సీతన సత్యనారాయణ విజయలక్ష్మి ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## 4న భువనేశ్వరి దేవి తెల్ల జిల్లేడు పత్రితో ఆదివాస మహోత్సవం



**జగదాంబ, జనవరి, 01, ప్రభాతవార్త**

యాటపాలెం గ్రామం ఆరిపాక పంచాయతి మనీపురం లో గల ఓం భువనేశ్వరి సంస్థన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నా శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారికి తెల్ల జిల్లెడు పత్రితో ఆదివాస మహొత్సాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు శ్రీ భువనేశ్వరి దేవి ఆరాధన పీఠం నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు. ఆదివాస మహొత్సానికి హాజరయ్యే భక్తులు అమ్మవారికి మంగళ స్నానం దివ్య పంచామృతాలతో పాలు తదితర కర్పూరది సుగండి ద్రావ్యాలతో పూజలు నిర్వహించవచ్చు.అమ్మవారికి చీర జాకెట్టు పండ్లు పువ్వులు పసుపు కుంకుమ తదితర పూజ సామగ్రి తొ పూజల్లో పాల్గొనాలని నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు.

## సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థకి మన్మోహన్ బలమైన పునాది

**విశాఖపట్నం, జనవరి, 01, ప్రభాతవార్త**

ఆర్థిక సంస్కరణలతో వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకువచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో మాజీ ప్రధాని డాక్టర్ మాన్మోహన్ సింగ్ అసమాన ప్రతిభాపాటవాలు కనబరిచారని హిందూజా సంస్థ అధినేత జీ పీ హిందూజా కొనియాడారు. ఈ మేరకు హిందూజా నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు. ఆర్థికవేత్తలలో డాక్టర్ సింగ్ ఒక గొప్ప వ్యక్తి అని, అతను భారతదేశం ఆర్థికంగా దివాలా అంచున ఉన్న దేశానికి బాధ్యత వహించడానికి ఎంతో నైపుణ్యంతో పని చేశారన్నారు. 1991లో ఒక యుగపు బడ్జెట్ ద్వారా దేశాన్ని పునరుజ్జీవింపజేయాలనే అతని స్పష్టమైన దృక్పథం, సరళీకరణ మార్గంలో గొప్ప మలుపు తిప్పిందన్నారు. ఒక పరివర్తనాత్మక చర్య, భవిష్యత్తులో ఆధునిక భారతదేశ చరిత్రను లిఖించినప్పుడు అది బంగారు అక్షరాలతో ఎప్పటికీ గుర్తుండిపోతుందనీ, ఆ విధంగా, భారత ఆర్థిక వ్యవస్థ యొక్క సరళీకరణ నుండి కొన్ని విధానాలు రద్దు వరకు అతని ప్రయత్నాలు భారతదేశ ఆర్థిక పరివర్తనకు పునాది వేసాయని, ప్రపంచ వాణిజ్యానికి తలుపులు తెరిచాయన్నారు. వాస్తవానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ యొక్క రాజనీతిజ్ఞత, భారతదేశం శ్రేయస్సు మార్గంలో దాని గర్వకారణాన్ని సాధించడంలో సహాయపడిందని, దాని కోసం అతను ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు.

## వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ గ్రీటింగ్ కార్డ్స్ ఆవిష్కరణ



**ఆనందపురం, జనవరి, 01, ప్రభాతవార్త**

వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డ్స్ ను మండలంలోని శ్రమజీవుల కాలనీ, బొడ్డపాలెం గ్రామాలలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు కె. నాగరాణి మాట్లాడుతూ స్నేహాన్ని పెంపొందించడంతో పాటు దేశాన్ని పునర్నిర్మించడానికి బాలలను ఏకం చేద్దాం అని పిలుపునిచ్చారు. పిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం, స్నేహపూరిత ప్రపంచాన్ని అందిద్దాం, అసమానతలు లేని సమాజం నిర్మించడంతో పాటు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందించడం తో పాటు పిల్లలందరినీ ఐక్యం చేసే కార్యాచరణతో రాబోయే సంవత్సరంలో కృషి చేయడం ప్రధాన లక్ష్యంగా క్లబ్ పని చేస్తోందని తెలిపారు. అందుకనుగుణంగా 12 నెలల కార్యక్రమాలు రూపొందించి కార్డ్ లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ఇందులో ముఖ్యంగా ప్రతినెలా ఒక ప్రముఖ దినోత్సవం, ప్రముఖుల వర్ధంతి, జయంతి నిర్వహించడం. అలాగే దసరా , సమ్మర్ , రిఫ్రెష్మెంట్ క్యాంపులు, చిల్డ్రన్స్ డే, మ్యాజిక్ షోలు, వేసవి వినోదం వంటి కార్యక్రమాలతో కొత్త సంవత్సరంలో జ్ఞానం, వినోదం బాలలలో వికాసం నింపే విధంగా కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నామన్నారు. శ్రమజీవుల కాలనీలో స్వచ్ఛంద సేవకులైన ఝాన్సి, చాందిని, చాణక్య, బొడ్డపాలెంలో రామలక్ష్మి, గంగా,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## సింహాద్రి నాధుని సన్నిధిలో భీమిలి ఎమ్మెల్యే గంట



**సింహాచలం, జనవరి, 01, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ వరలక్ష్మి నరసింహ స్వామి వారి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం దర్శించుకున్నారు. ఈవో త్రినాధరావు అర్చకులతో కలిసి ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. కప్పస్తంభం అలింగణం చేసుకుని అంతరాలయ లో ప్రత్యేక పూజలు చేశారు. బేడ మండపం నాదస్వర వాయిద్యాలు వేద పండితుల మంత్రోచ్చార ల తో అర్చకులు ఎమ్మెల్యే ఆస్వాదించారు. స్వామివారి శేష వస్త్రాలు, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రసాద స్కీం, దివ్య క్షేత్ర పనులను సమన్వయం చేసుకుంటూ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని గంటా శ్రీనివాసరావు తెలిపారు. సింహాచలం కొండపైకి వచ్చే భక్తులకు ఒకరోజు గడిపేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణ బాధితుల టిడిఆర్ లను త్వరిత గతిన అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 98 వ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ పీవీ నరసింహారావు, వార్డు అధ్యక్షులు పంచదారల శ్రీనివాసరావు , సిరి పురపు సురేషు, రాజనాల సత్యారావు, గుసిడి అవినాష్, పట్నాల ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సభాపతి అయ్యన్నను మర్యాద పూర్వకంగా కలిసిన వెలమ సంఘం నేతలు



**గాజువాక, జనవరి, 01, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా గాజువాక వెలమ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం ఏపీ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతోన్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు.కొత్త సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత లక్ష్యంతో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.సంఘం ద్వారా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని అయ్యన్న ఆకాంక్షించారు. 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు నేతృత్వంలో సంఘం ప్రతినిధులు వెన్నెల ఈశ్వరరావు,వాసిరెడ్డి విజయ్ కుమార్,బండారు సత్యారావులు సభాపతిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ..



ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్యదర్శి చైర్మన్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పప్పల చలపతిరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ..



ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావుకి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు.

## ఆడారి ఆనంద్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిన్న



ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త

విశాఖ డైరీ చైర్మన్ బిజెపి నాయకులు ఆడారి ఆనంద్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆడారి చిన్న, వియ్యపు సత్తిబాబు, ఆడారి రమణ మిత్రమండలి.

## ఎంపీపీ గోవింద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది..



ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త

ఎంపీపీ బోదుపు గోవిందువు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది

## ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

కసింకోట, జనవరి 1, ప్రభాతవార్త



ఆంగ్ల సంవత్సర వేడుకలు మంగళవారం రాత్రి మండల ప్రజలు ఘనంగా జరిపారు. రాత్రి 12 గంటలకు ఒకరికొకరు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేకులు కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచు కున్నారు. యువత కేరింతలతో ఆనందాల తో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు జరిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.

## నూతన సంవత్సరంలో జిల్లాకు మేలు జరుగుతుంది..

అనకాపల్లి, జనవరి 1, ప్రభాతవార్త



నూతన సంవత్సరం అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని శాసన మండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నాగ జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకి ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకొని అనకాపల్లి విశాఖ జిల్లాలో రెండు లక్షల ఉద్యోగాలు వచ్చే విధంగా 9 పరిశ్రమలు ఐటీ కంపెనీలు తమ కార్యకలాపాలు మార్చి నుండి మొదలు కాబోతున్నాయని 2025లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని ఇప్పటికే పనులు మొదలయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిని రమణమూర్తి, వేగి గోపికృష్ణ, విల్లూరి రమణబాబు, కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, దొడ్డి జగదీష్, కొణతాల రత్నకుమారి, రాపేటి రామ్ కుమార్, పొలిమేర నాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, కాయల మురళి, అక్కిరెడ్డి వెంకటరమణ, కాండ్రేగుల గోపి, కాండ్రేగుల ముకుంద, బుద్ధ భువనేశ్వరరావు, కర్రీ సన్యాసినాయుడు, పెంటకోట సుబ్రహ్మణ్యం, బుద్ధ కాశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌కు సత్కరించిన బిజెపి నాయకులు



నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ నక్కపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీలు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

## ఎంపీ గొల్ల బాబురావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు పాయకరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గొల్ల బాబురావు విశాఖపట్నంలో ఉన్న నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాయకరావుపేట నియోజక వర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, లోడగల చంద్రరావు, గొర్ల నరసింహమూర్తి, కుంకుపూడి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త



నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మర్యాదపూర్వకంగా చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు , కార్యదర్శులు నర్సింగరావు ,సత్యనారాయణ ఉన్నారు.

## చిక్కాలకు నేతల శుభాకాంక్షలు

పాయకరావుపేట జనవరి 1, ప్రభాతవార్త



కొత్త సంవత్సరం సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చిక్కాల రామారావుకు నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దేవరపు వాసు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో మాకవరపాలెం మరింత అభివృద్ధి



మాకవరపాలెం, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరములో మాకవరపాలెం మం డలం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండ దండలతో మరింత అభివృద్ధి చెందుతుందని మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు అన్నారు. ఈ మేరకు తామరం టిడిపి నాయకులు ప్రభాకర్ రాజు నివాసంలో మండల టిడిపి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరంలో మాకవరపాలెం మండలం మరింత అభివృద్ధి చెందాలని ఆర్ వై పాత్రుడు ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాలంలోనే మండలానికి రూ,10 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరైనట్లు తెలిపారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు తీసుకొచ్చేందుకు అయ్యన్నపాత్రు సిద్ధంగా ఉన్నట్లు ఆర్ వై పాత్రుడు తెలిపారు. అయ్యన్న మంజూరు చేసిన అభివృద్ధి పనులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చొరవతో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బారెడ్డి వెంకటరమణ మాజీ జడ్పిటిసి సభ్యులు రుత్తల శేషుకుమార్ ఆర్.జోగుపాత్రుడు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము సిద్ధాబత్తుల శ్రీను కోసూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత వీసం నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

### పెద్ద ఎత్తైన తరలివచ్చిన అభిమానులు



నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రాజకీయాలకు అతీతంగా అధికారులు ప్రజాప్రతినిధులు అభిమానులు రామకృష్ణ ఇంటికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు రామకృష్ణ ఇంటి వద్ద అభిమానులు కార్యకర్తలు అధికారులతో కోలాహలంగా మారింది. శుభాకాంక్షలు ఈ మేరకు జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, గంటా తిరుపతిరావు, గొర్ల గోవిందు, కొల్లాటి బుజ్జి ,తల్లా భార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, వీసం రాజు ,ముద్దా శ్రీనివాసరావు, లతోపాటు మండల స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను ఆయన చేతుల మీదుగా విడుదల చేయించారు. ఇదిలా ఇలా ఉండగా చెందిన మండలానికి చెందిన అధికారులు ఎంపీపీ, జడ్పిటిసి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లతోపాటు పలువురుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది శుభం కలగాలని మండల అభివృద్ధి చెందాలని అందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని వీసం రామకృష్ణ అన్నారు.

## భర్త పింఛన్... భార్యకు..

గొలుగొండ జనవరి 1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే భర్త మరణిస్తే నెలలోనే భార్యకు పింఛన్ పంపిణీ ఏ ఎల్ పురం లో జరిగింది. మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణు గోపాల్ చేతుల మీదుగా భర్త నుండి భార్యకు బదిలీ అయిన పింఛన్‌ను బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన చింతల రాజులనాయుడు నవంబర్ నెలలో మరణించగా అతను పొందుతున్న పింఛన్ ను భార్య చింతల ఎల్లమ్మకు నెలలోనే మంజూరు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాట ప్రకారం నెలలోనే పింఛన్ మంజూరు చేయడంపై వర్షం వ్యక్తం చేశారు. పింఛన్ పొందన భర్త మరణించడంతో భార్యకు ఈ విధంగా పింఛన్ మంజూరు చేయడం ఎంతో ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కొప్పిశెట్టి ఇంటి వద్ద నూతన సంవత్సరం వేడుకలు...

నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త



టిడిపి మండల శాఖ అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి మండల నలుమూలల నుంచి టిడిపి అభిమానులు, కార్యకర్తలు, మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, రాజకీయాలకి అతీతంగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాలని ఈ సంవత్సరం అంతా మండలం వివిధ కార్యక్రమాల్లో ముందడుగు వేయాలని వెంకటేష్ నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా పిలుపునిచ్చారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్ రెడ్డి వరహాలు, అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, మెరుగు నాగేశ్వరరావు, వైబోయిన వెంకటరమణ, కర్రీ ఆంజనేయులు ,కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), అల్లాడ తాతారావు ,సన్యాసిరావు, అద్దూరి లోవరాజు, వెదుళ్ళ పాపారావు, అద్దూరి భూషణం కోసూరు శ్రీనివాసరావు ,పిక్కి గంగరాజు, దార్ల కృష్ణ ,కొప్పిశెట్టి వీరబాబు, కక్కిరాల సురేష్ లతోపాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

## గంటా, కొణతాల పల్లా శ్రీనివాసరావులను సత్కరించిన టిడిపి నాయకులు!



నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలను నక్కపల్లి మండలం చెందిన టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ)లు విశాఖపట్నంలోని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నర్సీపట్నం, జనవరి 1,ప్రభాతవార్త



నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని 14 మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి చేశారు. నాతవరం మండలం నాతవరం గ్రామానికి చెందిన కొమ్మన శ్రీనివాస్‌కు 1,80,000, గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన బేబీ ఘనేశ్వరికు 1,53,000 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధి మూలస్థంభం. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఆశాజ్యోతి కావాలి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఈ నిధి దోహదపడుతోంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి రమణ, కాశీ, కొత్త ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అప్పలనాయుడుకు సన్మానం

నర్సీపట్నం, జనవరి 1,ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నర్సీపట్నంలో నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పల నాయుడును ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేశారు. అప్పలనాయుడు మాట్లాడుతూ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు జగతాకు అభిమానుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

పాయకరావుపేట జనవరి 1 ప్రభాతవార్త



కొత్త సంవత్సరం సందర్భంగా పంచా యతీ ఉప సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు జగతా భవాని శ్రీనివాస్ కు పట్టణంలోని ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు,పట్టణవాసులు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల సందర్భంగా వైసిపి నాయకులు జగతా శ్రీనివాస్ తన స్వగృహం వద్ద బుధవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముందుగా ఆయన పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో అక్కడికి విచ్చేసిన ఆ పార్టీ నాయకులు, అభిమానులు, పట్టణవాసులు పలువురు ఉప సర్పంచ్ శ్రీనివాస్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## డిపిఓకు శుభాకాంక్షలు తెలిపిన ఎండిఓ దెందుకూరి



నక్కపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు నర్సింగరావు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## జనవరి 3వ తేదీ విద్యుత్ అంతరాయం

మాకవరపాలెం జనవరి 1 ప్రభాతవార్త

మాకవరపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ రంగులు వేయుట మరమ్మతులు సంబంధించి జనవరి 3వ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు ఇంజనీరింగ్ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరిగా అందించిన సమాచారం మేరకు జనవరి మూడో తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాలకృష్ణ తెలిపారు. మండలంలోని మాకవరపాలెం గిడుతూరు కోడూరు బూరుగుపాలెం లచ్చన్న పాలెం శెట్టిపాలెం పీడర్ల పరిధిలో విద్యుత్తు సరఫరా జరగదని ఏఈ బాలకృష్ణ తెలిపారు.

## మాజీ చైర్మన్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు

గొలుగొండ జనవరి 1, ప్రభాతవార్త



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చిటికెలభాస్కరనాయుడు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మండల వైఎస్ఆర్సిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులంతా ఆయనతో కేక్ కట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపుమణికుమారి, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొండల రాజు, నాగపురం సర్పంచ్ ఎలమంచిలి రఘురాం ,పాత కృష్ణదేవపేట వైఎస్ఆర్సిపి నాయకులు పసగ డుగులు గిరిబాబు, లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్ ,కొంగసింగి వైఎస్ఆర్సిపి నాయకులు కసవరాజు సత్యనారాయణ, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




మాకవరపాలెం జనవరి 1 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచే ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందం వ్యక్తపరుచుకున్నారు. అధికారులు వారి ఉన్నతాధికారులను, స్థానిక నాయకులు మండల నాయకులకు చాలా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో సీతామాలక్ష్మి ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది ఎంపీపీ రుత్తల లక్ష్మిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి ఎస్ బాలదొర ఎంపీపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులను కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్ కు గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులు కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పి. దామోదర్ నాయుడుకు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.


## జనసేన నాయకులు గెడ్డం బుజ్జికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు

పాయకరావుపేట జనవరి 1, ప్రభాతవార్త



నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జికి ఆ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు సహా అభిమానులు పలువురు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానగణం తరలి వెళ్ళి మండలంలోని గుంటపల్లిలో తన స్వగృహం వద్ద బుజ్జిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసే శాలువా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన పార్టీ నాయకులు, అభిమానులు పలువురు జనసేన నేత బుజ్జికి పూలమాలాలు వేసి పుష్పగుచ్ఛలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహా అభిమానులు,గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## అరట్లకోట ఎఎంబి చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పాయకరావుపేట జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని అరట్లకోట ఎఎంబి (అప్పారావు మెమోరియల్ బాప్టిస్ట్) చర్చిలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చర్చి పాస్టర్ గెడ్డం జయనాథ్ కుమార్ దేవుని వాక్య సందేశాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చిన క్రైస్తవ సోదరులు యేసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ వ్యవస్థాపకులు రాయి రమేష్ బాబు, సమత దంపతులు సంఘ విశ్వాసులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. చర్చిలో పాటలు, క్విజ్ పోటీలు నిర్వహించిన మీదట పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా నూతన వేడుకలు



డుంబ్రిగుడ రూరల్, జనవరి 1ప్రభాతవార్త

మండలంలోని ఘనంగా నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా నిర్వహించుకున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి చర్చిల్లో, క్రైస్తవులందరు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి బుధవారం ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎంతో ఆనందంగా గడపారు. ఏది ఏమైనా పర్యటకులతో నూతన సంవత్సర వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సీయో ను చర్చి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తిశ్రద్ధతో భక్తులందరూ నిమగ్నమయ్యారు.

## ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

పాడేరు,జనవరి1,ప్రభాతవార్త



2025 కొత్త సంవత్సరం సందర్భంగా పాడేరు శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి జిల్లా వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు వ్యాపారస్తులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి ఆనందం ఆర్థిక అభివృద్ధి చెందాలి..



పాడేరు,జనవరి1,ప్రభాతవార్త.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రంలో కిడారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అధికారులు వివిధ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరి కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు తో పాటు ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలి అని కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి అభివృద్ధి సంక్షేమం అందించాలి అనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అని ఈ కొత్త సంవత్సరంలో ప్రతీ కుటుంబానికి మంచి జరగాలని కోరుతున్నాను అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయుడు ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు దరెల సర్పంచ్ పాండు రంగ స్వామి బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు అందిభ సర్పంచ్ సత్యనారాయణ శోభకోటా సర్పంచ్ శశి భూషణ్ నాయుడు గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ మాజీ ఎంపీపీ కొండయ్య మాజీ ఎంపీపీ దాన్నే రావు మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న మాజీ సర్పంచ్ వెంకటరావు హుకుంపేట మండలం అధ్యక్షుడు తులసీరావు ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు సుబ్బారావు ఎంపీటీసీ కొమ్మ రామ మహిళాలు సత్యవతి మహేశ్వరి ద్రౌపతి కళావతి రాధిక టీడీపీ నాయకులు లొట్టి త్రినాధ్ అబ్దుల్లా సాయిరాం రమేష్ అప్పలరాజు త్రినాధ్ మురళి సాగర్ జగదీష్ మంద్యగురు స్వామి వివిధ శాఖల అధికారులు సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న ఎలక్ట్రీషియన్ డే ఘనంగా నిర్వహించాలి



పాడేరు,జనవరి1,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకంటేశ్వర ఎలక్ట్రీషియన్, ప్లంబర్ అసోసియేషన్ నెలవారీ సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన సంవత్సర శుభాకాంక్షలతో అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తేదీన జరిగే ఎలక్ట్రీషియన్ డే ను ఘనంగా నిర్వహించుకోవాలని, నూతన కార్యవర్గ వర్గాన్నిలి వచ్చే నెలలో ఎన్నుకొనుటకు సభ్యులందర్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, డివిజన్ అధ్యక్షులు పొట్లూరు బబ్లు,సర్మండ వరప్రసాద్, కులందొర సత్య రావు, కోటా సన్యాసిరావు, గుంటా సింహాద్రి, పాంగి వెంకట్, జి చిట్టిబాబు, జి యశోద, ఒ బాలరాజు,శోభ ప్రసాద్, అయ్యాలి నరేంద్ర, సళేబు కొండబాబు,ఉల్లి రాంబాబు, కార్తిక్,కీముడు కొండబాబు,గొల్లోరి సురేష్,సీదరి దేవయ్య,వెంకటరావు,కే సింహాద్రి మరియు ముఖ్యసభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు

పాడేరు,జనవరి1, ప్రభాతవార్త



2025 నూతన సంవత్సరంలోకి అడిగిడుతున్న తరుణంలో జనవరి ఒకటవ తేదీ బుధవారం నాడు పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలెక్టర్ చాంబర్ లో కలిసారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ పథ కాలు పక్కాగా అమలు చేయడానికి సహకరించా లని కోరారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్సా హంతో గిరి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పునరంకితం కావాలని కలెక్టర్ ఆకాం క్షించారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో సంతాప దినాలు కొనసాగు తున్నందున ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూల దానడలు, బొకేలు, శాలువలు లేకుండా సాధారణ పద్ధతిలో కలెక్టర్ ను కలసిన వారిలో సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, శాసన సభ్యులు రెగం మత్స్యలింగం, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, కే. భాగ్యలక్ష్మి దంపతులు, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గిరిజన సహకార సంస్థకు పూర్వవైభవాన్ని తీసుకువద్దాం..

చింతపల్లి జనవరి 1 ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థకు మరల పూర్వ వైభవం వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని చింతపల్లి డివిజనల్ మేనేజర్ డి. దేవరాజ్ అన్నారు. బుధవారం స్థానిక డివిజనల్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు గిరిజన సహకార సంస్థ దేదీప్యమానంగా వెలిగిందని, సంస్థకు మరల పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కాఫీ కొనుగోలు, మరియు ఎం.ఎఫ్.పి. కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. డివిజన్ స్థాయిలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి చైర్మన్ గారికి, మేనేజింగ్ డైరెక్టర్ గారికి మంచి పేరును తీసుకువచ్చి రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థానంలో ఉంచాలని ఆయన కోరారు. భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రస్తుతం గిరిజన సహకార సంస్థ కాఫీ పంటకు మంచి గిట్టుబాటు ధరను ఇస్తుందన్నారు. గిరిజన రైతులు దళారుల చేతిలో మోసపోకుండా గిరిజనుల ఇంటికే నేరుగా జిసిసి సిబ్బంది వెళ్లి కొనుగోలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ప్రతి ఒక్కరికి మేలు కలగాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మేనేజర్ ఎస్. విజయ్ కుమార్, ఎం ఎల్ ఎస్ గోదాం ఇన్చార్జి ఎం.వి. రమణమూర్తి, గ్యాస్ గోడౌన్ ఇంచార్జ్ ఎల్.రమణమూర్తి, జీకే వీధి గోదాం ఇన్చార్జి బి. వీరభద్రం, పెట్రోల్ బంక్ ఇంచార్జ్ బి .రామకృష్ణ, అకౌంటెంట్ శ్రీదేవి, సేల్స్ మెన్ అధ్యక్షుడు శెట్టి చిన్నబ్బాయి, బౌడు రామారావు, నెహ్రూ, కృష్ణ, చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు మండలాల సేల్స్ మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## హైందవ శంఖారావంపై భారీ బైక్ ర్యాలీతో ప్రచారం



రాజవొమ్మంగి, జనవరి 01, ప్రభాతవార్త

విజయవాడలో 5 తేదీన నిర్వహించే హైందవ శంఖారావ కార్యక్రమంలో ప్రతీ హిందువు ఇంటికి ఒకరు వంతున పాల్గొనాలని అల్లూరి జిల్లా ఎస్సీ, ఎస్టీ హక్కుల వేదిక గౌరవాధ్యక్షులు కొంగర బాబ్జీదొర పిలుపు నిచ్చి భారీ బైక్ ర్యాలీతో ప్రచారాన్ని ప్రారంభించారు. జడ్డంగి గ్రామం నుండి రాజవొమ్మంగి వరకూ 12 కి.మీ ర్యాలీ సాగింది. విశ్వహిందూ పరిషత్, సమరసత ఫౌండేషన్, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం వారు సంయుక్తంగా ర్యాలీని చేశారు. సమరసత ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి మాట్లాడుతూ 5 తేదీ కార్యక్రమానికి తరలి వెళ్ళడానికి మండలం నుండి 12 బస్సులు బయలుదేరు తాయని, ఒకొక్కరూ రూ.500ల చెల్లించి వెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేసి గోడపత్రికలను అంటించి ప్రచారం చేశారు. కొంగర బాబ్జిదొర, విశ్వహిందూ పరిషత్ పాల్ బాబు, గుప్త, సమరసత ఫౌండేషన్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, చోడి శివకృష్ణ, కాళ్లకూరి రాంబాబు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం పూసం మల్లుదొర, కోసూరి పండబ్బాయి, పూజారులు ఈమని నరసింహమూర్తి, కోసూరి సుబ్రమణ్యం, కాకర అర్జునరావు, మండలంలో అన్ని గ్రామాలు నుండి భారీస్తాయిలో భక్తజనులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి నేపథ్యంలో టోర్నమెంటు

రాజవొమ్మంగి, జనవరి 01, ప్రభాతవార్త



12 తేదీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లబ్బర్తి పంచాయితీ నెల్లిమెట్ల గ్రామంలో ఆరో తేదీ నుండి 11 తేదీ వరకూ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు యువక్రాంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తాము సూరిబాబు బుధవారం వెల్లడించారు. టోర్నమెంటు లో పాల్గొనడానికి ఆశక్తి గల యువకులు 9490290520కు సంప్రదించవచ్చునని అన్నారు. 12 తేదీ న జయంతి కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

## అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఆరు ధరఖాస్తులు



రాజవొమ్మంగి, జనవరి 01, ప్రభాతవార్త

ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో లోతావారివీధి, బొడ్లగొంది గ్రామాలకు రెండు అంగన్వాడీ కేంద్రాలు మంజూరై హెల్పర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఆరు దరకాస్తులు వచ్చాయని సి.డి.పి.ఓ ఎల్. దేవ మణి తెలిపారు. బొడ్లగొందికి నలుగురు, లోతావారివీధి కేంద్రానికి రెండు దరకాస్తులు రాగా వాటి సంఖ్యను జిల్లా అధికారులకు పంపామన్నారు. ఇంటర్వ్యూలు సమాచారాన్ని కూడా తెలియజేస్తామని సి.డి.పి.ఓ దేవ మణి వెల్లడించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు నాగజయలక్ష్మి, అమ్మాజీ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చింతపల్లి జనవరి 01, ప్రభాతవార్త



మండల కేంద్రం చింతపల్లిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక క్రైస్ట్ చర్చ్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. పాస్టర్ రాజు మాట్లాడుతూ డిసెంబర్ 25 క్రీస్తు పుట్టుక దినమని, జనవరి 1 ఆయనకు నామకరణం(సున్తి) చేసిన దినమని, ఈ కారణంగానే ప్రపంచ ప్రజలందరూ జనవరి 1న నూతన సంవత్సర వేడుకలను జరుపు కుంటున్నారన్నారు. నూతన సంవత్సరంలో చెడుతలం పులు, ఆలోచనలు విసర్జించి, ప్రజలకు పేదలకు మంచి చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరిపై దేవుని యొక్క కృప ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. అనంతరం పేదలకు రగ్గులు, వస్త్రాలు పంచిపెట్టారు. అలాగే మండలంలోని అన్ని ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపర చుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రేమ విందును ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల పాస్టర్లు విశ్వాసులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,జనవరి1,ప్రభాతవార్త

ఈ నెల 2వ తేదీ గురువారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు మండలంలోని 33/11కేవీ పాడేరు సబ్ స్టేషన్ పరిధిలోని కొత్త 11కేవీ బ్రేకర్స్ మార్చుట నిమిత్తం పాడేరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలూకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి యన్ ఎం అప్పారావు ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ముక్కచుక్క గుక్క... ఎంచక్కా...!




కొయ్యూరు జనవరి 1 ప్రభాతవార్త

మాంసంతో, మద్యంతో యువత చిం దులు వేస్తూ నూతన సంవత్సర వేడుకల ను తమదైన శైలిలో జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం మధ్యాహ్నం నుండే నూతన సంవత్సర వేడుకల సందడి కనబడింది. 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, 2025 సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలకాలన్న ఉద్దేశంతో యువత కేవలం మద్యం, మాంసానికే ప్రాధాన్యతనిచ్చినట్టు కనబడింది. దీనికి కారణం మద్యం దుకా ణాలు, మాంసం కొట్లు మంగళవారం మధ్యాహ్నం నుండే రద్దీగా కనిపించాయి. కొన్ని గ్రామాలలో యువత ప్రత్యేక లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకుని డాన్సులు వేస్తూ సందడి చేశారు. ఇదిలా ఉండగా అధి కారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, నేతలు, కార్మికులు, కర్షకులు ఒకరికి ఒకరు నూతన సంవ త్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందం పంచుకున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మం డల కేంద్రంలో పెద్ద ఎత్తున భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక గృహిణులు, బాలికలు తమ తమ ఇళ్ల వద్ద రంగురంగుల రంగవల్లికలు వేసి, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. మొత్తం మీద నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి మద్యం, మాంసం విక్రయాలదే అగ్రస్థానంగా కనిపించింది.




## కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి శుభాకాంక్షలు వెల్లువ




పాడేరు,జనవరి1,ప్రభాతవార్త

2025– నూతన సంవత్సరం సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి వైసిపి ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు భాగ్యలక్ష్మికి పూల బొకెలను అందజేస్తూ,శాలువాలు కప్పుతూ స్వీట్లను అందజేస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు. పాడేరు నియోజక వర్గం నుంచి వివిధ మండలాల నుంచి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వైసిపి శ్రేణులతో భాగ్యలక్ష్మి నివాసం సందడిగా మారింది.


## ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొరకు శుభాకాంక్షలు వెల్లువ



అరకులోయ, జనవరి 1, ప్రభాతవార్త

ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొరకు బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లు వేత్తాయి. చైర్మన్ దొన్ను దొరకు న్యూ ఇయర్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయ డానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వ్యాపారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఆయన స్వగృహంకు చేరుకుని తమ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఉదయం నుండే దొన్ను దొర ఇంటి వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని, అనుకున్న పనులన్నీ విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారు పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, టిడిపి ముఖ్య నాయకులు ఉన్నారు.

## నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలి..



హుకుంపేట. జనవరి1, ప్రభాతవార్త

మండలం గడుగుపల్లి గ్రామంలో నూతన సంవత్సరం వేడుకలలో మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా మాజీ జడ్పీటీసీ దంపతుల ఆహ్వానం మేరకు పాల్గొని అందరికి నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలని ఆర్థికంగా ఎదుగుదల ఇవ్వాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోశాలతో ఉండాలని ఆ ప్రతి హతమైన గెలుపు నందించే సంవత్సరం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, పెల్లమల రామలింగం, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, టీడీపీ నాయకులు తంగుల ధర్మరావు, రవి,దన్నయిక రమేష్, చట్టు అప్పలరాజు, తిరుపతిరావు, మహిళా నాయకులు కళావతి, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న, పాంగి పాండురంగ స్వామి



పాడేరు,జనవరి1,ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా దారెళ్ళ సర్పంచ్ పాండురంగ స్వామి నూతన సంవత్సరం సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి,రాజకీయ సీనియర్ నేత కొణతల రామకృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంత పరిస్థితులను తెలుసుకుంటూ గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ పాండురంగ స్వామిని కొణతాల రామకృష్ణ సూచించారు ఈ కార్యక్రమానికి గడుతుల మురళి శివసాగర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కంచమ్మతల్లి కోలాటం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త



కంచమ్మతల్లి కోలాటం మహిళలు ఆధ్వర్యంలో నూనత సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోలాటం మహిళలందరూ 31వ తేదీ రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి 2025 నూతన సంవత్సరంను ఆహ్వానం పలుకుతూ సందడిగా వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలు మాస్టర్ ఆర్.శేషగిరి ఆధ్వర్యంలో జరిగాయి.

## పాత పొన్నుటూరు హెచ్ఎం కృష్ణారావుకు 'న్యూఇయర్ సత్కారం'

కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పాతపొన్నుటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అందరూ ఒకరికొకరు మిఠాయిలను పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2025 కొత్త సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గుర్రాల కృష్ణారావుకు జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు, ఉపాధ్యాయులు అందవరపు రాజేష్, పైసక్కి చంద్రశేఖర్, బూడిద సంతోష్‌కుమార్, బొమ్మాళి నాగేశ్వరరావు, యిసై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావు, కుదమ తిరుమలరావులు పాల్గొన్నారు.

## కడుము జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తిరుమలరావుకు 'న్యూఇయర్ సత్కారం'

కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



మండలంలోని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అందరూ ఒకరికొకరు మిఠాయిలను పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2025 కొత్త సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గొర్లె తిరుమలరావుకు శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా తమ తమ జీవితంలో అధిగమించిన అంశాలను, ఉన్నత స్థాయికి వచ్చేందుకు శ్రమించిన కృషి వివరిస్తూ విద్యార్థులకు స్ఫూర్తి గావించారు. బాలబాలికలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. హెచ్ఎం గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మనాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్, రబికుమార్ మహాపాత్రో, సస్మితాపాడి, సింగంశెట్టి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సీతంపేట, జనవరి 1 ప్రభాతవార్త



ఐటీడీఏలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డికి అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సంక్షేమ కార్యాలయంలో డిడి అన్నదొర, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గీతాం జలి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అప్పలరాజు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డీఈ సింహాచలం తన సిబ్బందితో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీఓ జి.చిన్న బాబు, ఏఓ సునీల్, ఉప విద్యాశాఖ అధికారి కె.రవిప్రసన్నకుమార్, సూపరింటెండెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సందడి సందడిగా నూతన సంవత్సర వేడుకలు

కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త



మండలంలో బుధవారం జనవరి 1 సందర్భంగా నూతన సంవత్సరం వేడుకలు సందడి సందడిగా జరిగింది. వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఇంటి వద్ద కార్యకర్తలు పెద్దసంఖ్యలో నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. కవిటిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు ఇంటి వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి వద్ద కార్యకర్తలు పెద్దసంఖ్యలో నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరారు. కవిటిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు ఇంటి వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు లైన్ కట్టారు. అలాగే కంచిలిలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా (లల్లూ) ఇంటి వద్ద శుభాకాంక్షలు తెలిపినందుకు వైఎస్సార్ పార్టీ నాయకులతో పాటు మిగతా పార్టీ నాయకులు కూడా తరలి వచ్చారు. మండల కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చాంబర్‌లో, అలాగే జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు ఇంటి వద్ద అధిక సంఖ్యలో నాయకులతో పాటు ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పిలి కృష్ణారావు ఇంటి వద్ద కంచిలి మండలంతో పాటు మిగతా మండల నాయకులు ఫోటోలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయడం అందరినీ ఆకట్టుకుంది. నాయకులు శుభాకాంక్షలు తెలిపిన వారికి టిఫిన్‌తో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు.

## పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కొత్తూరు మండలం గులివిందలపేటకు చెందిన కొత్తూరు పరస్పర సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) మాజీ అధ్యక్షులు మరియు మండల ప్రధాన వైఎస్సార్ సీపీ నాయకుడు చింతాడ సూర్యనారాయణ ఇంటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైకాపా కార్యకర్తలు పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు బుధవారం పోటెత్తారు. తమ అభిమాన నాయకుడు చింతాడను ఆయన స్వగృహం నందు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ అభిమానంతో తనను కలిసిన ప్రతి ఒక్క వైకాపా నేతకు, కార్యకర్తకు ప్రతివాదంగా తిరిగి విసెష్ తెలుపుతూ మీరంతా మీ కుటుంబ సభ్యులతో కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధించాలని చింతాడ ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ అభివృద్ధిలో నా అభివృద్ధిలో నిత్యం నా వెంట ఉంటూ నన్ను అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలియజేశారు.



**కంచిలి మండలం మండపల్లి గ్రామ పంచాయతీ బంజిరినారాయణపురం గ్రామంలో రూ.6లక్షలతో సీసీ రోడ్డు వేయడం జరిగింది. రామారావు, రమేష్, రాఘవరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. -ప్రభాతవార్త-కంచిలి**

## జన సంద్రమైన నిమ్మాడ

### మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

కోటబొమ్మాళి, జనవరి 1 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుల స్వగ్రామమైన నిమ్మాడలో బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా జనసంద్రమైంది. ఉదయం 5 గంటల నుంచే దేశం కార్యకర్తలు, నేతలు, అభిమానులు, అధికారులు మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మాడవీధి పొడవునా ఉదయం నుంచి సాయంత్రం 12 గంటల వరకు ప్రజలు బారులు తీరారు. వారిద్దరికీ శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన కుటుంబ సభ్యులు కింజరాపు హరివరప్రసాద్‌తో కలిసి ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. కాగా మంత్రులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, టెక్కలి ఆర్‌డిఓ కృష్ణమూర్తి, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలు నిమ్మాడలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు పిలుపు మేరకు బొకేలు, శాలువలు స్థానంలో నోటుపుస్తకాలు కొనుగోలు చేసి పేద పిల్లలకు చేయూత ఇచ్చేలా కార్యకర్తలు, అభిమానులు ముందుకు వచ్చారు. వారి చొరవను రాష్ట్రమంత్రి అచ్చెన్న, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అభినందించారు. జిల్లా ప్రగతికి అన్ని వేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు తాము కృషి చేస్తామని అన్నారు. విద్య, వైద్య ఉపాధి రంగాలకు తొలి ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగేమండల ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులకు పలువురు వైకాపా నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్‌క మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తహశీల్దార్ అప్పలరాజుకు వీఆర్వోలు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఆయా పంచాయతీ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఆయా గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నత్తనడకన సున్నపుగెడ్డ టూరిజం అభివృద్ధి పనులు

సీతంపేట, జనవరి 1 ప్రభాతవార్త



సీతంపేట మండలం సున్నపు గెడ్డ టూరిజం అభివృద్ధి పనులు నత్తనడకన జరుగుతున్నాయి. 2017లో ఈ ప్రాంతం టూరిజం అభివృద్ధి చేపట్టడానికి అప్పటి ప్రాజెక్ట్ అధికారి శివశంకర్ అటవీశాఖ సమన్వయంతో ఈ ప్రాంతం అభివృద్ధి పర్చడానికి ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండడం వలన ఎటువంటి యంత్రాలు వినియోగించకుండా సిమెంట్‌తో పనులు చేపట్టకుండా సహజసిద్ధంగా అడవిలో లభ్యమయ్యే కర్రలతో వీటిని రూపొందించడానికి వీలుగా ఈ పనులు అటవీ శాఖకు అప్పగించారు. ఈ పనులు అప్పగించి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికే ఆడాలి, జగతపల్లి, మెట్టుగూడ, ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ టూరిజం అభివృద్ధి పనులు జరిగిపోయి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. దీంతో సున్నపుగెడ్డ పర్యాటక ప్రాంతానికి పర్యాటకులు తాకిడి ఉన్నప్పటికీ ఆ ప్రాంతం అభివృద్ధి చెందకపోవడంతో పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీఓ జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఈ ప్రాంతం అభివృద్ధి పర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కవిటి, జనవరి 1 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబుకు అపోటా రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌పాడి, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అపోటా క్యాలెండర్ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, సమాజంలో నిరక్షరాస్యతను పారద్రోలి, సమాజంలో వెలుగులు నింపేది ఉపాధ్యాయులని, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, సమాజంలో ఎంత గొప్పవారైనా ఉపాధ్యాయుల దగ్గర విద్యను అభ్యసించిన వారేనని, పేద పిల్లలకు ప్రభుత్వం అనేక వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తుందని, వాటన్నింటిని పేద పిల్లలకు చేర్చవల్సిన పూర్తి బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మందిని పిల్లలను నమోదు చేసి పాఠశాలను అభివృద్ధి పర్చాలని సూచించారు. అలాగే ఒడియా విద్యాపరమైన సమస్యలు ప్రభుత్వం దృష్టిలో పెట్టి ఒడియా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌పాడి, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, సురేంద్ర పాణిగ్రాహి, దుర్గాప్రసాద్ పండా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనకు జనాల తాకిడి

ఆముదాలవలస, జనవరి 1 ప్రభాతవార్త




ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ కార్యాలయం వద్ద బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే రవికుమార్ జనాధారణ నాయకుడు కావడంవల్ల నియోజకవర్గం ప్రజలతో పాటు జిల్లాలో ఉన్న కార్యకర్తలు, అభిమానులతో పాటు విశాఖపట్నం, విజయ నగరం జిల్లాల నుంచి ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేయడానికి ప్రజలు రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రజలు వన్‌వే జంక్షన్ నుంచి ప్రజలు లైన్‌లో ఉండడంతో కొంత సమయం ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు తగిన ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రవికుమార్‌కు పలువురు నేతలతో పాటు రాజకీయ ప్రముఖులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి 9 గంటల వరకు ఇదే రద్దీ కొనసాగింది. అలాగే మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు పలువురు నేతలు, కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి పట్టణంలో ఉన్న ప్రముఖులు నియోజకవర్గం నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వైఎస్సార్ నియోజపకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ తన కార్యాలయంలో వైఎస్సార్ కార్యకర్తలు, అభిమానులు నూతన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతకు పలువురు మున్సిపల్ సిబ్బంది, పట్టణంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కాలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్‌కు మండలంలో ఉన్న నాయులు, ఎంపీడీఓ సిబ్బంది, పలువురు టీడీపీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎంపీపీ తమ్మినేని భారతమ్మకు వారి కుమారుడు తమ్మినేని శ్రీరామ్మూర్తికి పలువురు వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతే కాకుండా సీనియర్ వైకాపా నాయకులు కోట గోవిందరావు తన కార్యాలయంలో పలువురు మండల, పట్టణ నాయకులు వచ్చి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావుకు పలువురు జనసైనికులు, మండల నాయకులు తన కార్యాలయంకు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సురపునాయుడు తన కార్యాలయంలో పలువురు బిజెపి కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు.

## రథసప్తమి ఏర్పాట్లుపై క్షేత్రస్థాయి పరిశీలన

### -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

శ్రీకాకుళం, జనవరి 1 ప్రభాతవార్త:



రథసప్తమి ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రథసప్తమిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించినందు వలన ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్న అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి దేవస్థానం రథసప్తమి వేడుకల ఏర్పాట్లుపై బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలిసి పరిశీలించి చర్చించారు. వేడుకలకు వచ్చే భక్తులకు తాగునీరు, శానిటేషన్, క్యూలైన్లు, ప్రసాదాలు పంపిణీ, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారు. అత్యవసర సమయంలో భక్తులు వచ్చేందుకు అసౌకర్యం కలగకుండా డమ్మీ లైను ఏర్పాటు చేయాలని చెప్పారు. మెడికల్ ఏర్పాట్లు ఉండాలన్నారు. భద్రతా ఏర్పాట్లుపై చర్చించారు. దేవాలయంలో భక్తులు వచ్చిపోయే మార్గంను పరిశీలించారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల కేశఖండన శాలను తాత్కాలికంగా మున్సిపల్ హైస్కూల్ వద్దకు తరలించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని దేవాదయశాఖ అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. దేవస్థానం పరిసరాలను పరిశీలించి చర్చించారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు సాయిప్రత్యూష, రమణమూర్తి, జి.వెంకటేష్, ఉప కలెక్టర్ పద్మావతి, డీఎస్పీ వివేకానంద, ఈఓ వై.భద్రాజి, ఆర్‌అండ్‌బి ఎసనఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ డివివి ప్రసాద్, డిఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ బి.శాంతిశ్రీ, కలెక్టరేట్ ఏఓ సూర్యనారాయణ, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వీరఘట్టం, జనవరి 1 ప్రభాతవార్త



యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, 50 వసంతాల స్వర్ణోత్సవ పోస్టర్లను బుధవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు ఆర్.ఆనందరావులు ఆవిష్కరించారు. వీరఘట్టం విద్యావనరుల కేంద్రంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ పోస్టర్లను తమ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు. ఈ యూనియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలబడటం ఎంతో శుభపరిణామం అని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.రాజకుమారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు బోనంగి దుర్గాప్రసాద్, కురమాన గోవిందరావు, గౌరవ అధ్యక్షులు ఎ.స్వామిబాబు, సహాధ్యక్షులు జె.వి.సూర్యప్రకాష్, కోశాధికారి బోనంగి వాసుదేవరావు, రాష్ట్ర కల్చరల్ కమిటీ సభ్యులు కె.గౌరునాయుడు, ఎం.ముకుందరావు, వి.అన్నాజీరావు, ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనవరి 3 నుంచి హోమ్ షాపింగ్ స్ప్రీ

టెక్కలి, జనవరి 1 ప్రభాతవార్త

జనవరి మూడో తేదీ నుంచి ఏడు వరకు హోమ్ షాపింగ్ స్ప్రీను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. వాటర్ హీటర్లు, కిచెన్ ఉపకరణాలు, ఫర్నీచర్ మరియు ఇంకా ఎన్నో వాటితో సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులలో ఆకర్షణీయమైన ఆఫర్లు మరియు క్యాష్ బాక్‌ను అందించే అమెజాన్ డాట్ ఇన్ వారి హోమ్ షాపింగ్ స్ప్రీతో కొత్తన సందర్భంగా రాయితీలు ఇస్తున్నామన్నారు. ఓరియెటంట్, హావెల్స్, బాష్, లైఫ్ లాంగ్, ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుంచి బెస్ట్ సెల్లర్స్‌పైన కస్టమర్లు 3 నుంచి 7 జనవరి 2025 వరకు ఉత్తేజభరితమైన డీల్స్ అమెజాన్ డాట్ ఇన్ హోమ్ షాపింగ్ స్ప్రీలో తీసుకు వచ్చామన్నారు.

## ఎస్సీ కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జనవరి 1 ప్రభాతవార్త:



ఎస్సీ కుల గణనపై నిర్వహిస్తోన్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియడంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎసీపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నెంబరు జీఓ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు.

## లోతుగెడ్డ సమక్షంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



స్థానిక తెలుగుదేశం నేత మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు స్వగృహం వద్ద బుధవారం నూతన సంవత్సర వేడుకల కోలహాలం కనిపించింది. ఈ మేరకు లోతుగెడ్డ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుంచి పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై లోతుగెడ్డకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీ పడ్డారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రతిగా శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి పెట్టారు. అంతకంటే ముందు లోతుగెడ్డ సమక్షంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన పలువురు దేశం నేతలతో పాటు పలువురు స్థానిక నేతలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లీనర్ ఆనందరావుకు ఆర్థికసాయం

కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కుంటిభద్ర కాలనీకి చెందిన గొర్లె ఆనందరావు అనే ఓ క్లీనర్‌కు ఇటీవల గుండె ఆపరేషన్ అయ్యింది. విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ లారీ మరియు వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పందించి గుండె ఆపరేషన్ చేసుకున్న ఆనందరావును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వెల్ఫేర్ అసోసియేషన్ తరపున తమ వంతుగా రూ.10వేలు ఆర్థిక సాయం అందించింది. అందించిన ఆర్థిక సాయాన్ని అసోసియేషన్ అధ్యక్షులు చోడవరపు వెంకటరమణ మరియు వైస్ ప్రెసిడెంట్ ఇస్సై నాగరాజు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో లారీ అండ్ వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ పిన్నింటి ధర్మారావు, శ్యామ్, పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు

ఆముదాలవలస, జనవరి 1 ప్రభాతవార్త



రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్‌కు బుధవారం న్యూఇయర్ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం తొగరాం గ్రామంలో ఆయన స్వగృహానికి ఉదయం నుంచే టీడీపీ కార్యకర్తలు చేరుకుని న్యూఇయర్ శుభాకాంక్షలను తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని తెలిపారు. అనంతరం కార్యకర్తల మధ్య న్యూఇయర్ వేడుకల కేక్ కట్ చేశారు.



**టీచర్ మడ్డు తిరుపతిరావు ఒకే పేజీలో రెండు భాషలలో, రెండు విధాలుగా అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో తయారు చేసిన 2025 టేబుల్ క్యాలెండర్ సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ప్రభాతవార్త-కంచిలి**

## చంద్రన్న పాలనలోనే రాష్ట్రంలో సుస్థిరమైన అభివృద్ధి...

### ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు



చీపురుపల్లి , జనవరి 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు సుస్థిరమైన పరిపాలన అందజేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చీపురుపల్లి ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చీపురుపల్లి రెస్కో చైర్మెన్గా నియోజకవర్గ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు స్వచ్ఛమైన సేవలను అందజేశామని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోని అడ్డ గోలుగా విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రస్తుతం ప్రజలను తప్పుతో పట్టించడానికి ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు, మహిళా సాధికారత కోసం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి జరుగుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం గడిచిన ఆరు నెలల పాలనలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు చెల్లించే ప్రక్రియ కూటమిపాలనతోనే సాధ్యపడింది అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేసి రాష్ట్రంలో రైతు ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. తాజాగా రానున్న ఉగాది నుండి మహిళా సాధికారతే లక్ష్యంగా ఉచిత బస్సు సర్వీసులను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తేనున్నది అన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా చంద్రబాబు పాలనలో పూర్తి జరుపుతారు అన్నారు. ఇప్పటికే మహిళకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రభుత్వ అమలు జరుగుతుందన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త రోడ్లు పాత రోడ్ల రిపేర్లను యుద్ధ ప్రాతిపదికన కూటమి ప్రభుత్వం పూర్తి జరుగుతుందన్నారు. రేషన్ డీలర్ వ్యవస్థ ప్రారంభం జరిపి సుమారు 30 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా కూటమి పరిపాలన జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ పునః ప్రారంభించి పేదలకు పట్టెడు అన్నాన్ని అందజేసే ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో అభిమానాన్ని చూడకుంటున్న కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూడలేక అర్థం లేని ఆరోపణలు జరుగుతున్నారని ఆయన అన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధిని సాధించి చంద్రబాబు నాయుడు విజన్ ప్రకారం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ను అగ్రగామిగా నిలుపుతారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రోత్సహించడం వల్లనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పి గడిచిన ఎన్నికలలో వైకాపా పార్టీని 11 సీట్లకే పరిమితం చేసిన సంఘటన ఆ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఇదే పరిస్థితి వైసీపీ నాయకులు కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ పార్టీ భూస్థాపితం కావడం తథ్యమని ఈ సందర్భంగా రామచంద్రుడు వివరించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కురుపాం, జనవరి 1, ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు నివాసమైన చిన మేరంగి కోటలో ప్రభుత్వ విప్ కురుపాం నియోజక వర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నియోజకవర్గ కార్య కర్తల మధ్య జరుపుకున్నారు. మొదటగా కేక్ కట్ చేసి విజయరామరాజు కు తినిపించారు. అనంతరం గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నివాసం నకు అధిక సంఖ్యలో ప్రజలు నియోజకవర్గ ప్రజలు నాయకులు ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యే నివాసానికి చేరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .అలాగే కురుపాం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ కేక్ కట్ చేశారు .అనంతరం కురుపాం కోటలో తన నివాసం లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య వీరేశ్ చంద్ర దేవ్ కేక్ కట్చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు వీరేష్ చంద్ర దేవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మధ్య వేడుకలు ఘనంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

### కురుపాం, చిన్నమేరంగి కోటలలో వేడుకలు

కురుపాం కోటలో మాజీ కేంద్రమంత్రి కిశోర్ చంద్రదేవ్ ప్రజల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఆది అభిమానులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలు జరుపుకున్నారు. చిన్నమేరంగిలో మాజీఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి తన నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కురుపాం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ దాతృత్వాన్ని అలవర్చుకోవాలి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు



చీపురుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

పేద ప్రజలను ఆదుకుంటూ ఆశ్రయం కల్పించడంలో ప్రతి ఒక్కరూ వదాన్యత్వాలను అల వర్చుకోవాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు అన్నారు. చీపురుపల్లికి చెందిన మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజు సారధ్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తన వంతు సహాయంగా నిరుపేదలైన కొంతమంది అనాథలకు చలికాలం సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. గత 25 సంవత్సరములుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు దాతృత్వాన్ని ఈ సందర్భంగా సిఐ కొనియాడారు. చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు చేతుల మీదుగా చీపురుపల్లి మార్కెట్ యార్డ్, మెయిన్ రోడ్, కోవెలలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ కూడలిలో నిద్రిస్తున్న వారికి దుప్పట్లు మరియు బిస్కెట్స్ సుమారు 50 మందికి పంపిణీ చేయట జరిగినది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వారు నూతన సంవత్సరం ఆ విధంగా జరుపుకోవడం చాలా శుభ పరిణామము అని అన్నారు. గోవిందరాజులుతోపాటు సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ పెన్షన్లలో బోగస్ టెన్షన్..

### నకిలీల ఏరివేతకు సిద్ధమైన ప్రభుత్వం.. ధ్రువపత్రాలు జారీ చేసిన వైద్యుల గుండెల్లో రైళ్లు...

చీపురుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

అర్హతలు లేకపోయినప్పటికీ నకిలీ అంగవైకల్యధ్రువపత్రాలతో వికలాంగుల పెన్షన్ పొందుతున్న పలువురు పెన్షన్ దారుల్లో బోగస్ పెన్షన్లు ఏరువేత టెన్షన్ పట్టుకుంది. జనవరి 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వైద్య నిర్ధారణ పరీక్షల నిర్వహిస్తూ బోగస్ వికలాంగ పెన్షన్ దారులను ఏరుపారేయాలని ప్రభుత్వం నిర్ణయించు న్నారు. ఈ మేరకు సంబంధిత శాఖ నుండి రాష్ట్ర స్థాయి అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈనెల 3 నుండి ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నకిలీ అంగవైకల్య పొంది వాటి ద్వారా పెన్షన్ పొందుతున్న వారిపై ప్రభుత్వం పరిశీలన దృష్టి సారించడంతో అప్పటిలో అంగవైకల్యాలను మంజూరు చేసిన వైద్యుల అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అంతర్యం వికలాంగ లేదం కాళ్లు చేతులు పని చేయకపోవడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల భారిన పడి మంచానికి పరిమితమైన 100% అంగవైకల్యం నెపంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పెన్షన్లు అందుకుంటున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలడంతో పక్కదారి పడుతున్న లక్షల రూపాయల పెన్షన్ డబ్బులను ప్రభుత్వం రికవరీ చేయుటకు సన్నద్ధం ప్రారంభించింది. అంగవైకల్యం నిర్దేశిత శాతం లేకపోయినప్పటికీ శత శాతం అంగవైకల్యం కలిగిన ధ్రువపత్రాలను అడ్డదారుల్లో సంపాదించుకొని పెన్షన్ పొందుతున్న వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ప్ ) వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా బోగస్ అంగవైకల్యం పెన్షన్ల పైన పరిశీలన జరుపుకున్నారు. గతంలో సైరవిలాలు పైసలకు కక్కుర్తి పడి అంగవైకల్య ధ్రువ పత్రాలను మంజూరు చేసిన కొంతమంది వైద్యులలో పెన్షన్ల పరిశీలన టెన్షన్ పట్టుకుంది. అక్రమాలకు పాల్పడిన వైద్యుల పైన కూడా ఈ క్రమంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేయడంతో వైద్యుల్లో గుబులు నెలకొంది. గతంలో ధ్రువపత్రాలను మంజూరు చేసిన వైద్యాధికారుల పైన ఇతర ప్రాంతాలకు చెందిన వైద్యాధికారులతోనే తాజాగా పరిశీలన జరుపుకున్నట్లు తెలుస్తుంది. గతంలో రాష్ట్రం యూనిటీగా అంగవైకల్యం నిర్ధారణ పరీక్షలు చేసే విధానం అమలు జరపడంతో బలహీన జోగి యం ఎక్కువ వచ్చి కావడంతో పాటు అప్పటిలో అక్రమాలకు పాల్పడే వైద్యులు కూడా బాగా గిరాకీ ఉండేది. అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 64 498 మంది అంగవైకల్యులు గాను, 95,561 మంది అందత్వ లోపం ఉన్నవారిగాను అప్పటిలో ధ్రువపత్రాలు మంజూరు చేయడంతో వాటి పైన పూర్తిస్థాయి పరిశీలన జరుపుటకు ప్రభుత్వ రంగం సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం తాజాగా తీసు కున్న ఈ నిర్ణయం పట్ల ఇప్పటికే అంగవైకల్యం రాష్ట్రస్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో బోగస్ను గుర్తించి వారి నుండి అక్రమంగా ఇప్పటివరకు పొందిన పెన్షన్ డబ్బులను సైతం రికవరీ చేయుటకు ప్రభుత్వం సమాలోచన జరుపుతుంది. అదేవిధంగా నకిలీ ధ్రువపత్రాలు మంజూరు చేసిన వైద్య అధికారుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేయడంతో ప్రభుత్వ పరిచయంలో ఎంతమంది అక్రమార్కులు బయటపడతారో వేచి చూడాల్సిందే.

## వెన్ను ఎముక శస్త్ర చికిత్స సక్సెస్


### శ్రీ విజయ మల్టీ స్పెషలిస్ట్ ఆస్పత్రి డైరెక్టర్ పద్మావతి




పార్వతిపురం/పాలకొండ జనవరి1, ప్రభాతవార్త

తమ హాస్పిటల్ శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మొట్ట మొదటిసారిగా వెన్నె ముక ఆపరేషన్ నిర్వహించి డాక్టర్స్ విజయం సాధించారని శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి అన్నారు. ఆమె మంగళవారం హాస్పిటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్ డాక్టర్ అయినా హితీస్ అక్షయరాజ్ .ఎమ్మెస్ ఆర్తో ఆధ్వర్యంలో పెద్ద బురిడీ గ్రామానికి చెందిన కర్రీ సీతమ్మ అనే మహిళకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వెన్ను ఎముక శాస్త్ర చికిత్స ఆపరేషన్ నిర్వహించి విజయం సాధించామని అన్నారు. శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ హితీస్ అక్షయ రాజ్ మత్తు వైద్యులు, శరత్ చంద్ర ను ఆమె అభినందించారు. అలాగే తమ ఆస్పత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవల కోసం ప్రతి ఒక్కరు సంప్రదించవచ్చు అని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు . ఆసుపత్రిలో 24 గంటలు ఎమర్జెన్సీ వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఆసుపత్రి ద్వారా జర్నలిస్టులకు అన్ని రకాలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బడుగు బలహీన వర్గాలు ప్రజలకు కోసం మెరుగైన వైద్యం అందిస్తున్నామని డైరెక్టర్ పద్మావతి చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల డాక్టర్ సంపత్ కుమార్ డాక్టర్ అనుపమతో పాటు మేనేజర్ కే ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## గద్దె అనురాగ్ దేశం పార్టీకి శాశ్వత సభ్యత్వం..



చీపురుపల్లి , జనవరి 1, ప్రభాతవార్త

మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు తనయుడు గద్దె అనురాగ్ చౌదరి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి లక్ష రూపాయలు చెల్లించి బుధవారం నాడు శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు చేతులమీదుగా ఈ సభ్యత్వాన్ని అందుకోవడంతో కళా వెంకట్రావుతో పాటు పార్టీలోని సీనియర్ నాయకులు పార్టీ పెద్దలు గద్దె అనురాజ్ శాశ్వత సభ్యత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు, చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు గవిడి నాగరాజు చీపురుపల్లి గరివిడి మె రకముడిదం గుర్ల మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం అందరం కలిసి సాగుదాం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర




పార్వతీపురం, జనవరి1, ప్రభాతవార్త

నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసి సాగుదామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా క్యాంప్ ఆఫీస్ వద్ద నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కేకు కోసి ఎమ్మెల్యే అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఒక్కొక్క మెట్టు ఏర్పాటు చేసుకుంటూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా పాలనలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చూపుతున్న శ్రద్ధ మంచి ఫలితాలు ఇస్తుందిని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలకు తను అందుబాటులో ఉంటానని ఒకరికొకరు సహకరించుకుంటూ అభివృద్ధిలో పాల్పంచుకుందామని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసేవారు, పార్టీని నమ్ముకున్న వారితో కలిసి ఉన్నామని రానున్న రోజుల్లో మరింతగా పార్టీ అభివృద్ధికి సమిష్టిగా ముందుకు వెళ్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు దృష్టికి పామాయిల్ రైతుల సమస్యలు

### అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి ఉదయశేఖరపాత్రుడు -ఏపీ ఆయిల్ పెడ్ ను ప్రైవేట్ పరం చేస్తే రైతుల నష్టపోతారు -జిల్లాలో నూతన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషిచేయాలి

గరుగుబిల్లి, జనవరి 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటీకరణ చేస్తే ఆయిల్ పాం రైతు లు నష్టపోతారని ఈమేరకు ప్రైవేటీ కరణ ప్రతిపాదనను విరమించుకు నేలా చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మ డి సంధ్యారాణికి శ్రీలక్ష్మీ బాలాజీ ఆయిల్ ఫామ్ రైతుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోళ్ల సత్యనారాయ ణ(సత్తి బాబు), ప్రధాన కార్యదర్శి ఎస్ ఉదయశేఖర పాత్రుడులు వినతి పత్రమును అందజేశారు. ఆంధ్రప్రదేశ్లో ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటీకరించే ప్రయత్నం జరుగుతోందని ఏపీ ఆయిల్ ఫెడ్ విక్రయించే సిపిఓ రేటు పైనే పామాయిల్ గెలలు విక్రయించే రైతులకు ధర చెల్లించడం జరుగు తుందన్నారు. అయితే ఆయిల్ పెడ్ ను ప్రైవేటు పరం చేస్తే ప్రైవేట్ కంపె నీలు చెప్పిన ధర రైతులకు దక్కు తుందని మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఆయిల్ ఫామ్ నిధులతో ఆయిల్ ఫెడ్ కొత్త యూనిట్ నిర్మాణానికి 200 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తే రైతులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలి యజేశారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ప్రధాన కార్యదర్శులు బోళ్ల సత్యనారాయణ, ఉదయ శేఖరపాత్రుడులు మంత్రివర్యులకు తెలిపారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## సాహితీ సంస్థ వ్యాసరచన పోటీల్లో విజేతలు వీరే

గరివిడి, జనవరి,1 ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ పట్నంకి చెందిన సాహిత్య సుధ సాహితీ సంస్థ, పౌష్య లక్ష్మి పేరిట నిర్వ హించిన వ్యాస రచన పోటీల్లో ముగ్గురు విజేత లుగా నిలిచారు. తరిగొ ప్పుల వి.ఎల్.ఎన్. మూర్తి (హైదరాబాద్)కి ప్రథమ, వంక తులసీదాసు (గరి విడి) ద్వితీయ, స్వరాజ్య లక్ష్మి (పూణే)కి తృతీయ బహుమతి లభించింది. కాగా శ్రీనివాస్, జిఆర్ఎల్.లావణ్య, పిఎస్.ఆర్.దేవిలకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. సాహిత్య సుధ సాహితీ సంస్థ అధ్యక్షులు అద్దంకి రాఘవాచార్యులు, కార్యదర్శి ఏ.వి.ఎన్.ఎం.అప్పారావు(మంజు)లు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పలువురు పాల్గొని తమ రచనా ప్రతిభను ప్రదర్శించుకున్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతగా అద్దంకి రాఘవాచార్యులు వ్యవహరించారు. కాగా విజేతలకు నగదు పురస్కారాలను అందించారు. పౌష్య లక్ష్మి వ్యాస రచన పోటీల విజేతలకు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వేడుకగా నూతన సంవత్సర వేడుకలు

గజపతినగరం, జనవరి1, ప్రభాతవార్త



మండలంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం వేడుకగా జరిగాయి. తమ తమ నాయకులను, అలాగే ఉద్యోగులు తమపై అధికారు లను కలిసేందుకు క్యూ కట్టారు. దీంతో నగరములో సందడి వాతా వరణం నెలకొంది. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాసు అందుబాటులో ఉండడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొండపల్లి శ్రీనివాసు కు శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా క్యూ కట్టారు. అలాగే వైకాపా నేత, తాజా మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య పార్టీ కార్యాలయం వద్ద అందుబాటు లో ఉండగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కూడా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. మాజీ మంత్రి, జనసేన నాయకురాలు పడాల అరుణను జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కే.ఏ. నాయుడును టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ ను పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడులను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు అధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

శృంగవరపుకోట, జనవరి1, ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలు ఎస్.కోట నియోజక వర్గంలో బుధవారం ఘనంగా జరిగాయి. లకవరపు కోటలోని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నివాసంలో, జనసేన పార్టీ కార్యాలయంలో,ఎస్.కోటలోని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొం పక్రిష్ణ టీడీపీ పార్టీ కార్యాలయంలో బొడ్డవరలోని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసంలో నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు, అభిమానులు కలిసి ఆయా ప్రజా ప్రతినిధులకు శాలువా కప్పి పూల బొకేలు,స్వీట్స్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నియోజకవర్గంలో యువత న్యూఇయర్ వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.

## మాజీ డిసీఎంకు ప్రత్యేక శుభాకాంక్షలు : బలగ రాధ

సాలూరు, జనవరి 1, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న మాజీ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో న్యూ ఇయర్ సందర్భంగా మాజీ ఉపముఖ్య మంత్రి పీడిక. రాజన్నదొరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి నియోజక వర్గ ప్రజలు వెల్లువెత్తారు. బుధవారం ఉదయం నుండి రాజన్నదొర నివాసం వద్ద ఆయనకు కొత్త సంవత్సర శుభా కాంక్షలు తెలియజేయడానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొనే ఉంది. అందులో భాగంగా స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొరకు పూల మొక్కను అందజేసి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు మాజీ ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలజేయడాని పోటి పడడం విశేషం.

## న్యూ ఇయర్ సెలబ్రేషన్లో జనసేన పార్టీ నాయకులు

సాలూరు,జనవరి 1, ప్రభాతవార్త




నూతన సంవత్సరం జనవరి 1 బుధవారం ఉదయం పట్టణ జనసేన పార్టీ ముఖ్య నాయకులు జరజాపు ఈశ్వరరావు ఆయన సోదరుడు సూరిబాబు నివాసంలో న్యూ ఇయర్ వేడుకలు వేడుకగా నిర్వహించారు. ముందుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే జర జాపు సోదరులకు అలాగే వైస్ చైర్మన్కు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ముఖ్య నా యకులు గొర్లె తిరుపతినాయుడు, రాపాక మాధవరావు, పప్పల లక్ష్మణ్, నీలిమ,పిల్లా.మురళీ, గుల్లిపల్లి లక్ష్మణ్ ఇంకా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి : సిఐ కె నారాయణ రావు

రామభద్రపురం జనవరి 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలో శ్రీరాంనగర్ కాలనీలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న యువత అవగాహన సదస్సు నిర్వహించారు సైబర్ నేరం పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణ రావు సూచించారు. బుధవారం జరుగుతున్న టోర్నమెంట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని యువతకు పలు సూచనలు చేశారు సైబర్ నేరగాలు విన్నతు రీతిలో మోసాలు చేస్తుండడంతో దీనిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని అన్నారు బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఓటీపీలు చెప్పడం అని కొంతమంది అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినా రిసీవ్ చేసుకోవద్దని ఆయన తెలిపారు అలాగే గంజాయి దీనిపై నిఘ ఏర్పాటు చేశామని ఇప్పటికే దీనికి సంబంధించి ఒకటి టీం ఏర్పాటు చేశామని తెలిపారు ముఖ్యంగా గంజాయి బారిన పడకుండా ఉండాలని సూచించారు స్మగ్లర్ యువత ద్వారా గంజాయి రవాణా చేయడానికి అనేక ప్రణాళికలు రచిస్తున్నారు. యువత వీటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు రోడ్డు ప్రమాదాల నిర్వహణకు మత్తు పదార్థాలు నివారణ అక్రమ రవాణా వినియోగం మహిళపై లైంగిక దాడులపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా ప్రమాదాలు ఎక్కువ జరిగే చోట హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు దొంగత నాలు నివారణకు రాత్రి వేళలో పోలీస్ గస్తి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ బెల్లానా రవికుమార్ రాందేవ్ ఎంటర్ప్రైజెస్ హరీష్ కొల్లి భాస్కరరావు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు
భారతి హాస్పిటల్
RTC కాంప్లెక్స్ దరి, నాయుడు కాలనీ, బొబ్బిలి.
సెల్: 7036891246, 7095110660
డా॥ అర్కోని దివాకర్ బాబు
MBBS, DNB, Family Medicine
CCEBDM-Diabetes
షుగర్, BP, థైరాయిడ్, TB, ఆస్తమా, మైగ్రేన్ తలనొప్పి, జాయింట్ పెయిన్స్, గ్యాస్, మలేరియా, టైఫాయిడ్, డెంగీ, మొదలగు అన్ని రకముల సమస్యలు చూడబడును.
గమనిక : ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డా॥ సురేష్ గారు ప్రతి నెల 1వ మరియు 3వ శుక్రవారం అందుబాటులో గలరు.
డా॥ కె. సౌమ్య, న్యూరాలజిస్ట్, అన్ని రకముల నరములు మరియు వెన్నుముక సంబంధించిన సమస్యలు చూడబడును

2-1-TERA PAGE 8.qxd:2-1-TERA PAGE 8.qxd 1/1/02 6:38 AM Page 1




# 'హరి హర వీర మల్లు' ఫస్ట్ సాంగ్ రిలీజ్



ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతి కొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న హరి హర వీర మల్లు చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. హరి హర వీర మల్లు నుంచి మాట వినాలి అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్‌లో ఆకట్టుకుంటోంది. పెంచల్ దాస్ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలపించడం విశేషం. పవన్ కళ్యాణ్ సినిమాల్లో సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆయన సినిమాల్లోని పాటలు కేవలం ఉత్సాహాన్ని కలిగించడమే కాదు, సమాజాన్ని చైతన్య పరిచేలా, యువతలో స్ఫూర్తి నింపేలా ఉంటాయి. అందుకే పవన్ కళ్యాణ్ సినిమాల్లోని ఎక్కువ శాతం పాటలు ఎవర్‌గ్రీన్‌గా నిలుస్తుంటాయి. ఇక తన సినిమాల్లో పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలపించే పాటలకు ప్రేక్షకుల్లో ఎంతో క్రేజ్ ఉంది. తమ్ముడు, ఖుషి, జానీ, అత్తారింటికి దారేది అజ్ఞాత వాసి, వంటి పలు సినిమాల్లో తన గాత్రంతో కట్టిపడేశారు. ఇప్పుడు హరి హర వీర మల్లులో మాట వినాలి అంటూ మరోసారి తన స్వరంతో మాయ చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమయ్యారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తు న్నారు. లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తు న్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రం 2025, మార్చి 28న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ మరియు కన్నడ భాషల్లో విడుదల కానుంది.

# 'గేమ్ ఛేంజర్' థియేట్రికల్ ట్రైలర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ భారీ పాన్ ఇండియా మూవీ గేమ్ ఛేంజర్‌కి కౌంట్ డౌన్ షురూ అయ్యింది. మాస్టర్ ఫిల్మ్ మేకర్ శంకర్ ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిం చారు. సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నా యి. మెగాభిమానులు, ప్రేక్షకులు సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా! అని ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జ యిట్‌మెంట్‌ను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లే కార్యక్రమానికి చిత్ర యూనిట్ శ్రీకారంచుట్టింది. అందులో భాగంగా జనవరి 2న గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను విడుదల చేసి న్యూ ఇయర్ ట్రీట్‌ను అందించటానికి సిద్ధమైంది. ఇప్పటివరకు గేమ్ ఛేంజర్ నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్, పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్‌తో ఎక్స్‌పెక్టేషన్స్ పీక్స్‌కి చేరుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ ప్రపంచంలో గ్లోబల్ స్టార్ ఎలా ఉంటాడో చూడాలని అందరూ వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ అంచనా లను అందుకుని ప్రేక్షకులను మెప్పిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. గేమ్ ఛేంజర్ చిత్రంలో రెండు పవర్ ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించగా, అంజలి, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, సునీల్, నవీన్ చంద్ర తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. కార్తీక్ సుబ్బ రాజ్ కథను అందించారు. ఎస్.యు.వెంకటేశన్, వివేక్ రైటర్స్‌గా వర్క్ చేశారు. హర్షిత్ సహ నిర్మాత. ఎస్.తిరుణ్ణావు క్కరసు సినిమా టోగ్రఫీ, ఎస్.ఎస్.తమన్ సంగీతం అందిస్తుండగా సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. నరసింహా రావు.ఎన్, ఎస్.కె.జబీర్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతల ను నిర్వహిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా అవినాష్ కొల్ల, యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా అన్బరివు, డాన్స్ డైరెక్టర్‌గా ప్రభుదేవా, గణేష్ ఆచార్య, ప్రేమ్ రక్షిత్, బాస్కో మార్టిస్, జానీ, శాండీ వర్క్ చేస్తున్నారు. రామ్ జోగయ్య శాస్త్రి, అనంత్ శ్రీరామ్, కాసర్లశ్యామ్ పాటలను రాశారు.



# 'యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్'కు ప్రభాస్ సపోర్ట్

సమాజ హితం కోరే ఏ కార్యక్రమానికైనా తన వంతు సపోర్ట్ అందించేందుకు ఎప్పుడూ ముందుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యాంటీ డ్రగ్ అవేర్ నెస్ కార్యక్రమానికి తన మద్దతు ప్రకటించారు ప్రభాస్. ఈ కార్యక్రమాన్ని సపోర్ట్ చేస్తూ డ్రగ్స్ వద్దు అనే సందేశాన్ని అందించారు ప్రభాస్.



తన మెసేజ్‌తో కూడిన వీడియోను ఆయన రిలీజ్ చేశారు. ఈ వీడియోలో ప్రభాస్ స్పందిస్తూ లైఫ్‌లో మనకు బోలెడన్ని ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి. కావాల్సినంత ఎంటర్ టైన్‌మెంట్ ఉంది. మనల్ని ప్రేమించే మనుషులు, మన కోసం బతికే మన వాళ్లు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్. డ్రగ్స్ ను ఈ రోజు నుంచే వదిలేయండి. మీకు తెలిసిన ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 కు కాల్ చేయండి. వారు పూర్తిగా కోలుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడు తుంది అని చెప్పారు.

# 24న 'గాంధీ తాత చెట్టు'

దర్శకుడిగా ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురా లు. మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మల్లాది మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడా చూసిన ద్వేషాలు, అసూయ..ఇలా ఓ నెగెటివ్ వైబ్రేషన్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం.. గొడవలు ఇలా ఎన్నో ఘర్షణలు కనిపిస్తున్నాయి.ఇక సాధారణంగా మనకు అహింస అనగానే మనకు మన జాతిపిత మహాత్మగాంధీ గుర్తొస్తారు. ఇలాంటి తరుణంలో గాంధీ గారి సిద్ధాంతాలు అభిమానిస్తూ, ఆయన బాటను అనుసరించే ఓ పదమూడేళ్ల అమ్మాయి తను పుట్టిన ఊరినికాపాడు కోవడం కోసం ఏం చేసింది? అనేది ఆసక్తికరం గా ఉంటుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించాల్సిన సినిమా. అందరి హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు ఈ చిత్రంలో ఉంటాయి. చిత్రం చూసిన ప్రతి ఒక్కరూ ఓ అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతారు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ నెల 24న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అన్నారు. సుకృతి వేణి, ఆనంద్ చక్రపాణి, రఘురామ్, భాను ప్రకాష్, నేహాల్ ఆనంద్ కుంకుమ, రాగ్ మయూర్ తదితరులు నటిస్తున్న



ఈచిత్రానికి సంగీతం: రీ, సినిమాటోగ్రఫీ: శ్రీజిత్ చెర్వుపల్లి, విశ్వ దేవబత్తుల, ఎడిటింగ్: హరిశంకర్ టీఎన్, పాటలు: సుద్దాల అశోక్ తేజ, కాసర్లశ్యామ్, విశ్వ, ప్రొడక్షన్ డిజైన్ వి.నాని పాండు, కోపొడ్యూసర్: అశోక్ బండ్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: అభినయ్ చిలుక మర్రి, రచన దర్శకత్వం: పద్మ మల్లాది.

# ఏప్రిల్ 10న 'జాక్' గ్రాండ్ రిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నల గడ్డ, బొమ్మరిల్లు భాస్కర్, బివిఎస్ఎన్ ప్రసాద్ మూవీ జాక్ న్యూ ఇయర్ విషెష్.. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గ్రాండ్‌రిలీజ్ డీజే టిల్లు ఫ్రాంచైజీ చిత్రాల బ్లాక్ బస్టర్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'జాక్.. కొంచెం క్రాక్'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధుజొన్నల గడ్డ,



బొమ్మరిల్లు భాస్కర్ కలయికలో సరికొత్త జోనర్‌లో జాక్ కొంచెం క్రాక్ మూవీ రూపొందుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ జాక్ కొంచెం క్రాక్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ అందరికీ విషెష్ తెలియజేస్తూ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను స్టార్ బాయ్ సిద్ధు సింపుల్‌గానే కనిపిస్తున్నా స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. సిద్ధు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీపై ఆడియెన్స్‌లో మంచి అంచనాలున్నాయి. ఫన్ రైడర్‌లా అందరినీ మెప్పించే కథాంశంతో ఈ చిత్రం మన ముందుకు రానుంది. బేబి ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఇంకా ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో మెప్పించనున్నారు. అచ్చు రాజమణి సంగీత సారథ్యం వహిస్తు న్నారు. క్రాక్‌గాడుగా కనిపించే జాక్ పాత్రలో సిద్ధుజొన్నల గడ్డ ప్రేక్షకులను మెప్పించటం ఖాయం.





# 'షష్టిపూర్తి' నుంచి సాంగ్ విడుదల


రూపేష్ కథానాయకుడిగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా షష్టిపూర్తి. నట కిరీటి డా.రాజేంద్ర ప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారా



గణం. క్లాసిక్ ఫిల్మ్ లేడీస్ టైలర్ విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ సినిమాలోని ఏదో ఏ జన్మలోదో సాంగ్ త్వరలో విడుదల చేయనున్నట్లు న్యూ ఇయర్ సందర్భంగా వెల్లడించారు. ఏదో... ఏ జన్మలోదో... ఈ పరిచయం సాంగ్ స్పెషాలిటీ ఏమిటంటే... ఇసైజ్ఞాని ఇళయరాజా సంగీతం అందించగా, ఆస్కార్ విజేత ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సాహిత్యం సమకూర్చారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ మా సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. చైతన్య ప్రసాద్ కొన్ని పాటలకు సాహిత్యం అందించారు. ప్రత్యేకమైన సందర్భంలో వచ్చే ఓ పాటకు కీరవాణి అయితే బావుంటుందని అనిపించింది. చైతన్య ప్రసాద్ గారికి కీరవాణి గారు క్లోజ్. ఆయన ద్వారా అప్రోచ్ అయ్యాము. లక్కీగా ఆ టైంలో కీరవాణి గారు చెన్నైలో ఉన్నారు. లంచ్ టైంలో వెళ్లి కలిశాము. సిట్యువేషన్ చెప్పి సాంగ్ రాయమని రిక్వెస్ట్ చేయగా, ఒకే అన్నారు. మేం స్టూడియోకు తిరిగి వచ్చేసరికి పల్లవి రాసి పంపించారు.

# తుది దశకు '7జి బృందావన కాలనీ2' షూటింగ్

దక్షిణ భాషా చిత్రాలలో కల్ట్ క్లాసిక్ సినిమాగా నిలిచిన వాటిలో 7జి బృందావన కాలనీ చిత్రం ఒకటి. సినిమా విడుదలై రెండు దశాబ్దాలవుతున్నా, ఇప్పటికీ ఎందరికో అభిమాన చిత్రంగా ఉంది. అలాంటి కల్ట్ క్లాసిక్ చిత్రానికి సీక్వెల్‌గా 7జి బృందావన కాలనీ 2 రూపొందుతోంది.శ్రీ సూర్య మూవీస్ పతాకంపై పలు అద్భుతమైన బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ చిత్రీకరణ తుది దశకు చేరుకుందని నూతన సంవత్సరం సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. 7జి బృందావన కాలనీ 2 చిత్రానికి ప్రముఖ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. కట్టిపడేసే కథాకథనాలు, హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా అద్భుతంగా ఈ సీక్వెల్ ను తెరకెక్కిస్తున్నారు. మొదటిభాగంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలిచిన రవికృష్ణ, మరోసారి తనదైన శైలిలో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఆయన సరసన అనశ్వర రాజన్ నటిస్తున్నారు. సీక్వెల్‌పై ప్రేక్షకులలో ఆసక్తిని మరింత పెంచేలా, ఈ చిత్రంలో జయరామ్, సుమన్ శెట్టి, సుధ వంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగం విజయంలో యువన్ శంకర్ రాజా



యొక్క అద్భుతమైన సంగీతం కీలక పాత్ర పోషించింది. సీక్వెల్‌తో కూడా ఆయన మరోసారి తన సంగీతంతో మ్యాజిక్ చేయబోతున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు రామ్‌జీ తనదైన కెమెరా పనితనంతో సీక్వెల్‌కి మరింత అందం తీసుకురానున్నారు. ఈ చిత్రం గురించి నిర్మాత ఎ.ఎం. రత్నం మాట్లాడుతూ 7జి బృందావన కాలనీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న చిత్రం. సినీ చరిత్రలో ఈ చిత్రం ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇప్పుడు ఈ చిత్ర సీక్వెల్ తో నేటి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సరికొత్త మరియు ఆకట్టుకునే కథనాన్ని అందించి, అప్పటి మ్యాజిక్‌ను పునఃసృష్టి చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు. 7జి బృందావన కాలనీ 2 అనేది సెల్వరాఘవన్ శైలి కథాకథనాలు, బలమైన భావోద్వేగాలతో రూపొందుతోన్న హృదయాలను హత్తుకునే ఓ విభిన్న ప్రేమ కథా చిత్రం. ఇది ప్రేక్షకులను ఎప్పటికీ మరచిపోలేని సరికొత్త అనుభూతిని అందించనుంది.

# భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో యువ దర్శకుడు మహేష్ బాబు పి ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. ఇందులో రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో సాగర్ పాత్రలో రామ్ పోతినేని నటి స్తున్నారు. ఆయన క్యారెక్టర్ లుక్ కొన్ని రోజులు క్రితం విడుదల చేశారు. అలాగే, న్యూ ఇయర్ సందర్భంగా హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే ఫస్ట్ లుక్ విడుదల చేశారు. మన సాగర్ గాడి లవ్వు.. మహా లక్ష్మి అంటూ హీరో హీరోయిన్లు జంటగా ఉన్న పోస్టర్ విడుదల చేశారు. హీరోయిన్ భాగ్య శ్రీ లుక్ చూస్తే... చుడీదార్ ధరించి ట్రెడి షనల్ లుక్కులో బావున్నారు. ఆవిడ కాలేజీ స్టూడెంట్ రోల్ చేస్తున్నారని అర్థం అవు తోంది. రామ్ క్యూట్ ఎక్స్ ప్రెషన్ అయితే ఆడియన్స్ అందరి మనసు దోచుకుంది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ ఇటీవల పూర్తయింది. హైదరాబాద్‌లో మొదలైన ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ఇటీవల పూర్తి అయ్యింది. రామ్, ఇంకా ఇతర ప్రధాన తారాగణం మీద కీలక సన్నివేశాలు తీశాం. సాగర్ పాత్రలో రామ్ ఒదిగిన తీరు, ఆయన నటన ఆడియన్స్ అందరికీ ఒక ట్రీట్ అని చెప్పాలి. ప్రేక్షకులు నోస్టాల్జియాలోకి వెళతారు. ఆ పాత్రలో తమను తాము చూసుకుంటారు. హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే లుక్ సైతం అందర్నీ ఆకట్టుకుంటోంది. రామ్, భాగ్య శ్రీ జోడీ క్యూట్ గా ఉందని అందరూ చెబుతున్నారు. సినిమాలో వీళ్లిద్దరి మధ్య వచ్చే సీన్లు హైలైట్ అవుతాయి అని దర్శక నిర్మాతలు తెలిపారు. ఆర్ఏపిఓ22లో సాగర్ పాత్రలో రామ్ నటిస్తున్నారు. మీకు సుపరిచితుడు.. మీలో ఒకడు... మీ సాగర్ అంటూ ఇటీవల రామ్ క్యారెక్టర్ లుక్ విడుదల చేశారు. పాత రోజుల్లో ఉపయోగించే సైకిల్, రామ్ లాంగ్ హెయిర్ అండ్ క్లీన్ షేవ్, అన్నిటికి మించి రామ్ ముఖంలో నవ్వు.. ఆ లుక్ చూడగానే ఒక ఆహ్లాదకరమైన ఫీలింగ్ కలుగుతోందని ఆడియన్స్ కాంప్లిమెంట్స్ ఇచ్చారు. ఒక్క లుక్ ద్వారా సినిమాపై అంచనాలు పెంచారు దర్శకుడు మహేష్ బాబు పి. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, మ్యూజిక్: వివేక్ మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్, కథ,కథనం, దర్శకత్వం:మహేష్‌బాబు పి.



# రోహిత్, కోహ్లీలపై వేటు

## ఆస్ట్రేలియాతోనే ఆఖరి టెస్టు

**ఢిల్లీ:** అద్భుత బ్యా టింగ్‌తో జట్టును ముందుకు నడిపించాల్సిన ఈఇద్దరు అగ్రశేణి ఆటగాళ్లు వరుసగా విఫలమవడం, అదీ ఆస్ట్రేలియా వంటి కీలకమైన సిరీస్‌లో మరీ పేలవంగా ఆడటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిడ్నీలో జరగనున్న ఆఖరిదైన ఐదో టెస్టులో వారిని కొనసాగిస్తారా లేదా అనేది సందిగ్ధం నెలకొంది. భారత్ జట్టును తమ భుజస్కంధాలపై నడిపించిన ఇద్దరు బ్యాటింగ్ అతిరథుల టెస్ట్ క్రికెట్ జీవితానికి త్వరలో తెరపడే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీల బ్యాటింగ్ ప్రదర్శన చూస్తే అది నిజమే అనిపిస్తుంది. పెర్త్‌లో జగిన తొలి టెస్టులోని రెండో ఇన్నింగ్స్ సెంచరీతో అజేయంగా నిలిచిన 36 ఏళ్ళ కోహ్లీ, ఆ తర్వాత చెప్పుకో దగ్గ రీతిలో రాణించలేకపోయాడు. ఇక వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్టుకి దూరమైన రోహిత్ శర్మ ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమవుతున్నాడు. నిజానికి కోహ్లీ, రోహిత్ దశాబ్దానికిపైగా భారత బ్యాటింగ్‌ను తమ భుజాలపైమోస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈ ఇద్దరు సూపర్ స్టార్లు టెస్టుల్లో ఆడటం ఇక కష్టమే అనిపిస్తోంది. ఇక సోమవారం మెల్బోర్న్లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమితో భారత్ వచ్చే ఏడాది లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడం కష్టంగానేక నిపిస్తోంది. ఏదో అద్భుతం జరిగితేనే తప్ప ప్రపంచ టెస్ట్ ఛాంపి యన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ అర్హత సాధించడం దాదాపు లేనట్టే. నాలుగో టెస్టులో ఓటమితో భారత్ అవ కాశాలు దాదాపు మృగ్య మయ్యాయనే చెప్పాలి. ఈ నేపథ్యంలో రోహిత్, కోహ్లీలను జట్టులో కొనసాగించడం జట్టు మేనేజెమెంట్‌కు తలకు మించిన భారం కావచ్చు. కనీసం చివరి టెస్టులో విజయం సాధిస్తే, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడానికి భారత్‌కి కొద్దిపాటి అవకాశమన్నా ఉంటుంది. మెల్‌బోర్న్‌లో రెండో ఇన్నింగ్స్ లో 40 బంతుల్లో 9 పరుగులు చేసిన రోహిత్, ఈ సిరీస్‌లో మొత్తం ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు మాత్రమే సాధించాడు. ఈ నేపథ్యంలో రోహిత్‌పై వేటు తప్పనిసరిగా కనిపిస్తోంది.






## మహిళల వన్డే ర్యాంక్‌ల్లో
# దీప్తి నం.5

**ఢిల్లీ:** టీమిండియా ఆఫ్‌స్పిన్నర్ దీప్తి శర్మ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) విమెన్స్ వన్డే ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో దీప్తి 665 పాయింట్లతో ఒక స్థానం మెరుగుపరచుకుని ఐదో ర్యాంక్‌లో నిలిచింది. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్‌లో దీప్తి 8 వికెట్లు తీయడం ర్యాంక్ మెరుగుపరచుకునేందుకు దోహదం చేసింది. ఇక బ్యాటింగ్ విభాగంలో స్మృతి మంధాన 720 పాయింట్లతో గతంలో ఉన్న ర్యాంక్ కంటే ఒకటి కిందకు పడి మూడో స్థానంలో నిలిచింది. కాగా లారా వోల్‌వర్త్ 733 పాయింట్లు, చామిరి ఆటపట్టు 733 పాయింట్లుతో వరుసగా తొలి రెండు ర్యాంక్‌ల్లో ఉన్నారు. జెమీమా రొడ్రిగ్స్ 537 పాయింట్లతో 22వ ర్యాంక్‌లోకి దూసుకురాగా, రిచా ఘోష్ 448 పాయింట్లతో ఏడు స్థానాలు పైకి ఎగబాకి 41వ ర్యాంక్‌ను సాధించింది. కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 13వ ర్యాంక్‌లో నిలిచింది.

## ఇయర్ ఆఫ్ ది బెస్ట్ ఉమెన్ క్రికెటర్స్..
# భారత్‌కు దక్కని చోటు
### నామినేషన్లను ప్రకటించిన ఐసిసి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ పేర్లు ఉన్నాయి. కాగా టీమిండియా తరఫున స్మృతిమంధాన ఈఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరి




చింది. అయినా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్‌ర్యాకింగ్స్‌లో వన్డేలతోపాటు, టీ20ల్లోనూ బ్యాట్స్‌వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు, 30 వికెట్లు పడగొట్టింది. ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్ట్ వన్డేలతో పాటు, టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్ట్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది. అత్యధిక స్కోరు 184 నాటౌట్. మూడు టెస్టుల్లో 223 పరుగులు చేసింది. 9 టీ20 మ్యాచ్‌లలో 39.58 సగటుతో 673 పరుగులు చేయగా, బెస్ట్ స్కోర్ 102. అలాగే, ఆస్ట్రేలియా క్రికెటర్ అన్నాబెల్ సదర్లాండ్ సైతం అవార్డు రేసులో నిలిచింది. ఈ ఏడాది 12 వన్డేల్లో 369 పరుగులు, 13 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.




# చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. వైశాలికి కాంస్యం

### కోనేరు హంపికి చేజారిన అవకాశం

### క్వార్టర్స్‌కు చేరకుండానే వెనుకబడిన అర్జున్

**ఢిల్లీ:** భారత గ్రాండ్మాస్టర్ అర్ వైశాలి ఫిడే వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చూపి కాంస్య పతకాన్ని సాధించింది. క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టిన ఆమె మహిళల విభాగంలో చైనాకు చెందిన జు జినార్‌తో బుధవారం న్యూయార్క్‌లో జరిగిన టోర్నీలో తలపడగా, 2,5-1,5 తేడాతో గెలిచింది. ఇక తొలి రోజు క్వాలిఫయింగ్ దశలో 11 గేమ్‌లలో కలిపి ఆమెకు మొత్తం 9.5 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. 8 గేముల్లో గెలిచిన వైశాలి 3 గేమ్‌లను డ్రా చేసుకుంది. తొలి నాలుగు గేమ్‌లను వరుసగా గెలుచుకొని 23 ఏళ్ల వైశాలి శుభారంభం చేసింది. ఐదో గేమ్‌లో ఆమెకు రష్యాకు చెందిన మాజీ బ్లిట్జ్ వరల్డ్ ఛాంపియన్ కేటరీనా లాగ్నోతో గట్టిపోటీ ఎదురైంది. హోరాహోరీ సమరం తర్వాత ఈ గేమ్ డ్రాగా ముగిసింది. ఆ తర్వాత వైశాలి వరుసగా ఆరు, ఏడు, ఎనిమిదో గేమ్‌ల్లో విజయాలు సొంతం చేసుకుంది. ఎనిమిదో రౌండ్లో ప్రస్తుత వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్ వలెంటినా గునీనా (రష్యా) పైగెలవడం ఆమె ముందంజ వేయడంలో కీలకంగా మారింది. 9వ రౌండ్‌ను డ్రా గా ముగించుకున్న అనంతరం, 10వ గేమ్‌లో పొలినా షువలోవా (రష్యా)ను ఓడించడంతో వైశాలికి అగ్ర స్థానం ఖాయమైంది. దాంతో అమెరికాకు చెందిన కారిసా ఇపోత్ జరిగిన 11వ గేమ్‌ను చకచకా 9 ఎత్తుల్లోనే డ్రా చేసుకొని వైశాలి క్వాలిఫయింగ్ దశలో నంబర్ వన్‌గా నిలిచింది. కాగా వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన కోనేరు హంపి నాకౌట్‌కు చేరలేకపోయింది. 11 రౌండ్ల తర్వాత మొత్తం 8 పాయింట్లతో ఆమె 9వ స్థానంతో ముగించింది. 8 గేమ్‌లను గెలిచిన హంపి మరో 3 గేమ్‌ల్లో పరాజయం పాలైంది. ఎనిమిదో రౌండ్‌లో మరో భారత ప్లేయర్ దివ్య దేశ్ముఖ్ చేతిలో అనూహ్యంగా ఓడటం హంపి అవకాశాలను దెబ్బ తీసింది. ఇతర భారత క్రీడాకారిణులు దివ్య దేశ్ముఖ్ (7 పాయింట్లు) 18వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ (7 పాయింట్లు) 19వ ర్యాంక్‌లో, ద్రోణవల్లి హారిక (7 పాయింట్లు) 22వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక (5 పా యింట్లు) 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ (5 పాయింట్లు) 71వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి (4.5 పాయింట్లు) 76వ ర్యాంక్‌లో నిలిచారు. కాగా పురుషుల (ఓపెన్) విభాగంలో భారత ఆటగాళ్లలో ఎవరూ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయారు. మొత్తం 13 రౌండ్ల తర్వాత భారత్ నుంచి అత్యుత్తమంగా ప్రజ్ఞానందమ 8.5 పాయింట్లతో 23వ స్థానంతో ముగించగా, రౌనక్ సాధ్వానికి 35వ స్థానం (8 పాయింట్లు) దక్కింది. ఇరిగేశి అర్జున్ 7 పాయింట్లు మాత్రమే సాధించి 64వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. తొలి 5 గేమ్‌లో గెలిచి అగ్ర స్థానంతో ముందుకు దూసుకుపోయిన అర్జున్‌కు ఆ తర్వాత 5 రౌండ్లలో 2 ఓడి, 2 డ్రా చేసుకున్న అతను ఒకటే గేమ్ గెలవగలిగాడు. ఆఖరి 3 రౌండ్లలో వరుసగా అనీశ్ గిరి (నెదర్లాండ్స్), డెనిస్ లజావిక్ (రష్యా), కజీబెక్ నొగర్బెక్ (కజకిస్తాన్)ల చేతుల్లో ఓడటంతో రేసులో అర్జున్ పూర్తిగా వెనుకబడిపోయాడు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో
# బుమ్రాదే అగ్ర స్థానం
### 907 రేటింగ్ పాయింట్లతో భారత్ బౌలర్‌గా రికార్డు




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెస్టుర్యాకింగ్‌లో (ఐసీసీ) టీమిండియా పేసుగుర్రం జస్ప్రిత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత బౌలర్‌గా రికార్డు నెల కొల్పాడు. తాజాగావిడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా 907 రేటింగ్ పాయింట్లు సాధించి అస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రాకు ముందు అత్యధిక రేటింగ్ పాయింఉట్ల కలిగిన భారత్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. యాష్ 2016లో 904 రేటింగ్ పాయింట్లు సాధించాడు. తాజాగా బుమ్రా అశ్విన్ రికార్డును బద్దలు కొట్టి భారత్ తరపున అల్ టైమ్ గ్రేట్ రికార్డును నెలకొల్పాడు. బుమ్రా తర్వాత స్థానంలో జోష్ హాజిల్ వుడ్ 843 పాయింట్లతో ఉన్నాడు. వీరిద్దరికి మధ్య 64 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. వీరిద్దరి తర్వాత 837 పాయింట్లతో కమిన్స్, 832 పాయింట్లతో రబాడ, 803 పాయింట్లతో మార్కో జెన్సెన్, 782 పాయింట్లతో మ్యాట్ హెన్రీ, 772 పాయింట్లతో నాథన్ లియోన్, 768 పాయింట్లుతో ప్రభాత్ జయసూర్య, 751 పాయింట్లతో నౌమన్ అలీ, 750 పాయింట్లతో రవీంద్ర జడేజా ఉన్నారు. ఇక మొత్తంగా టెస్ట్ క్రికెట్ చరిత్రో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్ల జాబితాలో ఇంగ్లండ్ సీమర్లు సిడ్నీ బార్న్స్ 932 పాయింట్లు, జార్జ్ లోమన్ 931 పాయింట్లు, పాక్ మాజీ పేసర్ ఇమ్రాన్ ఖాన్ 922 పాయింట్లు, శ్రీలంక స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 920 పాయింట్లుతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. కాగా బ్యాటింగ్ విభాగంలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత్ బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. గతంలో 937 పాయింట్లు సాధించి, భారత్ తరపున ఏ ఇతర బ్యాటర్ ఇన్ని పాయింట్లు సాధించ లేదు. ఇక భారత్ స్టార్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ 4వ స్థానానికి ఎగబాకాడు. ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టులో రెండు భారీ అర్థ సెంచరీలు చేసిన జైస్వాల్ తన రేటింగ్ పాయింట్లను 854కు పెంచుకున్నాడు. అలాగే ఇంగ్లండ్ స్టార్ జో రూట్ 895 పాయింట్లతో నంబర్ వన్ టెస్ట్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్, 867 పాయింట్లతో కేన్ విలియమ్సన్, 780 పాయింట్లతో జైస్వాల్, ట్రవిస్ హెడ్ టాప్-5 టెస్ట్ బ్యాటర్లుగ ఖకొనసాగుతున్నారు.

# వాణిజ్యం


# కొత్త యేడాది లాభాలతో బోణీ

**ముంబై, జనవరి 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2025 జనవరి 1న మంచి లాభాలు నమోదు చేశాయి. ముంబై స్టాక్ ఎక్స్చేంజీ సూచి సెన్సెక్స్ 368 పాయింట్లు పెరిగి 78,507.41 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీ సూచి నిఫ్టీ 98 పాయింట్లు పుంజుకొని 23,742.90 వద్ద సెషన్ ముగించింది. ఈక్రమం లోనే ప్రముఖ రియాల్టీ స్టాక్ ప్రోజోన్ రియాల్టీ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించింది. ఒక్క సెషన్లోనే 20 శాతం దూసుకెళ్లింది. ముందటి సెషన్లో అంటే 2024, డిసెంబర్ 31న రూ.27.71 వద్ద ముగియగా బుధ వారం మంచి లాభాలతోనే రూ.29.85 వద్ద ఓపెన్‌అయింది. తర్వాత కాసేపటికే 20శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. చివరకు 19.99 శాతం లాభంతో రూ.33.25 వద్ద సెషన్ ముగించింది. ఇక కంపెనీ మార్కెట్ విలువ ఈ క్రమంలోనే రూ. 507.40 కోట్లకు చేరింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 44.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్టధర రూ.20.91 గా ఉంది. కంపెనీ ఇప్పుడు చేసిన ఒక్క ప్రకటనతోనే భారీగా దూసుకెళ్లింది. దాదాపు 3.96 కోట్ల ఈక్విటీ షేర్లను ఓపెన్ ఆఫర్‌లో కొనుగోలు చేసేందుకు ప్రకటించింది. కంపెనీ మొత్తం ఈక్విటీలో ఇది 26 శాతం వాటాకు సమానం. ఇక్కడ ఒక్కో షేరు ధరను రూ. 25గా ప్రకటించింది. ఇక ఇందులో భాగంగా మొత్తం రూ. 99.19 కోట్లు వస్తాయని తెలుస్తోంది. అయితే ఈ స్టాక్ ఇప్పటికీ 52 వారాల గరిష్ట ధర అయిన రూ.44.90కి 26 శాతం దూరంలోనే ఉంది. 2024 ఫిబ్రవరిలో ఇలా ఆల్ టైమ్ హైని తాకిందని చెప్పొచ్చు. ఇక గత 5 రోజుల్లో ఈ షేరు 32 శాతం పుంజుకుంది. నెల రోజుల్లో 37 శాతం పుంజుకుంది. 6 నెలల్లో చూస్తే 10 శాతానికిపైగా పెరిగింది. ఏడాదిలో చూస్తే ఒక శాతానికిపైగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.1.33 కోట్ల నికర నష్టం ప్రకటించింది. ఇక ఇదే అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.1.39 కోట్ల లాభం ఉండేది.



# ఈజ్‌మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టి గుడ్‌బై

**ముంబై, డిసెంబరు 1:** దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్ మైట్రిప్ మాతృసంస్థ అయిన ఈజ్ మై ట్రిప్ ప్లానర్స్ లిమిటెడ్ సీఈఓ నిశాంత్ పిట్టి తన పదవికి రాజీనామా చేశారు. కో- ప్రమోటర్లలో ఒకరైన నిశాంత్.. వ్యక్తిగత కారణాల రీత్యా జనవరి 1 పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు (జనవరి 1) రాజీనామా చేశారు. దీంతో తన సోదరుడు రికాంత్ పిట్టిని సీఈఓగా కంపెనీ నియమించింది. ఈ విషయాన్ని తన ఎక్స్చేంజ్ ఫైలింగ్ సంస్థలో ప్రదర్శించింది. నిశాంత్ పిట్టి 2008లో కంపెనీ బోర్డులో చేరారు. గతేడాది మేలో ఐదేళ్ల కాలానికిగానూ ఆయన్ని తిరిగి బోర్డులోకి తీసుకున్నారు. పిట్టి డిసెంబరు 31న 1.4 శాతం వాటాను ఓపెన్ మార్కెట్ ద్వారా విక్రయించారు. వాటాను తగ్గించుకున్న మరుసటి రోజే పదవికి రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు నష్టాల్లో జారుకున్నాయి. ప్రస్తుతం కంపెనీ షేర్ విలువ 15.77రూపాయలుగా ట్రేడయింది.




**చెన్నై, జనవరి 1:** అదానీ గ్రూప్‌నకు తమిళ నాడు ప్రభుత్వం షాకిచ్చింది. స్మార్ట్‌మోటర్ల కొనుగోలుకు సంబంధించిన గ్లోబల్ టెండర్లను రద్దు చేసింది. అందరికంటే తక్కువ ధరకు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కోట్ చేసినప్పటికీ, అధిక ధర ఉందన్న కారణంతో టెండర్లను తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే కొత్త టెండరును ఆహ్వానించనున్నారు. చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టుతో పాటు ఎనిమిదిలో ప్యాకేజీ1లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు

# అదానీ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్ట్ రద్దు



టెండరు ఆహ్వానించారు. సెంటర్ ఫండెడ్ రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ పథకం కింద రూ.18వేల కోట్లతో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో స్మార్ట్ మీటర్లను టార్గెడ్కో ఏర్పాటు చేయనుంది. ఏప్రిల్, ఆగస్టులో టెండర్లు ఆహ్వానించగా.. ఏఈఎస్ఎల్ తక్కువధరతో టెండరు వేసింది. ధర తగ్గింపుపై ఏఈఎస్ఎల్ సంస్థతో మంతనాలు కూడా జరిగాయి. సంస్థ ఆమోద యోగ్యంగా లేకపోవడంతో టెండరును రద్దు చేసింది. మొదటి ప్యాకేజీతో ఇతర మూడు ప్యాకేజీల టెండరు రద్దుచేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో అదానీ గ్రూప్ గౌతమ్‌అదానీపై ఆరోపణలు వచ్చినవేళ తమిళ నాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది.

# అమల్లోకి వచ్చిన మార్పులు ఇవే..

**న్యూఢిల్లీ, జనవరి 1:** విధానాల మెరుగుదల, సేవలవిస్తరణ, సులభతరం చేయడంలో భాగంగా పలు ప్రభుత్వ విభాగాలు చేపట్టిన ఆర్థిక సంబంధమైన కొన్ని మార్పులు (జనవరి 1, 2025) నుంచి అమల్లోకి వచ్చాయి. సామాన్యుల నుంచి పన్ను చెల్లింపుదార్ల వరకు ప్రభావితం కానున్న ఆ రూల్స్‌పై అవగాహన పొందడం ప్రయోజనకరం. మరి, ఆ వివరాలు మీరూ తెలుసుకోండి. **ఈపీఎఫ్‌వో కొత్త రూల్** కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో (సీపీపీఎస్) భాగంగా పెన్షన్ ఉపసంహారణను ఈపీఎఫ్‌వో క్రమబద్ధీకరించిది. దీంతో, పెన్షన్ ఉపసంహారణ మరింత సులభంగా మారింది. పెన్షనర్లు ఇకపై దేశం లోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్‌ను ఉపసంహారించుకోవచ్చు. అదనపు ధ్రువీకరణ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి. మరోవైపు, ఈపీఎఫ్‌వో త్వరలోనే ఏటీఎం కార్డులను జారీ చేయనుంది. ఈ విధానం అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్‌వో చందాదారులు 24 గంటలపాటు డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాదు, ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ పరిమితిని కూడా ప్రభుత్వం ఈ ఏడాది తొలగించే అవకాశాలు ఉన్నాయి. **జీఎస్టీ విధానంలో కీలక మార్పులు** జీఎస్టీ పోర్టల్‌లో మెరుగైన భద్రత కోసం పన్ను చెల్లింపుదారులు జనవరి 1 నుంచి మల్టీఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను పాటించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. మరోవైపు, 180 రోజుల కంటే పాత బేస్ డాక్యుమెంట్లకు ఈవే బిల్లులు (ఈడబ్ల్యూబీలు) జనరేట్ కావు. **ఫీచర్ ఫోన్లలో యూపీఐ పేమెంట్స్ పరిమితి పెంపు** యూపీఐ 123పే ద్వారా ఫీచర్ ఫోన్లలో పేమెంట్లు చేస్తున్నవారు రోజుకు గరిష్ఠంగా రూ.10,000వరకు చెల్లింపులు చేసుకోవచ్చు. ఇందుకుఅనుగుణంగా మునుపటి రూ.5,000 పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఇటీవలే సర్క్యులర్‌ను కూడా జారీ చేసింది. **రూ.2 లక్షల వరకు హామీ లేని రైతు రుణం** దేశంలోని రైతులు ఇకపై రూ.2లక్షల వరకు హామీలేని బ్యాంక్ రుణాన్ని పొందవచ్చు. ఈ మేరకు మునుపటి రూ.1.60 లక్షల పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఈ కొత్తనిబంధన రైతులకు మరింత ఉపశమనం కల్పించనుంది. రైతుపెట్టుబడికి ఈవిధానం మరింత దోహదపడనుంది. **హెచ్1బీ వీసా ప్రక్రియలో మార్పులు** భారతదేశంలోని నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులు తమ వీసా అపాయింట్‌మెంట్‌ను ఉచిత రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే, రెండవ సారి రీషెడ్యూల్ చేయాలనుకుంటే కొత్త దరఖాస్తుతో పాటు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. మరోవైపు, జనవరి 17నుంచి హెచ్1 వీసా ప్రక్రియ అప్‌డేట్ కానుంది.





# దిగివచ్చిన వంట గ్యాస్ ధరలు

**ముంబై, జనవరి 1:** వంటింటి మహిళలకు కొత్త ఏడాది 2025 మొదటి రోజున కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. దీంతో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు తగ్గింది. ఏంటంటే ప్రభుత్వ చమురు కంపెనీలు జనవరి 1 తేదీ నుంచి ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను రూ.14.50 తగ్గించాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్‌పీజీ సిలిండర్ కొత్త ధర రూ.1818.50 నుంచి రూ.1804కి చేరింది. అయితే డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు లేదు. తక్కువ ధరకే ఎల్‌పీజీ సిలిండర్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధరలను సమీక్షి ంచి కొత్త ధరను ప్రకటిస్తాయి. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా గ్యాస్ కస్టమర్లకు రిలీఫ్ ఇస్తూ ఆయిల్ కంపెనీలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాలని నిర్ణయించాయి. దింతో 1 జనవరి 2025 నుండి ఢిల్లీలో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ రీఫిల్ ధర ఇప్పుడు రూ. 1804, అయితే అంతకుముందు మీరు రూ. 1818.50 చెల్లించాల్సి ఉండేది. కోల్‌కతాలో కూడా ధరలు తగ్గి రూ.1911కి చేరాయి, దీనికి ముందుగా రూ.1927గా ఉంది. దేశ రాజధాని ముంబైలో సిలిండర్ ధర రూ.1756 కి తగ్గింది, ఇంతకుముందుగా రూ.1771గా ఉండేది. చెన్నైలో సిలిండర్ ధర రూ. 1966 చేరింది, దీనికి ముందు మీరు రూ.1980.50గా ఉంది. బీహార్ రాజధాని పాట్నాలో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.2095. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో రూ.1925, నోయిడా అంటే గౌతమ్‌బుద్ధనగర్‌లో రూ.1802.50 చెల్లించాల్సి ఉంటుంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ను ధర రూ.2073, జార్ఖండ్ రాజధాని రాంచీలో రూ. 1962.50. హైదరాబాద్‌లో దేశీయ ఎల్‌పిజి (14.2 కిలోలు) ధర రూ.855.00గా ఉంది. కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధర రూ.16 తగ్గి రూ.2,028గా ఉంది. ఇప్పుడు హోటల్ రెస్టారెంట్లలో ఫుడ్ తింటే మీజేబుపై బిల్లు భారంగా ఉండదు.



# యూరప్‌కు ఆగిన గ్యాస్ ఎగుమతులు

**మాస్కో, జనవరి 1:** రష్యా నుంచి ఉక్రెయిన్ మీదుగా యూరప్‌కు పైప్‌లైన్ ద్వారా జరిగే సహజవాయువు (నేచరల్ గ్యాస్) ఎగుమతులు కొత్త సంవత్సరం వేళ నిలిచి పోయాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య ప్రస్తుతం యుద్ధం జరుగుతుండడంతో రెండు దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరలేదు. ఐదు సంవత్సరాల గ్యాస్ సరఫరా ఒప్పంద కాలపరిమితి బుధవారం (జనవరి1) ఉదయం ముగిసింది. దీంతో రష్యాఉక్రెయిన్ రూట్‌లో గ్యాస్ ఎగుమతులు నిలిచిపోయాయి. రష్యా నుంచి మా దేశం ద్వారా యూరప్కు సహజవాయువు సరఫరాను ఆపివేశాం. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. దీనితో రష్యాకు భారీ నష్టం రావచ్చు. అయినా రష్యా గ్యాస్ వాడకాన్ని చాలా వరకు యూరప్ దేశాలు తగ్గించాయి అని ఉక్రెయిన్ ఇంధన శాఖ మంత్రి తెలిపారు. అయితే రష్యా యూరప్‌లోని తన మిగిలిన కస్టమర్లకు టర్కీ మీదుగా పైప్లైన ద్వారా గ్యాస్ ఎగుమతులు కొనసాగుతున్నాయి. గ్యాస్ సరఫరా నిలిపివేయడం వల్ల ఉక్రెయిన్‌కు ఏడాదికి రూ.7వేల కోట్ల వరకు పైప్‌లైన్ ఫీజు నష్టం రానుండగా రష్యాకు రూ.45వేల కోట్ల వరకు నష్టం రావచ్చని అంచనా వేస్తున్నారు. 2022 ఫిబ్రవరి నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.